ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం
వార్త
బుధవారం 11, ఫిబ్రవరి 2026
16 పేజీలు





# నేడే మున్సిపోల్స్

116 వార్డులు.... 242 పోలింగ్ బూత్‌లు...

పోటీలో ఉన్న 415 మంది అభ్యర్థులు...

ఓటు హక్కు వినియోగించుకోనున్న 1,41,875 మంది ఓటర్లు.....

1100 మంది పోలీసులతో పటిష్ట బందోబస్తు..

## సర్వం సిద్ధం చేసిన అధికారులు



ఎన్నికల సామాగ్రి పంపిణీ...
ఖమ్మం జిల్లాలో మున్సిపల్ ఎన్నికలు జరగనున్న మున్సిపాలిటీలలో మంగళవారం ఎన్నికలకు సంబంధించిన సామాగ్రిని సిబ్బందికి అందజేశారు..

2వ పేజీలో...

మున్సిపల్ ఎన్నికలకు రంగం సిద్ధమైంది... బుధవారం ఉదయం 7 గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు పోలింగ్ జరగనుంది. వీటికి సంబంధించి ఎన్నికల సామాగ్రిని పోలింగ్ అధికారులు ఇప్పటికే పోలింగ్ బూతులకు చేరారు.ఈ మేరకు అధికార యంత్రాంగం ఏర్పాట్లు పూర్తి చేసింది. ఖమ్మం జిల్లాలో ఏదులాపురం, వైరా,సత్తుపల్లి, మధిర,కల్లూరు మున్సిపాలిటీలలో ఎన్నికలు జరగనున్నాయి. ఈ ఐదు మున్సిపాలిటీలలో మొత్తం 117 వార్డులు ఉండగా 242 పోలింగ్ బూతులను ఏర్పాటు చేశారు. కాగా 117 వార్డులో ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని 15 వ వార్డు కాంగ్రెస్ పార్టీకి ఏకగ్రీవం కాగా మిగిలిన 116 వార్డులకు మాత్రమే ఎన్నికలు జరుగుతున్నవి.మొత్తం 1,43, 370 మంది ఓటర్లులలో ఏకగ్రీవమైన 15వ వార్డులో 1445 ఓటర్లు పోను మిగిలిన 1,41875 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. ఎన్నికల నిర్వహణకు 55 మంది ఆర్వోలు,55 మంది ఏఆర్వోలు, 291 మంది పిఓలు, 948 మంది ఓపిఓలు 26 మంది జోనల్ అధికారులు ఎన్నికల విధులను నిర్వహించనున్నారు. అదేవిధంగా 10 ఫ్లయింగ్ స్క్వాడ్లు, 10 ఎస్ఎస్టి టీములు ఏర్పాటు చేశారు. ఎక్కడ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు..

ప్రభాతవార్త ప్రతినిధి, ఖమ్మం :



2వ పేజీలో...

# పోలింగ్ కేంద్రాల వద్ద 1200 మందితో భద్రతా ఏర్పాట్లు

**బ్యాలెట్ బాక్సుల పంపిణీ కేంద్రాలను పరిశీలించిన జిల్లా ఎస్పీ**

**ప్రజలు నిర్భయంగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలి**

కొత్తగూడెం క్రైమ్, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త:
జిల్లాలోని కొత్తగూడెం కార్పొరేషన్, ఇల్లందు, అశ్వారావుపేట మున్సిపాలిటీలకు బుధవారం జరగనున్న పోలింగ్ నేపథ్యంలో పటిష్టమైన పోలీస్ బందోబస్తును ఏర్పాటు చేసినట్లు జిల్లా ఎస్పీ రోహిత్ రాజు తెలిపారు.ఇందులో భాగంగా పాల్వంచలోని అనుబోస్ ఇంజనీరింగ్ కళాశాల నందు ఏర్పాటు చేసిన బ్యాలెట్ బాక్సుల పంపిణీ కేంద్రాలను జిల్లా ఎస్పీ పరిశీలించారు.అక్కడ విధులలో ఉన్న అధికారులు,సిబ్బందికి పలు సూచనలు



16 లో..

# ఇప్పటికీ ఫోన్ ట్యాపింగ్ జరుగుతోంది..

**బాధ్యులపై ఉక్కుపాదం తప్పదు!**

**ఎక్కడెక్కడ పరికరాలు పెట్టారో ఆరా తీస్తున్నాం: మంత్రి పొంగులేటి సంచలన వ్యాఖ్యలు**

**పుర పోరులో కాంగ్రెస్ ప్రభంజనం.. 80 శాతం పైగా స్థానాలు కైవసం చేసుకోవడం ఖాయం**

ప్రభాతవార్త ప్రతినిధి, ఖమ్మం :
రాష్ట్రంలో ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంపై తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. గతంలోనే కాకుండా ప్రస్తుతం కూడా రాష్ట్రంలో ఫోన్ ట్యాపింగ్ కొనసాగుతోందని, దీనిపై ప్రభుత్వం అత్యంత సీరియస్‌గా ఉందని వెల్లడించారు. మంగళవారం ఖమ్మంలోని ఎస్ఆర్ కన్వెన్షన్ హాల్‌లో జరిగిన

## నేడే మున్సి "పోల్స్"....

### మొదటి పేజీ తరువాయి..

ఏదులాపురం మున్సిపాలిటీ కి సంబంధించిన ఎన్నికల సామాగ్రిని ఆ మున్సిపాలిటీ పరిధిలో గల పెద్ద తండాలోని ప్రియదర్శిని ఇంజనీరింగ్ కళాశాల లో ఎన్నికల అధికారులు సిబ్బందికి సామాగ్రిని అందజేశారు. అదే విధంగా కల్లూరు మున్సిపాలిటీలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఏర్పాటుచేసిన డిస్ట్రిబ్యూషన్ కేంద్రం నుండి, మధిర పట్టణంలోని ఖాజీపూర్ లో గల ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో ఏర్పాటుచేసిన స్ట్రాంగ్ రూమ్ నుండి, వైరా మున్సిపాలిటీలో గల వెటర్నరీ హాస్పటల్ వద్ద ఏర్పాటుచేసిన స్ట్రాంగ్ రూమ్ నుండి, సత్తుపల్లి పట్టణంలోని జ్యోతి నిలయంలో Scratch చేసిన స్ట్రాంగ్ రూమ్ నుండి ఎన్నికల సామాగ్రిని సిబ్బందికి అందజేశారు.

**116 వార్డులు.... 415 మంది అభ్యర్థులు...**

ఖమ్మం జిల్లాలో మున్సిపల్ ఎన్నికలు జరగనున్న ఐదు మున్సిపాలిటీలలో 116 వార్డులకు గాను 415 మంది అభ్యర్థులు పోటీపడుతున్నారు..వీరిలో ఎదులాపురం మున్సిపాలిటీ పరిధిలో 32 వార్డులు ఉండగా ఇప్పటికే ఒక వార్డు కాంగ్రెస్ కైవసం చేసుకుంది.. మిగిలిన 31 వార్డులకు ఎన్నికలు జరగనుండగా దీనిలో కాంగ్రెస్ 31 వార్డులకు పోటీ చేస్తుండగా బిఆర్ఎస్ 23,,బీజేపీ 24,సిపిఎం 8, సిపిఐ 11 ఇతరులు 12 మొత్తం 109 మంది రంగంలో ఉన్నారు.అదేవిధంగా వైరా మున్సిపాలిటీ పరిధిలోని 20 వార్డులకు ఎన్నికలు జరుగుతుండగా కాంగ్రెస్ 18, బిఆర్ఎస్ 16,, బీజేపీ 19, సిపిఎం 3, సిపిఐ 1 ఇతరులు 23 మంది మొత్తం 80 మంది అభ్యర్థులు రంగంలో ఉన్నారు.. అదేవిధంగా సత్తుపల్లి మున్సిపాలిటీ పరిధిలోని 23 వార్డులకు గాను కాంగ్రెస్ 23, బిఆర్ఎస్ 22,బిజెపి 22,సిపిఎం 1, సిపిఐ 2 ఇతరులు 14 మొత్తం 84 మంది అభ్యర్థులు రంగంలో ఉన్నారు.. కల్లూరు మున్సిపాలిటీ పరిధిలోని 20 వార్డుల్లో కాంగ్రెస్ 20 వార్డులు, బిఆర్ఎస్ 20, బిజెపి 16, సిపిఐ 1, ఇతరులు 15 మొత్తం 72 మంది పోటీలోని ఉన్నారు..మధిర మున్సిపాలిటీ పరిధిలోని 22 వార్డుల గాను కాంగ్రెస్ 19 వార్డులు, బిఆర్ఎస్ 17, బిజెపి 19,సిపిఎం 3, సిపిఐ 1, ఇతరులు 11 మంది మొత్తం 70 మంది పోటీ పడుతున్నారు. 5 మున్సిపాలిటీ పరిధిలోని 116 వార్డుల్లో కాంగ్రెస్ 111, బి ఆర్ ఎస్ 98,బిజెపి 100, సిపిఎం 15,సిపిఐ 16, ఇతరులు 75 మొత్తం 415 మంది అభ్యర్థులు పోటీలో ఉన్నారు.

**1100 మంది పోలీసులతో బందోబస్తు...**

జిల్లాలో ఎన్నికలు జరగనున్న ఐదు మున్సిపాలిటీలలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఉండేందుకు జిల్లా పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ఆధ్వర్యంలో 1100 మంది పోలీసులతో పటిష్టమైన బందోబస్తును ఏర్పాటు చేశారు. వీరిలో అడిషనల్ డీసీపీలు 4, ఏసీపీలు 8, సీఐలు 25, ఎస్సైలు 80, పోలీస్ సిబ్బంది 975 మంది విధులు నిర్వహించనున్నారు. పోలింగ్ అనంతరం బ్యాలెట్ బాక్స్ లను కౌంటింగ్ కేంద్రాలకు పోలీస్ బందోబస్తు మధ్య తరలించనున్నారు ఎక్కడ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేశారు.

## పోలింగ్ కేంద్రాల వద్ద 1200 మందితో భద్రతా ఏర్పాట్లు

### మొదటి పేజీ తరువాయి..

చేశారు.ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పోలింగ్ కేంద్రాల వద్ద 1200 మందితో భద్రతా ఏర్పాట్లు చేయడం జరిగిందని తెలిపారు.నిబంధనలను ఉల్లంఘించే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు.పోలింగ్ కేంద్రాల పరిసరాలలో నిరంతర నిఘా కొరకు ప్రత్యేక బృందాలను నియమించడం జరిగిందన్నారు.

ఓట్ల లెక్కింపు కేంద్రమైన పాల్వంచ అనుబోస్ కళాశాల పరిసర ప్రాంతాలను డాగ్స్ స్క్వాడ్,బాంబుస్క్వాడ్ తో నిరంతరం తనిఖీలు నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తీసుకోబడతాయని అన్నారు. ప్రజలు నిర్భయంగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు.

## ఘనంగా జిల్లా స్థాయి సీఎం కప్ అథ్లెటిక్స్ పోటీలు

### ఉత్సాహంగా పాల్గొన్న క్రీడాకారులు...

### ప్రారంభించిన జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్

**కొత్తగూడెం, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త:**

ఖేలో ఇండియా ఉమెన్స్ (అస్మిత) జిల్లాస్థాయి సీఎం కప్ 2026 జిల్లాస్థాయి క్రీడా పోటీలను జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్ మినీ స్టేడియం పాల్వంచలో ప్రారంభించారు. జిల్లా కలెక్టర్ ఈ సందర్భంగా మాట్లాడుతూ... జిల్లాలో చాలా మంచి క్రీడాకారులు ఉన్నారని వారికి కావాల్సిన సౌకర్యాలు కల్పించడానికి కృషి చేస్తానని క్రీడాకారులు రాష్ట్రస్థాయిలో కూడ జిల్లాకు మరింత మంచి పేరు తేవాలని కోరడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కలెక్టర్ వి. పాటిల్ కూడ క్రీడాకారులతో టేబల్ టెన్నిస్, షార్ట్ పుట్ లో పాల్గొని క్రీడాకారులను ఉత్సాహపరిచారు. అన్ని క్రీడా పోటీలను అనగా 100 మీటర్స్, లాంగ్ జంప్, 400 మీటర్స్, హై జంప్ మరియు టెన్నిస్, ఆర్చరీ, జూడో




జిల్లా స్థాయి పోటీలను స్వయంగా తిలకించి విజేతలకు బహుమానాలను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో డీవైఎస్ఓ పరంధామ రెడ్డి, అథ్లెటిక్స్ అసోసియేషన్ సెక్రటరీ మహేందర్, కోచ్ లు నాగేంద్ర, మల్లికార్జున్, నాగరాజు, కల్యాణ్, ప్రసాద్, గిరి, టెన్నిస్ కోచ్ డానియల్ రాంబాబు టి.టి కోచ్ రియాజ్, ఎస్జిఫ్ సెక్రటరీ నరేష్, శ్రీనివాస్, వీరన్న ఆదినారాయణ, అనిల్, రాము, సురేష్, సుజాత, మల్లేష్, మంజులాల్, పామర్తి శ్రీనివాస్, కృష్ణ, కావ్య తదితరులు పాల్గొన్నారు. జిల్లా నలుమూలల నుంచి క్రీడా పోటీలకు హాజరు కావడం జరిగింది. పాల్వంచలోని శ్రీనివాస్ కాలనీ మినీ స్టేడియంలో అథ్లెటిక్స్, జూడో, ఆర్చరీ, టేబుల్ టెన్నిస్, లాన్టెన్నిస్, పారా అథ్లెటిక్స్, ట్రయాథలిన్ పోటీలు జరిగాయి. కేటీపీఎస్ ఫుట్బాల్ గ్రౌండ్లో ఫుట్బాల్, భద్రాచలం సిటీ స్టైల్ జిమ్ లో పవర్ లిఫ్టింగ్, చర్ల మండలం పెద్ద మిడిసిలేరులో హ్యాండ్ బాల్ పోటీలు నిర్వహించారు.

## స్కూల్ వ్యాన్ దగ్ధంపై బీజేపీ నాయకుల మండిపాటు

### స్కూల్ యజమాన్యం నిరక్ష్యంతోనే అగ్ని ప్రమాదం అని ఆరోపణ

### దగ్ధమైన స్కూల్ వ్యాన్ ను సందర్శించిన బిజెపి నాయకుల బృందం

**చిట్యాల, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త :**

మండలంలోని చల్లగరిగ రైసింగ్ సన్ స్కూల్ యాజమాన్యం నిరక్ష్యం మూలంగానే స్కూల్ వ్యాన్ దగ్ధమైందని బిజెపి నాయకులు మండి పడ్డారు. ఈ మేరకు షార్ట్ సర్క్యూట్ తో పూర్తిగా దగ్ధమైన వ్యాన్ ను బిజెపి మండల నాయకుల బృందం మంగళవారం సందర్శించారు. ఈ సందర్భంగా బిజెపి మండల అధ్యక్షుడు బుర్ర వెంకటేష్ గౌడ్ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా ప్రైవేటు స్కూల్ యాజమాన్యాలు ఫిట్ నెస్ లేని వ్యాన్లను నడుపుతూ విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతున్నారని మండి పడ్డారు. రాజకీయ పలుకుబడితో స్కూల్ యాజమాన్యాలు ఆర్టిఏ అధికారులతో కుమ్మక్కై దొంగ చాటుగా ఫిట్ నెస్ ధ్రువపత్రాలను పొందుతున్నారని ఆరోపణలు గుప్పించారు. మామూళ్ల మత్తుకు అలవాటు పడిన ఆర్టిఏ, జిల్లా, మండల విద్యాశాఖ అధికారులు వ్యాన్ల ఫిట్ నెస్ ను సక్రమంగా తనిఖీ చేయకుండా చోద్యం చూస్తున్నారని విమర్శలు గుప్పిస్తున్నారు.

## పోలింగ్ నిర్వహణకు పటిష్టమైన బందోబస్తు

### -జిల్లా ఎస్పీ డాక్టర్ శబరీష్

**మహబూబాబాద్ క్రైమ్,ఫిబ్రవరి10,ప్రభాతవార్త:**



మహబూబాబాద్ మున్సిపల్ ఎన్నికల నిర్వహణకు పటిష్టమైన బందోబస్తు నిర్వహిస్తున్నట్లు జిల్లా ఎస్పీ డాక్టర్ శబరీష్ అన్నారు. మంగళవారం స్థానిక డిగ్రీ కళాశాలలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఎస్పీ మాట్లాడుతూ ఎన్నికల కమిషన్ నియమావళికి లోబడి ప్రతి పోలీస్ అధికారి, సిబ్బంది బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని సూచించారు. పోలింగ్ రోజు మాత్రమే కాకుండా పోలింగ్ అనంతరం బ్యాలెట్ బాక్సులు స్ట్రాంగ్ రూమ్స్ కు చేరేవరకు అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. ఎన్నికల ప్రశాంతతకు భంగం కలిగించే చిన్న సంఘటన జరిగినా వెంటనే ఉన్నతాధికారులకు సమాచారం అందించాలని స్పష్టం చేశారు. పోలింగ్ కేంద్రాల్లో సెల్ఫోన్లు, ఇంక్ బాటిళ్లు, వాటర్ బాటిళ్లు తదితర వస్తువులు తీసుకెళ్లడం పూర్తిగా నిషేదమని, పోలింగ్ కేంద్రాల్లో 100,200మీటర్ల పరిధిలో అనాధికార వ్యక్తులు ఉండకూడదని నిబందనలు ఉల్లంఘించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ఎన్నికలు జరుగుతున్న అన్ని మున్సిపాలిటిల్లో బిఎన్ఎస్ఎస్ సెక్షన్ 163 అమల్లో ఉంటుందని, ఎన్నికల నియమావళిని ప్రతి ఒక్కరు తప్పనిసరిగా పాటించాలని సూచించారు. ఎన్నికల ప్రక్రియ సజావుగా సాగేందుకు అధికారులు, సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు విజయవంతం చేసేందుకు ప్రజలు సహకరించాలని జిల్లా ఎస్పీ శబరీష్ కోరారు.

## ధర్మసాగర్ జెడ్పీహెచ్ఎస్ బాలికల పాఠశాల సందర్శించిన సర్పంచ్ జ్యోతి

**ధర్మసాగర్ ఫిబ్రవరి 10 (ప్రభాతవార్త ):**

ధర్మసాగర్ గ్రామంలోని జెడ్పీహెచ్ఎస్ బాలికల పాఠశాలను గ్రామ సర్పంచ్ మాచర్ల జ్యోతి మంగళవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె పాఠశాలలో విద్యార్థులకు కల్పిస్తున్న మౌలిక సౌకర్యాలపై విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. అలాగే ఉపాధ్యాయులతో మాట్లాడుతూ విద్యా బోధన పాఠశాల నిర్వహణపై వివరాలు సేకరించారు.పాఠశాలలో విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజన పథకాన్ని పరిశీలించిన సర్పంచ్ జ్యోతి స్వయంగా భోజనాన్ని తిని రుచి చూశారు. భోజనం నాణ్యతతో పాటు పరిశుభ్రత సంతృప్తికరంగా ఉందని తెలిపారు. పాఠశాలలో ఉన్న సౌకర్యాలు బాగున్నాయని విద్యార్థులకు అనుకూల వాతావరణం కల్పిస్తున్నారని ఆమె ప్రశంసించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంగళ మురళి ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## దొంగతనాలకు పాల్పడుతున్న నలుగురు వ్యక్తులను పట్టుకున్న పోలీసులు....

### అభినందించిన డి.ఎస్.పి ఆదినారాయ

చంద్రుగొండ ప్రభాతవార్త భద్రాద్రి

కొత్తగూడెం ఉమ్మడి జిల్లా లో ఈనెల 4వ తారీఖు అనగా బుధవారం ఒక్కరోజే తల్లాడ,ఏన్కూరు, జూలూరుపాడు, చంద్రుగొండ, అన్నపరెడ్డిపల్లి, ఐదు చోట్ల దొంగతనాలకు పాల్పడ్డ ఘటనలపై కొత్తగూడెం డి.ఎస్.పి ఆదినారాయణ సంబంధిత అధికారులను అప్రమత్తం చెయ్యగా నిందితులను పట్టుకునే పనిలో పోలీసులు నిమగ్నం కాగా ఐదు చోట్ల చేసిన దొంగతనాల నిందితులను ఆరు రోజులు లోపే పట్టు కోవడంతో మంగళవారం చంద్రుగొండ పోలీస్ స్టేషన్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో డిఎస్పి ఆదినారాయణ వివరాలు వెల్లడించినారు మంగళవారం చంద్రుగొండ సెంటర్ విజయవాడకొత్తగూడెం ప్రధాన రహదారిపై వాహనాలు తనిఖీ నిర్వహిస్తుండగా నలుగురు వ్యక్తులు అనుమానాస్పదంగా తిరుగుతూ పోలీసులు తారాసపడినారు పోలీసులను గమనించి పారిపోతున్న నలుగురు వ్యక్తులను వారిని వెంబడించి పట్టుకొని అరెస్ట్ చేసిన.వారిని తనిఖీ చేయగా వారి వద్ద నుండి 500 రూపాయల నకిలీ నోట్లు కట్టలు అలానే ఒరిజినల్ 500 రూపాయల నోట్లు 50వేల రూపాయలు మరియు నాలుగు సెల్ ఫోన్లు లభ్యమైనాయి అనంతరం పట్టుబడిన వారిని విచారణ చేయగా నిందితులుగతంలో దొంగతనాలకు పాల్పడినట్లు వెల్లడైందని తెలిపారు విచారంలో భాగంగా వివరాలు ఈనెల నాలుగో తారీఖున తల్లాడ ఏన్కూరు జూలూరుపాడు చంద్రుగొండ



అన్నపరెడ్డిపల్లి తదితర మండల పరిధిలోనే తాళాలు వేసి ఉన్న ఇండ్లను లక్ష ్యంగా చేసుకొని తాళాలు పలగొట్టి ఇళ్లల్లోకి ప్రవేశించి ఇనప బీరువాలను పలగొట్టి నగదు బంగారం వెండి ఆభరణాలు దొంగతనం చేశారు దొంగతనాల ద్వారా పొందిన ఆభరణాలు విక్రయించి వచ్చిన డబ్బులతో హైదరాబాదు నుండి నకిలీ 500 రూపాయల నోట్లు కొనుగోలు చేసి వాటిని కొత్తగూడెం చంద్రుగొండ మరియు ఎర్రగుంట ప్రాంతాల లోనే షాపుల్లో చలామణి చేసి అసలు నోట్లుగా మార్చి.... ప్రజలను మోసం చేయాలని ప్రణాళిక రూపొందించినట్లు తేలింది అన్నారు నిందితుల వద్ద నుండి మొత్తం మూడు లక్షల 50 వేలు విలువ చేసే నకిలీ 500 నోట్లు మరియు 50 వేల నగదు మరియు నాలుగు మొబైల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు అరెస్ట్ అయిన నిందితుల వివరాలు .....చిల్లరి నరేష్ శారద కాలనీ, గుంటూరు చల్లపల్లి వెంకటేశ్వరరావు గోరంట్ల గ్రామం పత్తిపాడు మండలం గుంటూరు జిల్లా బందారి వంశీ, హైదరాబాద్గాదె నాగరాజు, ఏన్కూరు మండలం ఖమ్మం జిల్లా వారిగా గుర్తించిన నిందితులు తమ నేరాన్ని అంగీకరించడంతో వివిధ సెక్షన్ల కింద కేసులు నమోదు చేసే మన్నారు ఆయా దొంగతనాలు పై కేసులు సంబంధిత పోలీస్ స్టేషన్లో నమోదు చేయబడిన కేసుల్లో దర్యాప్తు కొనసాగుతుంది ప్రజలు అప్రమత్తంగా ఉండి నకిలీ కరెన్సీ నోట్ల పట్ల అప్రమత్తంగా ఉండి అనుమానాస్పద నోట్లు లేదా వ్యక్తులు కనిపించిన వెంటనే సమీప పోలీస్ స్టేషన్ కి సమాచారం అందించాలని కోరినారు మరి ముఖ్యంగా మరికొద్ది రోజుల్లో చంద్రుగొండ మరియు అనపరెడ్డిపల్లి మండలాలలో జాతర ఉత్స వాలు జరుగునున్నాయి అందులోదొంగ నోట్లు మార్చే అందుకు వచ్చిన అనుమానిత వ్యక్తులను గుర్తించి పోలీసులకు సమాచారం ఇవ్వాలని డి.ఎస్.పి ఆదినారాయణ తెలిపారు అలానే దొంగలను పట్టుకున్న పోలీస్ సిబ్బందిని ఆయన.. అభినందించారుఈ కార్యక్రమంలోని జూలూరుపాడు సిఐ శ్రీలక్ష్మి ్మ చంద్రుగొండ ఎస్సై శివరామకృష్ణ జూలూరుపాడు ఎస్సై బాదావత్ రవి అన్నప్పరెడ్డిపల్లి ఎస్సై జయసింహారెడ్డి మరియు సిబ్బంది పాల్గొన్నారు

## 10 వ తరగతి విద్యార్థులకు పరీక్ష ప్యాడ్ ల పంపిణీ

తిమ్మాపూర్, ప్రభాత వార్త:

కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలంలో ప్రభుత్వ పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న విద్యార్థులకు బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు రావుల రమేష్ ఆధ్వర్యంలో పరీక్షా ప్యాడ లను పంపిణీ చేశారు. మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో చదివే 400 మంది విద్యార్థులకు పైగా పరీక్ష ప్యాడ్ లను అందజేస్తున్నట్లు ఆయన తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో చదివే విద్యార్థుల ఆర్థిక పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని ఈ పరీక్ష ప్యాడ్ లను అందజేస్తున్నట్లు తెలిపారు.

## గంజాయి పట్టివేత....

అశ్వాపురం, ప్రభాతవార్త, ఫిబ్రవరి 10

మొండికుంట లోని ప్రధాన రహదారిపై ద్విచక్ర వాహనాలు తనిఖీలో భాగంగా మండలంలోని మొండికుంట ప్రధాన రహదారిపై వాహనాలు తనిఖీ చేస్తుండగా ద్విచక్ర వాహనదారుడు వద్ద దగ్గర 7 కేజీల గంజాయిని పట్టుకోవడం జరిగింది.ఉమ్మడి ఖమ్మం జిల్లా ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్



జి జనార్ధన్ రెడ్డి, అసిస్టెంట్ కమిషనర్ జి.గణేష్ , ఇ ఎస్ కె.తిరుపతి ఆదేశాల మేరకు ఖమ్మం ఎక్సైజ్ ఎన్ఫోర్స్మెంట్ ఎస్ ఐ శ్రీహరిరావు మరియు సిబ్బంది కలిసి మొండికుంట నుంచి అశ్వాపురం వెళ్ళే దారిలో కెవిఆర్ ఫంక్షన్ హాల్ వద్ద తనిఖీలు నిర్వహిస్తుండగా అనుమానాస్పదంగా వస్తున్న ఒక ద్విచక్ర వాహనం ను ఆపి తనిఖీ చేయగా దానిలో 7 కేజీ ల ఎండు గంజాయి లభ్యమైంది. ఇట్టి గంజాయి ని ఎ 1,బడేటి వెంకటేష్(సూర్యాపేట జిల్లా),ఎ 2మోరుబోయిన గోపయ్య (కృష్ణా జిల్లా) ఏపీ లు ఒడిశా రాష్టం లోని మల్కాన్ గిరి నుండి హైదరాబాద్ కు తరలిస్తూ పట్టుబడినారు. తదుపరి విచారణ నిమిత్తం ఇట్టి గంజాయిని,1 ద్విచక్ర వాహనం ,1 సెల్ ఫోన్ మరియు ఇద్దరు ముద్దాయిలను ( వీటి మొత్తం విలువ రూ.4,60,000) మణుగూరు ఎక్సైజ్ స్టేషన్ లో అప్పగించడమైనదని అన్నారు.ఏదైనా గంజాయి కి సంబంధించిన సమాచారం ఉన్నచో టోల్ ఫ్రీ నెంబర్ 18004252523 కు సమాచారం అందించగలరని, మీ వివరాలు గోప్యం గా ఉంచబడతాయి అని తీ. తెలియజేశారు.ఈ తనిఖీలలో హెడ్ కానిస్టేబుల్ యంఏ కరీం కానిస్టేబుల్స్ సుధీర్, వెంకట్, వీరబాబు లు పాల్గొన్నారు.

## విద్యార్థుల ప్రగతిని పరిశీలించిన సీఎంఓ ఎఫ్ ఎల్ ఎస్, ఈ సి ఆర్ అమలు పర్యవేక్ష

కామేపల్లి, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త:

విద్యార్థుల ప్రగతిని సీఎంఓ ప్రవీణ్ కుమార్ కామేపల్లి మండలంలో మంగ ళవారం పరిశీలించారు.ఎఫ్ ఎల్ ఎస్ , ఈసీఆర్ అమలు జరుగుతున్న తీరు తీరు తెన్నులను క్షేత్రస్థాయిలో పర్యవేక్షి ం చారు.మండల పరిధిలోని కొత్త లింగాప్రాథమికోన్నత, బండిపాడు కాలనీ ప్రాథమిక పాఠశాలను



ఎంఈఓ జి.వెంకట్, సీఆర్పీ చందు తో కలిసి సందర్శిం చారు.అదే విధంగా కొత్తలింగాల భవిత సెంటర్ న ు ు పరిశీలించారు.పాఠశాలల్లో విద్యార్థిని విద్యార్థులచే తెలుగు,ఆంగ్లము, గణితం సా వ ు ర్థ్యా ల న ు పరిశీలించారు. ఈసీఆర్ పై విద్యార్థులలో ఆంగ్ల నైపుణ్యా న్ని చూసి సంతృప్తిని వ్యక్తం చేయడం జరిగింది.ఒకటో తరగతి విద్యార్థుల సామర్థ్యాలను పరిశీలించి ప్రధానోపాధ్యా యులు,ఉపాధ్యాయులను,ఎంఈఓ ను అభినందించడం జరిగింది.రెండు పాఠశాలలలోనూ పిల్లల ప్రగతి పట్ల సంతృప్తిని వ్యక్తం చేస్తూ ఉపాధ్యాయుల అంకిత భావాన్ని సీఎంఓ ప్రశంసించారు.




## ఏన్కూరు మండల కేంద్రంలో ఉరి వేసుకుని యువకుడు ఆత్మహత్య

ఏన్కూరు,ఫిబ్రవరి 10, ప్రభాత వార్త :

మనస్థాపాన్ని గురై యువకుడు ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండల కేంద్రమైన ఏన్కూరులో మంగళవారం ఉదయం చోటుచేసుకుంది.స్థానిక పో లీసులు తెలిపిన వివరాల



ప్రకారం ఇలా ఉన్నాయి.మండల కేంద్రంలోని జం గాల కాలనీకి చెందిన సగుర్తి రాజశేఖర్ (45)మంగళవారం ఉదయం తన ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నట్లు ఎ స్ఐ నారబోయిన సంధ్య తెలిపారు.మృతుడికి భార్య,ఇద్దరు పిల్లలు ఉన్నా రు.సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని వివరాల ను సేకరించారు.తన కొడుకును భార్యవాణి,బావమరిది వంశీ,దమయంతి, కమలమ్మ,సాయిబాబా అనే వ్యక్తులు తన కొడుకుని కొట్టడం కారణంగా మ నస్థాపానికి గురై ఉరివేసుకొని చనిపోయాడని మృతుని తల్లి సుజాత ఫిర్యా దు చేశారు.దీంతో కేసు నమోదు చేపట్టారు.అనంతరం రాజశేఖర్ మృతదే హాన్ని పోస్టు మార్టం నిమిత్తం ఖమ్మం మార్చురీకి తరలించినట్లు ఏన్కూరు ఎస్ఐ నారబోయిన సంధ్య తెలిపారు.

## అనారోగ్య సమస్యలతో వ్యక్తి ఆత్మహత్య

కామేపల్లి, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త :

కామేపల్లి మండలం పింజరమడుగు గ్రామానికి చెందిన మల్లెంపాటి రంగయ్య (70) అనే వ్యక్తి అనారోగ్య సమస్యలతో మంగళవారం



తెల్లవారుజామున ఉరివేసు కొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు.ఈ సంఘటనకు సంబంధించిన వివరములు కుటుంబ సభ్యులు, గ్రామస్తులు,పోలీసుల కథనం ప్రకారం ఇలా ఉన్నాయి.గత కొంత కాలంగా మల్లెంపాటి రంగయ్య తన అనారోగ్య సమస్యలతో తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని,అట్టి ఇబ్బందులను అధిగమించేందుకు దారి లేక పోవడంతో ఇంట్లో భార్య కూడా సమాచారం ఇవ్వ కుండా పక్కనే ఉన్న రావి చెట్టు వద్దకు వెళ్లి తాడుతో ఉరేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు.తెల్లవారి పక్క మీద భర్త రంగయ్య లేకపోవడంతో అనుమానం వచ్చిన భార్య పక్కనే ఉన్న వారితో తన భర్త కనిపించడం లేదని చెప్పడంతో, అటుగా వెళ్లిన వ్యక్తికి రావి చెట్టుకు ఉరేసు కుని ఆత్మహత్యకు పాల్పడిన దృశ్యం కనిపించింది.దీంతో పోలీసులకు సమాచారం అందించారు.కామేపల్లి ఎస్సై పి.శ్రీకాంత్, పోలీసులు సంఘటన స్థలాన్ని సంద ర్శించారు.మృతదేహాన్ని పోస్టు మార్టం నిమిత్తం ఖమ్మం తరలించారు.కుటుంబ సభ్యుల పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు. కాగా మృతుడు రంగయ్యకు భార్య,ముగ్గురు కుమార్తెలు ఉన్నారు.

## ప్రజాసేవలో మమేకమైన నిస్వార్థ సేవకుడు దయాకర్ రెడ్డి

### జిల్లా కాంగ్రెస్ నాయకులు ఇమ్మడి

కారేపల్లి ఫిబ్రవరి 10 ప్రభాతవార్త

నిత్యం ప్రజా సేవలో నిమగ్నమై నిస్వార్థంగా సేవలందిస్తున్నదయాకర్ రెడ్డికి మరిన్ని జన్మదిన వేడుకలు జరుపుకోవాలని జిల్లా నాయకులు ఇమ్మడి తిరుపతిరావు అన్నారు. మండల కేంద్రమైన కారేపల్లి లో మంగళవారం రాష్ట్ర సమాచార శాఖ మంత్రి పొంగిరేటి శ్రీనివాస్ రెడ్డి మేనల్లుడు ఇన్చార్జి తుంబూరి దయాకర్ రెడ్డి జన్మదిన వేడుకలు ఇమ్మడి తిరుపతిరావు ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఇమ్మడి మాట్లాడుతూ ప్రజా సమస్యలను అర్థం చేసుకొని పరిష్కరించ క్రమంలో విశిష్ట సేవలందిస్తున్న దయాకరన్నా నాయకులకు మార్గదర్శకు డయ్యారన్నారు.ప్రజలకు వారధిగా, మంత్రి శీనన్నకు రక్షణ కవచంగా, మంత్రి ఆశయాలను కార్యరూపంలోకి తీసుకువెళ్లే శక్తిగా ప్రతి అడుగులో సమన్వయకర్తగా, నీడలా వెంట నిలిచే నమ్మినబంటుగా.. పనిచేస్తున్న వ్యక్తి అను కొనియాడారు.అహర్నిశలు ప్రజాసేవే ధ్యేయంగా ఉమ్మడి ఖమ్మం జిల్లాలో తనకంటూ ఒక ప్రత్యేక స్థానాన్ని సంపాదించాడని అన్నారుఅనునిత్యం ప్రజల సమస్యలను తీర్చుతూ ఆపదంటూ వెళ్లిన వారికి చేయూతనిచ్చి సహాయం అందించి అందరి గుండెల్లో ఆపద్బాంధవుడులా మారిన వ్యక్తి అన్నారు.ఆయన పుట్టిన రోజు జరుపుకోవడం ఆనందాయకమణి అన్నారు.కార్యక్రమంలో ప్రముఖ వ్యాపారి కాంగ్రెస్ నాయకులు సురేందర్ మానియార్. తోగర శ్రీను వార్డ్ మెంబెర్స్ అదెర్ల అంజయ్య. మేకల కుమార్ లు మరియుఇమ్మడి సీతారాములు.శ్రీను రెడ్డి. తురక రాంబాబు. సోమందుల వెంకన్న.కంపాటి రవి.చెవుల లక్ష్మీ ్మ నారాయణ.పూనం వెంకటేశ్వర్లు ?లక్ష్మీ ్మనా రాయణ.మద్దెబోయిన మల్లేష్.ఆవుల సాగర్ తదితరులు పాల్గొన్నారు.



## మానవత్వం చాటుకున్న ఉపసర్పంచ్

బూర్గంపహాడ్,ప్రభాతవార్త:



ఓ మహిళ ఆపరేషన్ నిమిత్తం అత్యవసరంగా రక్తం అవసరం కావడంతో బూర్గంపహాడ్ ఉపసర్పంచ్ గుండె వెంకన్న ముదిరాజ్ రక్త దానం చేసి మానవత్వాన్ని చాటుకున్నారు. భద్రాచలం ప్రభుత్వ వైద్యశాల లో ఆపరేషన్ నిమిత్తం చికిత్స పొందుతున్న బొర్ర సరోజినీ అనే మహిళకు అత్యవసరంగా బి పాజిటివ్ రక్తం అవసరం కావడంతో సన్నిహితుల ద్వారా రక్తం కావాలని తెలియజేయడంతో తక్షణమే స్పందించి ప్రభుత్వ వైద్యశాలకు వెళ్లి రక్తదానం చేశారు. ఈ సందర్భంగా మహిళ బంధువులు కృతజ్ఞతలు తెలియజేశారు. బూర్గంపహాడ్ గ్రామంలో ఉప సర్పంచ్ గా సేవలు అందించటంతో పాటు మానవత్వాన్ని చాటుకున్న ఉపసర్పంచ్ గుండె వెంకన్న ముదిరాజ్ కు పలువురు అభినందనలు తెలియజేశారు.

## జావలిన్ త్రోలో దుమ్ముగూడెం విద్యార్థికి గోల్డ్ మెడల్

**- జిల్లాస్థాయి సీఎం కప్ పోటీల్లో గోల్డ్ మెడల్ సాధించిన ప్రగ్నిధ**

దుమ్ముగూడెం ప్రభాతవార్త :




జిల్లా స్థాయి లో నిర్వహించిన సీఎం కప్ కాంపిటీషన్ (అండర్ 18 బాయ్స్ అండ్ గర్ల్ ) క్రీడలలో ప్రభుత్వ జూనియర్ కళాశాల దుమ్ముగూడెం విద్యార్థులు పాల్గొన్నారు కొత్తగూడెంలో జరిగిన సీఎం కప్ కాంపిటీషన్ అండర్ /18 బాయ్స్ అండ్ గర్ల్ అథ్లెంటిక్ క్రీడలలో దుమ్ముగూడెం జూనియర్ కళాశాలలో తీశిది మొదటి సంవత్సరం చదువుచున్న పూసం ప్రగ్నిధ జిల్లా స్థాయిలో మొదటి స్థానం లో నిలిచి గోల్డ్ మెడల్ సాధించింది మొదటి స్థానం లో నిలిచి గోల్డ్ మెడల్ సాధించిన పూసం ప్రగ్నిధ కు జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ మరియు అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది అభినందనలు తెలియచేశారు.

## నాణ్యతతో నిర్మాణాలు చేపట్టాలి

**- నాసిరకంగా సిసి రోడ్లు నిర్మిస్తున్న గుత్తేదారు**

**- బిజెపి మండల అధ్యక్షుడు కాండ్రపు త్రినాథ్ ఆరోపణ**

దుమ్ముగూడెం ప్రభాతవార్త :

దుమ్ముగూడెం మండలంలో చేపడుతున్న సిసి రోడ్డు నిర్మాణాలను నాణ్యతతో చేపట్టాలని బిజెపి దుమ్ముగూడెం మండల అధ్యక్షుడు కండ్రపు త్రినాథ్ రెడ్డి అధికారులను డిమాండ్ చేశారు మండలంలోని పలు గ్రామాలలో నిర్మాణాలు చేపడుతున్న సిసి రోడ్లలో నాణ్యత లోపించిందని వాటర్ ప్యూరిఫైయింగ్ సరిగ్గా చేయడం లేదని ఆరోపించారు అలాగే పాత మారేడుబాక గ్రామంలో సీసీ రోడ్డు వేసి 15 రోజులైనా వాటరింగ్ చేయడం



లేదని అందువల్ల సిసి రోడ్లు ఎక్కువ కాలం ఉండవని ఆయన అన్నారు సంబంధిత శాఖ అధికారులు రోడ్లను పరిశీలించి కాంట్రాక్టర్లపై చర్యలు తీసుకొని మండలంలో చేపట్టే సీసీ రోడ్ల నిర్మాణాలను నాణ్యతతో నిర్మాణాలు చేపట్టాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో కురసం కోటేశ్వరరావు, కురసం చందు తెల్లం బాబురావు వెంకటేష్ కురసం మోహన్ శ్యామ్ తెల్లం బాలయ్య కురసం వీరయ్య మర్మం బాబురావు పోడియం నరసింహారావు పొడియం కృష్ణ కురసం కనకరాజు తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ నులి పురుగుల నిర్మూలన దినోత్సవంపై అవగాహన

దుమ్ముగూడెం ప్రభాతవార్త :

ప్రభుత్వ జూనియర్ కళాశాల దుమ్ముగూడెం నందు ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో ప్రిన్సిపల్ సిహెచ్ కృష్ణవేణి అధ్యక్షతన జాతీయ నులిపురుగుల దినోత్సవం జరిగినది ఈ కార్యక్రమంలో దుమ్ముగూడెం పి హెచ్ సి వైద్యాధికారి డాక్టర్ రుక్మాకర్ రెడ్డి ఆదేశానుసారం ఏ ఎన్ ఎం కే కరుణ కే వీరభద్రమ్మ పాల్గొని విద్యార్థిని విద్యార్థులకు నులిపురుగులు నిర్మూలన కొరకు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించారు విద్యార్థిని విద్యార్థులకు ఆరోగ్యంగా ఉండడానికి పలు సూచనలు చేశారు కళాశాల ప్రిన్సిపాల్ కృష్ణవేణి మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులు పరిశుభ్రత పాటించాలని ఇంటి



చుట్టూ ఇంటి లోపల శుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు మంచి ఆహారం తీసుకుంటూ ఎగ్జామ్స్ కు మంచిగా ప్రిపేర్ కావాలని సూచించారు ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ మల్లెల శ్రీనివాసరావు అధ్యాపక సిబ్బంది ఆశా వర్కర్స్ ఆర్ కల్పన కేశిరీష పాల్గొన్నారు.

## అంగన్వాడి కేంద్రాల్లో నాణ్యమైన ఆహారాన్ని అందించాలి

**- అంగన్వాడి కేంద్రాన్ని పిహెచ్‌సిని తనిఖీ చేసిన తహసిల్దార్**

దుమ్ముగూడెం ప్రభాతవార్త :



దుమ్ముగూడెం గ్రామములో అంగన్వాడీ కేంద్రాన్ని తహసీల్దార్ మామిడి



అశోక్ కుమార్ మంగళవారం సందర్శించి రిజిస్టర్లను తనిఖీ చేశారు ఈ సందర్భంగా కేంద్రంలో వండిన వంటలను తనిఖీలు చేశారు అంగన్వాడి సిబ్బందికి తగు సూచనలు చేసి కేంద్రాల్లో పిల్లలకు నాణ్యమైన ఆహారాన్ని అందించాలని తెలిపారు ముఖ్యంగా కేద్రంలోని పరిసరాలు పరిశుభ్రంగా ఉండేవిదంగా చూడాలని అంగన్వాడీ సెంటర్ బోర్డును ఏర్పాటు చేసుకోవాలని సూచించినారు అలాగే దుమ్ముగూడెం పి హెచ్ సి తనిఖీ చేశారు రోగులకు అందుతున్న వైద్యం గురించి ఆసుపత్రి వైద్య సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు తరువాత ములకపాడు వద్ద నూతనంగా నిర్మించిన పోలీసు గ్రౌండ్ ను దుమ్ముగూడెం సి ఐ వెంకటప్పయ్యతో కలిసి గ్రౌండ్ ను పరిశీలించారు.

## ఘనంగా ముత్యాలమ్మ పండుగ

**దుమ్ముగూడెం ప్రభాతవార్త:** దుమ్ముగూడెం మండల పరిధిలోని అచ్యుతాపురం గ్రామంలో ముత్యాలమ్మ పండగను గ్రామస్తులు మంగళవారం ఘనంగా నిర్వహించారు గిరిజన సాంప్రదాయ సంస్కృతులు ఉట్టిపడేలా అమ్మవారి పండుగను నిర్వహించారు ఈ సందర్భంగా ఏవీఎస్పీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు సోయం కామరాజు స్థానిక సర్పంచ్ కురసం రవిలు మాట్లాడుతూ తరతరాలుగా ఆదివాసి సాంప్రదాయలతో అమ్మవారి జాతరను అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నామని ప్రజలంతా సుఖశాంతులతో జీవించాలని అమ్మవారికి పూజలు నిర్వహించినట్లు వారు తెలిపారు ప్రభుత్వం కూడా ఆదివాసి గ్రామాల్లో సమస్యలను పరిష్కరించే దిశగా



అడుగులు వేయాలని వారు విజ్ఞప్తి చేశారు భక్తులు అమ్మవారికి తమ మొక్కుబడులను చెల్లించుకున్నారు ఈ కార్యక్రమంలో పలువురు గ్రామ పెద్దలు మహిళలు భక్తులు యువకులు తదితరులు పాల్గొన్నారు.




## మహిళా దినోత్సవాన్ని జయప్రదం చేయండి

**- మర్మం వరలక్ష్మీ దేవి, ఏటిఏ రాష్ట్ర మహిళా కార్యదర్శి**

భద్రాచలం టౌన్,ప్రభాతవార్త :



భద్రాచలం ,రాజుపేట కాలనీ నందు ఏటీఏ మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు తోలెం సుజా త అధ్యక్షతన ఏర్పాటైన సమావేశంలో రాష్ట్ర మహిళా కార్యదర్శి మర్మం వరలక్షీ ్మదేవి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ .. ఆదివాసి టీచర్స్ అసోసియేషన్ మహిళా విభాగం ఆధ్వర్యంలో మార్చి 8న , భద్రాచలం గిరిజన అభ్యుదయ భవనం నందు నిర్వహించే మహిళా దినోత్సవాన్ని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. మహిళాలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలని,స్త్రీ అభివృద్ధే దేశ అభివృద్ధిగా నేడు సమాజం ఉందన్ని, ప్రతి రంగంలో పురుషులతో సమానంగా భాగస్వామ్యం ఉండాలని, మహిళలకు ప్రత్యేక రాయితీలు, ప్రోత్సాహకాలు అందించాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సోడి శ్రీదేవి, పూసం హిందులత, తెల్లం పుష్పవతి, పాయం ఐపార్వతి, సోయం రామలక్షి ్మ, ఎట్టి సీతారామమ్మ, సంధ్య తదితరులు పాల్గొన్నారు.

## నేత్రపర్వంగా రామయ్య కళ్యాణం

భద్రాచలం కల్చరల్, ప్రభాతవార్త :

భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి కళ్యాణం శుక్రవారం నేత్రపర్వంగా సాగింది.



ఉదయమే పవిత్ర గోదావరి నదీ తీరం నుండి తీర్థపు బిందెలో మంగళవాయిద్యాలు, వేదమంత్రాలు నడుమ నదీ జలాలను తీసుకుని శ్రీస్వామి వారి మూలవరులకు, ఉత్సవమూర్తులకు అభిషేక కార్యక్రమం నిర్వహించారు. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన పల్లకీలో భక్తుల జయ జయ ధ్వానాల నడుమ శ్రీస్వామి వారి ఉత్సవమూర్తులను బేడా మండపానికి తీసుకుని వ్చ ఆశీనులను చేశారు. అర్చకస్వాములు ముందుగా శ్రీస్వామి వారి సహస్ర నామార్చన, తదుపరి క్షేత్ర మహాత్యా న్ని భక్తులకు వివరించారు. కళ్యాణ తంతులో భాగంగా అర్చకులు... శ్రీస్వామి వారికి విశ్వక్సేనపూజ, పుణ్యాహవాచన, శ్రీస్వామి వారి, అమ్మవార్ల ప్రవరలు, యోత్రధారణ, కంకణధారణ, యజ్ఞోపవీతధారణ, మహాసంకల్పం, మంగళాష్టకాలు, చూర్ణీత, సుముహూర్తం, మాంగళ్యపూజ, మాంగళ్య ధారణ, అక్షతారోపణ, వేదాశీర్వచనం, మంగళాశాసనంతో కళ్యాణతంతు ముగిసింది. కళ్యాణం జరుగుతున్నంత సేపు కళ్యాణంలో పాల్గొన్న దంపతులు కన్నులారా శ్రీసీతారామచంద్రస్వామి వార్లను చూస్తూ తరింపో యారు. వేదపండితుల మంత్రోచ్చరణలకు తన్మయత్వంతో పులకరించి పోయారు. అనంతరం కళ్యాణంలో పాల్గొన్న దంపతులకు దేవస్థాన సిబ్బంది కళ్యాణలడ్డూ, శ్రీస్వామి వారి వస్త్రాలు, అక్షింతలు పంపిణీ చేశారు.



# డియేషన్ సమస్యతో..ప్రజలకు ఇబ్బందులు..!

### డబ్బుకు..డబ్బు,సిగ్నల్ కు..సిగ్నల్..అని సంబరపడిపోకండి...?

ఏన్కూరు,ఫిబ్రవరి 10, ప్రభాతవార్త :

ఈ రోజుల్లో మొబైల్ వినియోగం ఎక్కువైపోతే పోయింది.చేతిలో మొబైల్ లే ని వారంటూ ఉండరు.ఉదయం లేచింది మొదలు..రాత్రి పడుకోబోయే వర కు సెల్ ఫోన్ లోనే మునిగిపోతున్నారు.చాటింగులు..మెసేజ్ లు..కాలింగ్స్ ఇ లా రకరకాలుగా ఉపయోగిస్తూ నిత్య మొబైల్ ఫోన్లో తోనే కుస్తీ పడుతున్నా రు.అయితే మొబైల్ ను ఎక్కువగా ఉపయోగించడం వలన చాలా ప్రమాదం పొంచి ఉందనే విషయాన్ని మర్చిపోతున్నారు.ఈ రోజుల్లో సెల్ ఫోన్లు ప్రజల జీవితాలలో చాలా ముఖ్యమైనవిగా మారాయి.ఆహారం లేకుండా కొంత సేపు ఉండొచ్చు కానీ..మొబైల్ ఫోన్లో డేటా..అయిపోయినా లేదా..బ్యాటరీలోచార్జిం గ్ అయిపోయినా ఉండడం కష్టం.ప్రస్తుతఫ్యా షన్ లో సెల్ ఫోన్ మొదటి స్థా నాన్ని ఆక్రమించింది.అన్నదాంట్లో..ఎటువంటి సందేహం లేదు.అయితే రేడి యేషన్ తో కూడిన టెక్నాలజీతో వాడుతున్న సెల్ ఫోన్ ను సామాన్య..మధ్య తరగతి..ఉన్నత స్థాయి ప్రజలసైతం వీటిని వాడుతున్నారు.ఈ సెల్ ఫోన్ వా డకం(మొబైల్)ఎక్కువ మంది అవసరంగా..వినియోగిస్తుండగా..మరి కొంత మంది అవసరం లేకపోయినాను గొప్ప కోసం కూడా మొబైల్ వాడకం ఎక్కు వగా పెరిగిపోయింది.దీంతో ఆయ నెట్ వర్క్ లకు చెందిన నిర్వాహకులు జ నావాస ప్రాంతాల మధ్య సెల్ ఫోన్ టవర్ల ను ఏర్పాటు చేస్తున్నారు.దీని వల న ప్రజల ప్రాణాలకు ముప్పుగా పరిణమిస్తుంది.ఆయా టవర్ల వలన పరిసర ప్రాంతాలలోని ప్రజలు ఆరోగ్య సమస్యలు ఎదుర్కొంటున్నారు.ఈ రేడియేష న్ వలన దీర్ఘకాలికంగా హెల్త్ సమస్యలు వస్తాయని ప్రజలు ఆందోళన చెందు తున్నారు.కేంద్ర..రాష్ట్ర ప్రభుత్వాలు మాత్రం ఆయా నెట్ వర్క్ లనుండి ధనం ద్వారా వచ్చే ఆదాయంతో ఖజానాలు నింపుకోవాలనే చూస్తున్నారే తప్ప..? సెల్ టవర్ రేడియేషన్ వలన ప్రజలకు ఎదురయ్యే సమస్యలు..నియంత్రణ పై నిరక్ష ్యం వహిస్తుందని ప్రజలు ఆరోపిస్తున్నారు.

**సెల్ ఫోన్ లేని మనిషి అరుదు..**

శరీరంలో ఓ భాగమై పోయిన ఈ సాధనం మన శరీరంలోని మిగతా భాగాల కు టెండర్ పెట్టేస్తుంది.ఈరోజుల్లో సెల్ ఫోన్ లేకుంటే ఎవరికీ చేతులు ఆడవు. కాసేపు కనిపించుకున్నా..సిగ్నల్ రాకపోయినా..తెగ హైరానా పడిపోతుంటా ము..ఎప్పుడైనా ఇంట్లో సెల్ ఫోన్ మర్చిపోయి..బయటికి వెళితే అది తమ చేతికి వచ్చేంత వరకు ఒకటే టెన్షన్.ఏమైనా ముఖ్యమైన ఫోన్లు మిస్ అవు తున్నామోనని లోలోపల ఆందోళన.ఏ విషయంపై శ్రద్ధ ఉండదు..ఆ సెల్ ఫో ను పని చేయాలంటే ఒక టవర్ ఉండాలి.నివాస ప్రాంతాలలో ఓ టవర్ ఉంటే దాని నుంచి విడుదలయ్యే ఐఫర్ సీక్వెన్సి కారణంగా శరీరములోని కీలకమైన గుండె..మెదడు..రెండు భాగాలు కొంత మెరుగు దెబ్బతింటాయి.చేతిలో సెల్ ఫోన్ ఉంది కదా..అనే గంటలు..గంటలు తరబడి మాట్లాడుతుంటాము.దాని వలన రేడియేషన్ ప్రభావము మన ఆరోగ్యంపై ఎంత దారుణంగా ఉంటుందో అర్థం కాదు.ఎత్తయిన భవనాలు ఉంటే చాలు..డబ్బుకు..డబ్బు,సిగ్నల్ కు.. సిగ్నల్.. అని సంబరపడిపోకండి..డబ్బుతో పాటు జబ్బు కూడా ఉచితంగా వస్తుంది.పట్టణాలతో పాటు గ్రామీణ ప్రాంతాలలోని మరి ఎత్తైన భవనాలపై.. జనావాసాల మధ్య ఆయా టెలికం ఆపరేటర్లు సెల్ టవర్ ఏర్పాటు చేసుకు నేందుకు వెతుకుతుంటారు.అద్దె వస్తుందని..అత్యాశకు పోతుంటారు కొంద రు.దీంతో..మీతో పాటు అది చుట్టుపక్కల అరకిలో మీటర్ల పరిధిలో నివసిం చే వారిపై కూడా రేడియేషన్ ప్రభావం చూపుతుందని వైద్య నిపుణులు హె చ్చరిస్తున్నారు.జనావాసాల మధ్య ఆయా టెలికామ్ ఆపరేటర్లు ఏర్పాటు చే స్తున్న సెల్ టవర్లు రేడియేషన్ ను వెదజల్లడంతో ప్రజా ఆరోగ్యానికి ముప్పు వాటిల్లే పరిస్థితులు దాపురిస్తున్నాయి.వీటిని వాసాల మధ్య ఏర్పాటు చేయ డంతో పరిసర ప్రాంతాలలోని ప్రజలు చర్మ..క్యాన్స ర్..గుండె మెదడుకు..సం బంధించిన దీర్ఘకాలిక రోగాల బారిన పడుతున్నారు.అదే విధంగా చిన్న పిల్ల లు వృద్ధులు మహిళలపై ఈ రేడియేషన్ ప్రభావం తీవ్రంగా ఉంటుంది.పురు షులు.. పిల్లలు..కార్యాలయాలకు..పాఠశాలలకు వెళ్తుంటారు కాబట్టి వారిపై ఈ రేడియేషన్ ధార్మిక కిరణాల ప్రభావము వలన మహిళలతో పోలిస్తే..కాస్త తక్కువే..తలనొప్పి..వినికిడి లోపం..కండరాళ్ల నొప్పి..నిద్రలేమి..మానసిక ఒ త్తిడి..నిస్స త్వ నాడి సంబంధ వ్యాధులు గుండెపోటు..జ్ఞాపకశక్తి తగ్గిపోవడం ఏకాగ్రత లోపించడం.అన్ని నిశ్శబ్దంగా కబళిస్తాయి.మగవారిలో సంతాన సా ఫల్యతపై దుష్ప్రభావం చూపుతుంది.మహిళల్లో గరస్రావాలు..రోగ నిరోధ క శక్తి తగ్గడం వంటివి అన్నింటికీ ఈరేడియేషన్ కారణమని వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు.ఈ సమస్యలపై ప్రభుత్వాలు





# వ్యవసాయ శాస్త్ర రంగంలో రాణిస్తున్న డాక్టర్ హిమ బిందు

కామేపల్లి, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త:

లక్ష ్యం పట్ల చిత్తశుద్ధి, నిరంతర కృషి తోడైతే గ్రామీణ నేపథ్యం అడ్డంకి కాదని ఖమ్మం జిల్లా కామేపల్లి మండలం సాతాని గూడెం గ్రామానికి చెందిన డాక్టర్ హిమ బిందు నిరూపించారు. వ్యవసాయ పరిశోధన రంగంలో అసాధారణ ప్రతిభ కనబరుస్తూ,రాబోయే తరాలకు స్ఫూర్తిప్రదాతగా నిలుస్తున్నారు.విద్యా ప్రస్థానం అప్రతిహత విజయాలు: హిమ బిందు తన విద్యాభ్యాసం అంతా ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం లోనే పూర్తి చేశారు.బీఎస్సీ పూర్తి చేసిన అనంతరం జెనెటిక్స్,ప్లాంట్ బ్రీడింగ్‌లో ఎమ్మెస్సీ , పీహెచ్‌డీ చేశారు.అత్యున్నత గ్రేడ్: పీహెచ్‌డీలో 9.03 ఓ జిపిఏ సాధించి విశ్వవిద్యాలయ స్థాయిలో అగ్రస్థానంలో నిలిచారు.ర్యాంకులు: పీజీ ప్రవేశ పరీక్షలో స్టేట్ 2వ ర్యాంక్, జాతీయ స్థాయి ఐకార్ నెట్ పరీక్షలో ఈ డబ్ల్యూ ఎస్ కేటగిరీలో 8వ ర్యాంక్ సాధించి తన మేధస్సును చాటుకున్నారు. పరిశోధనలే ఊపిరిగా: కేవలం అకడమిక్ విజయాలకే పరిమితం కాకుండా, వ్యవసాయ రంగంలో విప్లవాత్మక మార్పుల కోసం ఆమె కృషి చేస్తున్నారు.వరి సాగుపై పరిశోధన: ముఖ్యంగా ఉప్పు నీటి సాగును తట్టుకునే వరి వంగడాలపై ఆమె చేసిన పరిశోధనలు జాతీయ స్థాయిలో గుర్తింపు పొందాయి.అనుభవం: ఐకార్ఐఐఆర్ఆర్, ఐకార్ఐఐఓఆర్ వంటి ప్రతిష్టాత్మక సంస్థలలో పరిశోధకురాలిగా సేవలందించారు. పురస్కారాలు : ఆమె ప్రతిభకు గుర్తింపుగా ఖియంగ్ సైంటిస్ట్ అవార్డుఖి, ఖియంగ్ రీసెర్చర్ అవార్డుఖి, ఖిఉత్తమ థీసిస్ అవార్డుఖిలు దక్కాయి.అచంచలమైన లక్ష ్యంహిమ బిందుకి చదువుతో పాటు క్రీడల్లోనూ ప్రవేశం ఉంది.బాడ్మింటన్, లాంగ్ జంప్, రన్నింగ్, వాలీబాల్ వంటి క్రీడల్లో యూనివర్సిటీ స్థాయి పతకాలను గెలుచుకుని, 201516 సంవత్సరానికి గాను వ్యక్తిగత ఓవరాల్ ఛాంపియన్ గా నిలిచారు. శాస్త్రవేత్తగా ఎదగాలనే బలమైన కోరికతో, గతంలో వచ్చిన ప్రభుత్వ సీడ్ ఆఫీసర్ ఉద్యోగాన్ని సైతం వదులుకోవడం ఆమె నిబద్ధతకు నిదర్శనం.వీసీ చేతులమీదుగా డాక్టరేట్ పట్టా: ఈ ఫిబ్రవరి 9వ,తేదీన రాజేంద్రనగర్‌లోని ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం స్నాతకోత్సవంలో వైస్ చాన్సలర్ ఆల్దాస్ జనయ్య, ప్రొఫెసర్ ప్రభు ఎల్. పింగాలి (డైరెక్టర్, టాటా కార్నెల్ ఇన్‌స్టిట్యూట్ ఫర్ అగ్రికల్చర్ అండ్ న్యూట్రిషన్, కార్నెల్ యూనివర్సిటీ, యూఎస్‌ఏ ) చేతుల మీదగా ఆమె తన పీహెచ్‌డీ పట్టాను అందుకున్నారు. గ్రామీణ ప్రాంతం నుండి వచ్చిన ఒక యువతి దేశం గర్వించే స్థాయికి ఎదగడం పట్ల కామేపల్లి మండల వాసులు, రైతులు, అధికారులు, ఉద్యోగులు, ప్రజా ప్రతినిధులు, గ్రామ పెద్దలు, బంధువులు మంగళవారం హర్షం వ్యక్తం చేశారు "వ్యవసాయ రంగంలో శాస్త్రవేత్తగా రైతులకు మేలు చేయడమే నా లక్ష ్యం" అని చెబుతున్న హిమ బిందు, కష్టపడే తత్వం ఉంటే ఆకాశమే హద్దు అని చాటిచెబుతున్నారు.




# కామేపల్లిలో రూ.5 కోట్లతో శ్రీ గురు హరిహర మహా క్షేత్రం నిర్మాణం

### నూతన నిర్మాణ దేవాలయ నమూనా పోస్టర్ల ఆవిష్కరణ

### నిర్మాణ కమిటీ కన్వీనర్ గొట్టుపర్తి శివాజీ

కామేపల్లి, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త:

కామేపల్లి లో శ్రీ గురు హరిహర మహా క్షేత్రం పేరుతో నూతన ఆలయంను నిర్మి స్తున్నట్లు ఆలయ నిర్మాణ కమిటీ అధ్యక్షు లు గొట్టుపర్తి శివాజీ తెలిపారు.మంగళ వారం నూతన నిర్మాణ దేవాలయం కు సంబంధించిన నమూనా పోస్టర్లను ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తులు, గ్రామస్తులు, నిర్మాణ కమిటీ సభ్యులు, వేద పండితుల సమక్షంలో



సాంప్రదాయ బద్ధంగా భక్తిశ్రద్ధలతో ఆవిష్కరించారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో దేవాలయం నిర్మాణం కు సంబంధించిన వివరాలను వారు వెల్ల డించారు.పురాతన కాలంలో నిర్మించిన శివాలయం ను తొలగించి దాని స్థానంలో సుమారు రూ.5 కోట్లతో నూతన దేవాల యాన్ని నిర్మిస్తున్నట్లు తెలిపారు.నిర్మాణ పనులు కొనసాగుతున్నాయని వివరించా రు.ఆలయం నిర్మాణం కు దాతలు,భక్తు లు సహకరించాలని ఆలయ నిర్మాణ కమిటీ ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో కమిటీ అధ్యక్షులు గొట్టుపర్తి శివాజీ తో పాటు మాజీ సర్పంచ్ లు అజ్మీర హరి నాయక్, అజ్మీర రామదా సు నాయక్,కమిటీ సభ్యులు మహంకాళి రామనర్స య్య,చెరుకుపల్లి కృష్ణారాణి అమ్మవారు,దమ్మాలపాటి శివాజీ,కేసగాని నాగయ్య,ఎర్ర తిరుపతిరావు,భూక్య శ్రీను నాయక్,కోటగిరి రాము, బండి శ్రీను, మో సం కృష్ణ మూర్తి,అమిరినేని నరసింహారా వు,డా క్టర్ పూజల శివకృష్ణ,దీవెల నరసిం హారావు,కొర్ర రాములు,జి.రవి, ఎన్.హను మంతరావు,కేశగాని శ్రీనివాస్ గౌడ్, నాగే ష్, మనోజ్ కుమా ర్,ఆరుద్ర బ్రహ్మం, వేద పండితులు బుజ్జయ్య,సాయి శివరామ కృష్ణ,గంట సంపత్, గంట సాంబ, సలీం, ఉండాడి రాములు పాల్గొన్నా రు.

# జీళ్లచెరువులో రక్తదాన శిబిరం..

### తుంబూరి దయాకర్ రెడ్డి జన్మదినం పురస్కరించుకునికాంగ్రెస్ యువవిభాగం ఆధ్వర్యంలో నిర్వహణ

కూసుమంచి, ఫిబ్రవరి 10 (ప్రభాతవార్త) :

మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయం ఇన్ చార్జ్ తుంబూరి దయాకర్ రెడ్డి జన్మదినం పురస్కరించుకుని కూసుమంచి మండలంలోని జీళ్లచెరువు గ్రామంలో యువత స్థానికి స్టార్ గార్డెన్స్ నందు రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. ఈ రక్తదానం శిబిరం తలసేమియా అండ్ సికెల్ సెల్ సొసైటీ బాధ్యులు గోపె వెంకటసింహాద్రి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా సింహాద్రి మాట్లాడుతూ తలసేమియా వ్యాధితో బాధపడుతున్న చిన్నారుల సౌకర్యార్థం శిబిరంలో సేకరించిన రక్తాన్ని అందజేయడం జరుగుతుందని తెలిపారు. తుంబూరి దయాకర్ రెడ్డి అంటే తమకు అమితమైన అభిమానం అని, ఆయనపై అభిమానం ఇలా పదిమందికి సహాయపడేలా ఉండాలనే ఉద్దేశంతో గ్రామంలోని యువత, కాంగ్రెస్ నాయకుల ఆధ్వర్యంలో ఈ శిబిరాన్ని నిర్వహించడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా 30యూనిట్ల రక్తాన్ని సేకరించినట్లు, 40కేజీల భారీ కేక్ కట్ చేసి సంబురాలు జరుపుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి మండలకాంగ్రెస్ మైనార్టీ నాయకులు ఎండీ ఖలీం, సర్పంచ్ ఐతగాని వెంకటరమణ, నాగేశ్వరరావు, వేంకటేశ్వర ఆలయకమిటీ చైర్మన్ అంబాల వెంకటలక్ష్మి ్మ నారాయణ, రామాలయం కమిటీ చైర్మన్ ముద్రబోయిన నాగలక్ష్మి ్మసత్యనారాయణ, నేలకొండపల్లి మార్కెట్ కమిటీ డైరెక్టర్ మొక్క ఉపేందర్, ఎనిమిదవ వార్డు సభ్యుడు గోపె రవి, కాంగ్రెస్ గ్రామశాఖ అధ్యక్షుడు కొండ శ్రీనివాసరావు, కాంగ్రెస్ నాయకులు ఎం ఉపేందర్, ఐతగాని రంగయ్య, అంబాల లింగయ్య, గోపి సింహాద్రి, ఐతగాని ప్రభాకర్, గోపి రాంబాబు, గోపి నాగరాజు, ఐతగాని ఉపేందర్, ఐతగాని రమేష్, ఐతగాని వీరరాఘవులు, మొక్క రాము, పొట్టపెంజర పుల్లయ్య, ఐతగాని శ్రీనివాసరావు, కొండ వెంకన్న, కొండ నాగయ్య, బాలబోయిన రమేష్, తదితరులు పాల్గొన్నారు.



# నేడే మున్సి "పోల్"...

- మున్సిపల్ ఎన్నికలకు అన్ని ఏర్పాట్లు పూర్తి...
- పోలింగ్ జరిగే ప్రాంతాల్లో ప్రభుత్వ, ప్రైవేటు సంస్థలకు సెలవు..
- స్వేచ్ఛాయుతంగా ఓటు హక్కు వినియోగించుకోవాలి..
- మొత్తం 106 వార్డులు... 1,85,348 మంది ఓటర్లు
- జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్





**కొత్తగూడెం, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో బుధవారం నిర్వహించనున్న మున్సిపల్ ఎన్నికలను స్వేచ్ఛాయుతంగా, ప్రశాంతంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా వ్యాప్తంగా మొత్తం 106 వార్డులు ఉండగా, 1,85,348 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నట్లు తెలిపారు. ఇందులో కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో 60 వార్డులు - 1,34,775 మంది ఓటర్లు, అశ్వారావుపేట మున్సిపాలిటీ పరిధిలో 22 వార్డులు - 16,850 మంది ఓటర్లు, ఇల్లందు మున్సిపాలిటీ పరిధిలో 24 వార్డులు - 33,723 మంది ఓటర్లు ఉన్నట్లు జిల్లా కలెక్టర్ వివరించారు. పోలింగ్ నిర్వహణ కోసం జిల్లాలో మొత్తం 90 పోలింగ్ లొకేషన్లలో 288 పోలింగ్ స్టేషన్లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. వీటిలో 49 సున్నితమైన పోలింగ్ స్టేషన్లను గుర్తించి ప్రత్యేక భద్రతా చర్యలు చేపట్టామని, హైపర్ సెన్సిటివ్ పోలింగ్ స్టేషన్లు లేవని చెప్పారు. అయితే, ఇల్లందు మున్సిపాలిటీ పరిధిలోని 4 క్రిటికల్ పోలింగ్ స్టేషన్లపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అన్ని పోలింగ్ కేంద్రాల్లో తాగునీరు, విద్యుత్, మరుగుదొడ్లు, ర్యాంపులు వంటి కనీస మౌలిక సదుపాయాలు కల్పించినట్లు పేర్కొన్నారు. పోలింగ్ నిర్వహణకు అవసరమైన సిబ్బంది నియామక ప్రక్రియ పూర్తయ్యిందని తెలిపారు. జిల్లాలో మొత్తం 345 మంది ప్రిసైడింగ్ అధికారులు, 1,036 మంది ఇతర పోలింగ్ అధికారులు (రిజర్వ్‌తో కలిపి) నియమించామని చెప్పారు. అదేవిధంగా 48 మంది రిటర్నింగ్ అధికారులు, 48 మంది అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులు నియమించామని, కౌంటింగ్ సిబ్బందిని ముందుగానే గుర్తించి అవసరమైన శిక్షణ అందించినట్లు వెల్లడించారు. కౌంటింగ్ నిర్వహణ కోసం జిల్లాలో మూడు కౌంటింగ్ కేంద్రాలను గుర్తించి నోటిఫై చేసినట్లు తెలిపారు. కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్‌కు అనుబోస్ ఇంజినీరింగ్ కళాశాల, ఇల్లందు మున్సిపాలిటీకి సింగరేణి కమ్యూనిటీ హాల్ (24 ఏరియా), అశ్వారావుపేట మున్సిపాలిటీకి వ్యవసాయ కళాశాల, అశ్వారావుపేటలో కౌంటింగ్ కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఆయా ప్రాంగణాల్లో డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్ కేంద్రాలు కూడా సిద్ధం చేసినట్లు పేర్కొన్నారు. బ్యాలట్ బాక్సులు, బ్యాలట్ పేపర్లు సహా ఎన్నికల సామాగ్రి డిస్ట్రిబ్యూషన్ పూర్తయ్యిందని తెలిపారు. ఎన్నికల ప్రక్రియపై పర్యవేక్షణ కోసం ఎంచుకున్న పోలింగ్ స్టేషన్లలో వెబ్‌కాస్టింగ్ సౌకర్యం ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. ఎన్నికల సమయంలో శాంతిభద్రతల పరిరక్షణకు పటిష్ట చర్యలు తీసుకున్నామని తెలిపారు. జిల్లాలో మొత్తం 31 జోనల్ అధికారులు, 8 ఫ్లయింగ్ స్క్వాడ్లు, 10 స్టాటిక్ సర్వైలెన్స్ టీమ్స్ (ఎస్ఎస్‌టీలు) ఏర్పాటు చేసి నిరంతర నిఘా కొనసాగిస్తున్నామని చెప్పారు. సెక్షన్ 163 బీఎన్ఎస్ఎస్ నిబంధనలు అమలులో ఉన్నాయని, ఎవరైనా నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. బుధవారం పోలింగ్ జరిగే మున్సిపాలిటీ ప్రాంతాల పరిధిలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, ప్రైవేటు సంస్థలు, పరిశ్రమలు, వాణిజ్య సంస్థలకు సెలవు ప్రకటిస్తున్నట్లు జిల్లా ఎన్నికల అధికారి తెలిపారు. ఈ అవకాశాన్ని వినియోగించుకొని ప్రతి అర్హత కలిగిన ఓటరు ఉదయం 7 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు తప్పనిసరిగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని, ప్రజాస్వామ్య వ్యవస్థను బలోపేతం చేయడంలో భాగస్వాములవ్వాలని ఆయన కోరారు. ఎన్నికల నిర్వహణలో ప్రజలు, రాజకీయ పార్టీలు, అభ్యర్థులు, అధికార యంత్రాంగం సమన్వయంతో సహకరించి మున్సిపల్ ఎన్నికలను శాంతియుతంగా, విజయవంతంగా నిర్వహించేందుకు తోడ్పడాలని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ విజ్ఞప్తి చేశారు.



# నేడు ఓటర్ అన్న తీర్పు...

- సత్తుపల్లిలో 84, కల్లూరు 72 మందిపోటి...
- సత్తుపల్లిలో 28,830 మంది,. కల్లూరులో 18,886 మంది తీర్పు ఇవ్వనున్నారు...



**సత్తుపల్లి ఫిబ్రవరి 10 ప్రభాతవార్త :** నియోజకవర్గంలో సత్తుపల్లి కల్లూరు మున్సిపాలిటీ ఎన్నికలకు ప్రధాన రాజకీయ పార్టీలకు చెందిన అభ్యర్థులు గెలుపు కోసం గత వారం రోజుల నుంచి తీవ్రంగా ప్రచారం చేసి నా అభ్యర్థులను బుధవారం పై రెండు మున్సిపాలిటీలోని ఓటర్లు తీర్పు ఇవ్వనున్నారు. సత్తుపల్లిలో కాంగ్రెస్, బిఆర్ఎస్ ,బిజెపి , పార్టీలు బరపరిచిన కౌన్సిలర్ అభ్యర్థులు గా84 మంది రంగంలో ఉండగా, కల్లూరులో కాంగ్రెస్, బిఆర్ఎస్, బిజెపి, పార్టీల బల పర్చిన కౌన్సిలర్ అభ్యర్థులు 72 మంది రంగంలో ఉన్నారు. సత్తుపల్లిలో వివిధ పార్టీలకు చెందిన 84 మంది అభ్యర్థులకి ,28,830 మంది ఓటర్లు, కల్లూరులో వివిధ పార్టీలకు చెందిన 72 మంది అభ్యర్థులకు, 18,866 మంది ఓటర్లునేడుతీర్పుఇవ్వనున్నారు.వార్డులు వారీగా ఓటర్లు....సత్తుపల్లి మున్సిపాలిటీలో 23 వార్డులు ఉండగా, 28,830 ఓటర్లకు గాను మహిళా ఓటర్లు 15,195 మంది కాగా, పురుష వాటర్ లో 13,620 మంది, ఇతరులలో 15 మంది ఉన్నారు. వార్డులు వారీగా ఓటర్లు... ఒకటో వార్డు 1131 మంది, రెండో వార్డు 1383 మంది, మూడో వార్డు 1286 మంది, నాలుగో వార్డ్ 1193 మంది, ఐదో వార్డు 1167 మంది, ఆరో వార్డు 1026 మంది, ఏడవ వార్డు 1250 మంది, ఎనిమిదవ వార్డు 1119 మంది, తొమ్మిదో వార్డు 1274 మంది, పదో వార్డు 1197 మంది, 11వ వార్డు 1028 మంది, 12వ వార్డు 1463 మంది, 13వ వార్డు 2387 మంది, 14వ వార్డు 1524 మంది, 15వ వార్డు 1352 మంది, 16వ వార్డు 12 21 మంది, 17వ వార్డు 12 88 మంది, 18 వ వార్డు 1125 మంది, 19వ వార్డు 1177 మంది, 20వ వార్డు 1006 మంది, 21వ వార్డు 1140 మంది, 22వ వార్డు 9 29 మంది, 23వ వార్డు 11 64 మంది చొప్పున ఓటర్లు ఉన్నారు. ఇందులో అతిపెద్ద వార్డు 13వ వార్డులో 2387 ఓటర్లు ఉండగా, అతి స్వల్పవార్డు 22, లో 929 మంది ఓటర్లు ఉన్నారు.కల్లూరులో వార్డుల ఓటర్లు....కల్లూరు మున్సిపాలిటీలో 20 వార్డులు గాను 18,866 ఓటర్లు ఉండగా, ఇందులో మహిళా ఓటర్లు 9,785 మంది కాగా, పురుష ఓటర్లు 9,081 మంది ఉన్నారు. వార్డులు వారీగా, ఒకటో వార్డులో 924 మంది, రెండో వార్డులో 982 మంది, మూడో వార్డులో 916 మంది, నాలుగో వార్డ్ లో 997 మంది, ఐదో వార్డులో 955 మంది, ఆరో వార్డులో 1030 మంది, ఏడో వార్డులో 913 మంది, ఎనిమిదో వార్డులో 953 మంది, 9వ వార్డులో 929 మంది, పదో వార్డులో 933 మంది, 11వ వార్డులో 923 మంది, 12వ వార్డులో 823 మంది, 13వ వార్డులో 850 మంది, 14 వ వార్డులో 906 మంది, 15వ వార్డులో 944 మంది, 16వ వార్డులో 1087 మంది, 17వ వార్డులో 999 మంది, 18 వ వార్డులో 996 మంది, 19వ వార్డులో 1098 మంది, 20వ వార్డులో 708 మంది చొప్పున ఉన్నారు. వార్డులలో అతిపెద్ద వార్డు 19వ కాగా ఇందులో 1098 మంది ఓటర్లు ఉండగా, అతి చిన్నవార్డు 20వ వార్డు ఇందులో 708 మంది ఓటర్లు ఉన్నారు. వీరంతా పైన తెలిపిన రెండు మున్సిపాలిటీలోని 43 వార్డుల కౌన్సిలర్ అభ్యర్థులకు బుధవారంతీర్పుఇవ్వనున్నారు.




## ఫెడరేషన్ కప్ రెజ్లింగ్ పోటీలకు వెంకటప్రసాద్ ఎన్నిక

**కొత్తగూడెం టౌన్, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త:**



ఈనెల 12వ తేదీ నుండి 14వ తేదీ వరకు ఉత్తరప్రదేశ్ లోని ఘజియాబాద్ లో జరిగే ఫెడరేషన కప్ రెజ్లింగ్ ఛాంపియన్షిప్ పోటీలకు జిల్లాకు చెందిన సీనియర్ రెజ్లింగ్ క్రీడాకారుడు ఏ.వెంకటప్రసాద్ ఎంపికయ్యారు. గత సంవత్సరం డిసెంబర్ నెల 12 తేదీ నుండి 14వ తేదీ వరకు గుజరాత్ లో జరిగిన జాతీయ సీనియర్ రెజ్లింగ్ ఛాంపియన్షిప్ పోటీల్లో 92 కేజీల విభాగంలో అంతర్జాతీయ స్థాయి క్రీడాకారులతో తలపడి అత్యంత ప్రతిభ కనబరచడం ద్వారా ఫెడరేషన్ కప్ రెజ్లింగ్ పోటీలకు ఎంపికయ్యారుజిల్లా రెజ్లింగ్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి మరియు శిక్షకులు. పి కాశీ హుస్సేన్ వద్ద శిక్షణ పొందుతున్న వెంకట ప్రసాద్ గతంలో కూడా అనేక రాష్ట్ర జాతీయస్థాయి రెజ్లింగ్ ఛాంపియన్షిప్ పోటీలలో అనేక బహుమతులు పతకాలు గెలుపొందారు. ఈ సందర్భంగాఇటీవల జనవరి 26వ తేదీన రెజ్లింగ్ ఉత్తమ క్రీడాకారుడిగా జిల్లా కలెక్టర్ జితేశ్ వి పాటిల్ చేతులమీదుగా అవార్డును సైతం అందుకోవడం జరిగింది. ఫెడరేషన్ కప్ రెజ్లింగ్ పోటీలకు ఎంపికైన వెంకటప్రసాద్ ను జిల్లా కలెక్టర్, జిల్లా క్రీడా అధికారి ఎం పరంధామ రెడ్డి, జిల్లా స్కూల్ గేమ్స్ కార్యదర్శి వి నరేష్ ,జిల్లా రెజ్లింగ్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు నాగ సీతారాములు, ప్రధాన కార్యదర్శి పి. కాశీ హుస్సేన్, ఉపాధ్యక్షులు ఐ.ఆదినారాయణ, పలు క్రీడా సంఘాల ప్రతినిధులు కోచ్ లు సీనియర్ క్రీడాకారులు హర్షం వ్యక్తం చేశారు.

## సీఎం కప్ అథ్లెటిక్స్‌లో నైపుణ్యం ప్రదర్శించిన క్రీడాకారుడు రవీందర్

- డిస్కస్ త్రో,జావెలిన్ త్రో ఈవెంట్స్‌లో ద్వితీయ స్థానం కైవసం
- రాష్ట్రస్థాయి క్రీడా పోటీలకు ఎంపికైన క్రీడాకారుడు

**అన్నపురెడ్డిపల్లి,ఫిబ్రవరి 10,ప్రభాతవార్త:** సీఎం కప్ జిల్లా స్థాయి యువజన క్రీడల్లో క్రీడాకారుడు రవీందర్. క్రీడానైపుణ్యంను ప్రదర్శించి.ద్వితీయ స్థానంలో నిలిచాడు.పాల్వంచ శ్రీనివాస కాలనీలోని మినీ స్టేడియంలో గురువారం జరిగిన క్రీడల్లో... అన్నపురెడ్డిపల్లి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ సెకండరీ స్కూల్లో పదవ తరగతి విద్యను అభ్యసిస్తున్న రవీందర్.డిస్కస్ త్రో,జావెలిన్ త్రో అథ్లెటిక్స్ అండర్ 16 విభాగంలో జిల్లా స్థాయిలో ద్వితీయ స్థానంను కైవసం చేసుకుని.సీఎం(చీఫ్ మినిస్టర్)కప్ రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యాడు. క్రీడాకారుడు రవీందర్ ను ఫిజికల్ డైరెక్టర్లు సున్నం కృష్ణ, లకావత్ జయరాం, క్రీడాకారులు తదితరులు అభినందించారు.





# నేటి పోలింగ్‌కు ఏర్పాట్లు పూర్తి

## - ప్రతి బూత్ వద్ద కట్టుదిట్టమైన భద్రత

మధిర ఫిబ్రవరి 10 ప్రభాతవార్త:



మున్సిపల్ ఎన్నికల ప్రక్రియలో భాగంగా బుధవారం జరగనున్న పోలింగ్కు కట్టుదిట్టమైన చర్యలు చేపట్టినట్లు ఎన్నికల ప్రత్యేక అధికారి మధుసూదన్, రమాదేవి మధిర తాసిల్దార్ రాళ్లబండి రాంబాబు కమిషనర్ అరిగెల సంపత్ కుమార్ తెలిపారు. మండల పరిధిలోని కాజీపురం ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల లో ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ సెంటర్లో మంగళవారం ఉదయం పోలింగ్ సిబ్బందికి బ్యాలెట్ బాక్స్ లను ఇతర పోలింగ్ మెటీరియల్ లను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మధిర మున్సిపాలిటీ పరిధిలో 22 వార్డులకు పోలింగ్ నిర్వహించడం జరుగుతుందన్నారు. 22 వార్డులకు గాను 44 పోలింగ్ బూతులను ఏర్పాటు చేసినట్లు తెలిపారు వీటిలో 14 సమస్యాత్మకమైనవిగా గుర్తించడం జరిగిందని తెలిపారు. మున్సిపాలిటీని ఐదు జోనులుగా తొమ్మిది




రూట్లుగా విభజించి ప్రత్యేక అధికారులను నియమించి పర్యవేక్షి స్తున్నట్లు తెలిపారు. పోలింగ్ సెంటర్ల వద్ద 144 సెక్షన్ గురించి కట్టుదిట్టమైన భద్రతను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. పోలింగ్ స్టేషన్ల లో అవసరమైన అన్ని మోలిక ఏర్పాట్లు చేయడం జరిగిందని పేర్కొన్నారు. పోలింగ్ బుధవారం ఉదయం 7 గంటలకు ప్రారంభమై సాయంత్రం ఐదు గంటలకు ముగుస్తుందని తెలిపారు. అభ్యర్థులకు సంబంధించిన ఏజెంట్లు పోలింగ్ ప్రక్రియ ప్రారంభానికి ముందే బూతుల వద్దకు చేరుకోవాలని కోరారు. తప్పనిసరిగా ఇరువురు ఏజెంట్లు ఉండాలని ఒకరు స్థానిక వార్డుకు సంబంధించిన వారే ఉండాలని, ఒకరిని మాత్రమే పోలింగ్ స్టేషన్లో అనుమతించడం జరుగుతుందని అధికారులు వెల్లడించారు.

## - 200 మంది పోలీసులతో బందోబస్తు

బుధవారం జరగనున్న మున్సిపల్ ఎన్నికల పోలింగ్ కు సంబంధించి 200 మంది సిబ్బందితో బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు వైరా ఏసిపి సాదుల సారంగపాణి తెలిపారు. నలుగురు సిఐలు 8 మంది ఎస్ఐలు ఇతర సిబ్బంది వీరిలో ఉన్నట్లు ఆయన తెలిపారు. ప్రశాంత వాతావరణంలో ప్రతి ఒక్క ఓటరు తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని ఏసిపి కోరారు.




# డిప్యూటీ సీఎంకు మృత్యుంజయ స్వామి కళ్యాణ ఆహ్వానం

మధిర ఫిబ్రవరి 10 ప్రభాతవార్త :



మధిర పట్టణంలో వేంచేసి ఉన్న శ్రీ మహిమాన్విత మృత్యుంజయ స్వామి ఆలయంలో ఈనెల 15న మహాశివరాత్రి పర్వదినం నాడు నిర్వహించనున్న స్వామి అమ్మ వార్ల కళ్యాణోత్సవానికి సంబంధించిన ఆహ్వాన పత్రికను డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్కకు మంగళవారం ఆలయ ఈవో జగన్మోహన్రావు అర్చకులు రాయప్రోలు సత్యనారాయణ శర్మ ఫణి కుమార్ లు అందజేశారు. మధిరలోని డిప్యూటీ సీఎం క్యాంపు కార్యాలయం ప్రజా భవన్లో ఆయనను కలిసి వేద ఆశీర్వాదం అందజేసి ఆహ్వాన పత్రికను ఇచ్చారు. ఈ సందర్భంగా మహాశివరాత్రి వేడుకలకు సంబంధించి ఏర్పాట్లపై డిప్యూటీ సీఎం ఈవోను అడిగి తెలుసుకున్నారు.

# సంక్షేమ పథకాలపై కళాజాత...

**బోనకల్, ప్రభాతవార్త :** మండలంలోని కలకోట గ్రామంలో ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలు, పారిశుద్ధం తదితర అంశాలపై మంగళవారం కళాజాత నిర్వహించారు. తెలంగాణ సంస్కృతి సారథి పమ్మి. రవి ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఈ కళాజాత నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆటపాటలతో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ప్రభుత్వ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలు సక్రమంగా వినియోగించుకోవాలని, గ్రామాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు ఈ కార్యక్రమంలో కళాకారులు గోవిందు గురవయ్య కుమారి



బొమ్మెర ముత్యం తదితరులు పాల్గొన్నారు.

# నోటితో బరువెక్కిన ఓటు

## - అభివృద్ధి మాట పట్టని ఓటర్లు
## - ఓటేయాలంటే నోటు కంపల్సరీ
## - మినిమం 2వేలు మాక్సిమం 5 వేలు
## - సీటును బట్టి పెరిగిన ఓటర్ విలువ
## - మధిరలో అంతా బహిరంగమే

మధిర ప్రభాతవార్త:

మున్సిపల్ ఎన్నికల ప్రక్రియ తొలిదశకు చేరుకుంది. సోమవారం వరకు అధికార ప్రతిపక్ష పార్టీలు తాము చేసిన అభివృద్ధిని చేయబోయే అభివృద్ధిని చెప్పుకుంటూ నే విమర్శలు ప్రతి విమర్శలకు వేదికలుగా ప్రచారస్త్రాలను వాగ్బాణాలుగా ప్రజలకు వివరించారు. ఇదంతా నాణెంలో ఒక కోణం మాత్రమే. ప్రజా ప్రతినిధిగా గెలవాలంటే ప్రజలకు హామీలు ఇవ్వడం వారికి చేదోడు వాదోడుగా ఉంటామని సమస్యలను పరిష్కరిస్తామని ఈ ప్రాంత అభివృద్ధికి కృషి చేస్తామని ఓ భరోసాను కల్పించాలి ఇది ఒక అంకం. తొలి అంకానికి అధికార పార్టీ ప్రభుత్వ హోదాను తన బలంగా చూపుతూ ప్రజల్లో భవిష్యత్తు మధిర అభివృద్ధిని ప్రస్తుతం మంజూరు చేసిన నిధుల అభివృద్ధి పథకాలను ప్రజలకు వివరిస్తూ మధిర రూపురేఖలు 50 ఏళ్ల భవిష్యత్తు తరాలకు మధిరలో నివసిస్తే చాలు అన్ని వసతులు ఉన్నాయన్న భావాలను కలిగించేలా ఊహల ఆశల పల్లకి ని ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్సీ తో దృశ్య శ్రవణ చిత్రాలను ప్రజల ముందు ఉంచడం జరిగింది. అలాగే గత పదేళ్ల కాలంలో ఆనాడు అధికారంలో ఉన్న టిఆర్ఎస్ పార్టీ చేసింది శూన్యం అంటూ ప్రచారం చేశారు. ఇదే క్రమంలో రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వాటి ఫలాలను మధిరకు ఏ విధంగా అందిస్తున్నాం అన్న విషయాన్ని ప్రచారాల్లో క్రోడీకరించి కార్నర్ మీటింగ్లలో అశేష జనవాహిని కి చెప్పడం అధికార పార్టీకి కలిసి వచ్చిన అంశం. అలాగే ప్రతిపక్ష బీఆర్ ఎస్ పార్టీ కూడా తగ్గేదేలే అన్న రీతిలో గత పదేళ్ల కాలంలో తాము చేసిన అభివృద్ధి పనులు సంక్షేమ పథకాలను వివరిస్తూ మధిర మున్సిపాలిటీ అభివృద్ధికి తాము చేసిన కార్యక్రమాలను ప్రచారస్త్రానికి మార్చారని చెప్పవచ్చు. అలాగే అధికారంలోకి వచ్చిన తర్వాత కాంగ్రెస్ ప్రభుత్వం రెండేళ్ల కాలంలో మధిరకు చేసిన ప్రగతి ఏమిటి అనేది చెబుతూనే ఆరు గ్యారెంటీల పథకాలను అమలు విషయంలో అధికార పార్టీని నిలదీయాలని పిలుపునివ్వడం భవిష్యత్తు మధిర అభివృద్ధిపై చేస్తున్న ప్రచారాలపై విమర్శలు గుర్తించడం వారం రోజులపాటు హోరాహోరీగా సాగాయి. ఇప్పటివరకు ప్రచార పర్వానికి తెరపడింది. ఇక్కడి నుండి అభ్యర్థుల భవితవ్యాన్ని నిర్దేశించే కార్యచరణలో భాగంగా చివరిసారి ఓటర్ని ప్రసన్నం చేసుకునేందుకు నాయకులతో పాటు ప్రజాప్రతినిధులు పోటీలో ఉన్న అభ్యర్థి చేతులెత్తి దండం పెడుతూ కనికరించమంటూ కోరుకోవడం కొనసాగుతోంది. ఈ అంకంలో ఓటర్ అన్న రాజుగా మారి పోయాడు. అధికారం లేదు అభివృద్ధి నాకు అవసరం లేదు సంక్షేమ ఫలాలు ప్రభుత్వం ఇవ్వాల్సిందే ఇంతకు నా మాట ఏంటి అంటూ స్థాయిని మరిచి చేతులు చాపడం పరిపాటయింది నేను ఓటెయ్యాలంటే నోటి ఇవ్వాల్సిందే ఇది శాసనం అనే రీతిలో వ్యవస్థను దిగజార్చిన ప్రజా పాలకులకు ఓటర్లను ప్రసన్నం చేసుకోవడం కత్తి మీద సాముగా మారింది. మధిర మున్సిపాలిటీలో 22 వార్డుల్లో అభ్యర్థుల గెలుపోవటములకు సంబంధించి అధికార ప్రతిపక్ష పార్టీలతో పాటు మిత్రపక్షాలు బిజెపి జనసేన పార్టీలు తమ అభ్యర్థులను బరిలో నిలిపాయి. అభ్యర్థులకు గుణగణాలు వ్యక్తిత్వం ప్రజాసేవ నాయకత్వ లక్షణాలు అధికార పార్టీలో హోదా ఏవి అర్హతలుగా కనిపించని పరిస్థితి. ఓటును నోటుతో కొనుక్కోవాల్సిన పరిస్థితి కి రాజకీయాల్లోకి వచ్చిన బడాబాబులు ఒకనాడు వేసిన చిల్లరకాసుల ప్రలోభాల పరంపర ఈనాడు తప్పనిసరిగా నోటు ఇవ్వాల్సిందే ఓటు అడగాల్సిందే అన్నస్థితికి ఎన్నికల పండుగ లో ఓటున్న ఓటర్ని రాజును చేసింది. ఒకప్పుడు పేదలు బడుగు బలహీన వర్గాలు మాత్రమే ఓటు కోసం ఏదో ఆశిస్తున్నారని ప్రచారాలు జరిగేవి కానీ ప్రస్తుతం మారిన గ్లోబలజేషన్ పరిస్థితులు కోట్లు ఉన్న ఓటరు నాలుగు అంతస్తుల మేడ ఉన్న బడా బాబు కూడా మా డబ్బులు ఏవి అంటూ రాజకీయ పార్టీల నాయకులను అడిగిమరీ తీసుకుంటుండడం పరిపాటిగా మారింది. రాష్ట్ర ప్రభుత్వాలు సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామన్న మాటలు పేదోళ్లు పెద్దోళ్ళు ఎందరున్నారు అనేది స్పష్టం చేయకపోయినా ఎన్నికల అప్పుడు మాత్రం అందరూ చేతులు చాచడం అందరూ అడుక్కునేవారే (పేదలే) అనేది స్పష్టమైనది. బరువెక్కిన ఓటుమధిర మున్సిపాలిటీ జరుగుతున్న ఎన్నికల్లో అధికార పార్టీ ప్రతిపక్ష పార్టీ లు పోటాపోటీ గా ప్రచారాలు నిర్వహించాయి. ఓటుకు నోటు ను తప్పనిసరి చేసిన పరిస్థితుల్లో ప్రస్తుతం కనిష్టంగా 2వేలు గరిష్టంగా 5 వేల రూపాయలు ఓటుకు బరువు తూగుతుండడం చర్చనీ అంశంగా మారింది. వివిధ ప్రాంతాల్లో ఉన్న ఓటర్లను పోలింగ్ బూత్ కు రప్పించేందుకు అభ్యర్థులు అదనపు భారాన్ని కూడా మోయాల్సి రావడం నోటుబరువుకు అదనం. సాధారణంగా 12 నుండి 13 వందల వరకు ఒక్కోవార్డులో ఓటర్లు ఉన్న నేపథ్యంలో హీనపక్షంగా కనీసం 10 లక్షలైనా పంచలేని అభ్యర్థి ఓటమిని పరోక్షంగా అంగీకరించాల్సిందే అన్న సంకేతాలు చెప్పకనే చెప్పడం గమనించాల్సిన విషయం. ఓటుకు నోటు ఇస్తే తప్ప బరిలో నిలిచే అర్హత లేదనేది నిర్వివాదంశం. హోరాహోరీగా ఉన్న వార్డుల్లో ఒక్కో ఓటుకు ఐదు నుండి 8వేలు పలుకుతుండడం పరిస్థితికి అద్దం పడుతుంది. ఈనెల 11న బుధవారం పోలింగ్ జరగనున్న నేపథ్యంలో ఇప్పటికే ఓటర్కు నోటును చేరవేయడం చక చక జరిగిపోయాయి. మరికొన్ని ప్రాంతాల్లో జరుగుతున్నాయి..

## - వీడని ఉత్కంఠ గెలుపుపై లేని ధీమా

ఎన్నికలు జరుగుతున్నాయి అంటే అవును అనడమే తప్ప గెలిచిన వారితో నాకేం ప్రయోజనం మాకేం అవసరం అన్న రీతిలో సమాజం ఆలోచిస్తుంది. ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధంగా జరుగుతున్న ఈ అంకం ప్రజాస్వామ్యంలో భాగమే కావడం బాధాకరం. ఎన్నికల బరిలో నిలిచిన అభ్యర్థులు ఓటర్ని ప్రసన్న చేసుకోవడానికి నోటును పంచినప్పటికీ ఓటర్ తనకు అనుకూలంగా ఓటు వేస్తాడా లేదా అన్న ఆందోళన పార్టీల నాయకుల్లో నెలకొంది. కేవలం అభ్యర్థుల భవితవ్యాన్ని నిర్దేశించేది చివరి క్షణంలో ఓటరు వేసే స్వస్తిక్ ఏ గుర్తుపై పడుతుందో అనేది ఆయనకు అందిన బరువును బట్టి మాత్రమే నిర్దేశితమవుతుందనేది నిర్వివాదంశం సుస్పష్టం కూడా..సుదీర్ఘ రాజకీయ పోరాటంలో అంది వచ్చే అవకాశాలతో రాజకీయ భవిష్యత్తును ఉజ్వలం చేసుకునేందుకు కొంతమంది ప్రజాక్షేత్రంలో ఓటరును పావుగా చేసే ఆడుకునే ఆట ఈ ఎన్నికలు. సామాన్యుడి వెంటపడే నాయకులు ఎన్నికలై గద్దెనెక్కిన తర్వాత చేతులెత్తి జోడించిన కన్నెత్తి కూడా చూడనీ కనుకరించని పరిస్థితులు చూస్తున్న జనం నిజంగా స్వార్థంగా వ్యవహరిస్తున్న పాలకులకు ఓటర్ ఓటుకు బరువెయ్యడం తప్పేం కాదు అంటూ మేధావులే అభిప్రాయపడడం పరిస్థితులకు అద్దం పడుతుంది...

# సాగర్ జలాల విడుదల కోరుతూ రైతుల రాస్తారోకో

మధిర ఫిబ్రవరి 10 ప్రభాతవార్త :

సాగర్ జలాలను తక్షణమే విడుదల చేసి పంటలను కాపాడాలని కోరుతూ ఆంధ్ర తెలంగాణ సరిహద్దు ప్రాంతాల రైతులు మంగళవారం రాస్తారోకో చేశారు. ఈ సందర్భంగా మోటమర్రి, అల్లినగరం, మడుపల్లి, దేశనేనిపాలెం భూములకు సాగునీరువెంటనే విడుదల చేయాలని రైతులు డిమాండ్ చేశారు. ఈ ధర్నాలో అల్లినగరం రైతులు శాఖమూరి కోటేశ్వరరావు సూర్యదేవర సాంబశివరావు పాటిబండ్ల శ్రీహరి కమతం నరసింహారావు తదితరులు రైతులతో కలిసి ఈ గ్రామాల భూములకు సాగర్ నీరు



అందించాలని భారీ ధర్నా రాస్తారోకో నిర్వహించారు. రైతుల రాస్తారోకోతో భారీ ఎత్తున వాహనాల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. పరిస్థితిని తెలుసుకున్న ఇరిగేషన్ అధికారులు రైతుల వద్దకు వెళ్లి నీటి విడుదలకు సంబంధించి తక్షణమే చర్యలు తీసుకుంటామని హామీ ఇవ్వడంతో రైతులు నిరసనను విరమించారు.

# డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలను పరిశీలించిన కలెక్టర్

**కొత్తగూడెం, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త:**

మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో ఏర్పాటు చేసిన ఎన్నికల డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలను జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ జితేష్ వి. పాటిల్ మంగళవారం పరిశీలించారు. ఇల్లందు మున్సిపాలిటీ పరిధిలోని సింగరేణి పాఠశాల ఆవరణలో, కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని పాల్వంచ అనుబోస్ ఇంజనీరింగ్ కళాశాలలో ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ కేంద్రాల్లో చేపట్టిన ఏర్పాట్లను కలెక్టర్ సమగ్రంగా పరిశీలించారు. ఈ సందర్భంగా, ఎన్నికల సామగ్రి పంపిణీ, స్వీకరణ ప్రక్రియలు సజావుగా, ఎటువంటి ఇబ్బందులు లేకుండా నిర్వహించాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. పోలింగ్ సిబ్బందికి బ్యాలెట్ బాక్సులు, బ్యాలెట్ పేపర్లు తదితర ఎన్నికల సామగ్రి క్రమబద్ధంగా అందేలా చూడాలని ఆదేశించారు. ప్రతి బ్యాలెట్ బండిల్‌పై సీల్, అధికారుల సంతకాలు తప్పనిసరిగా ఉండేలా ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. డిస్ట్రిబ్యూషన్ కేంద్రాల్లో ఏర్పాటు చేసిన కౌంటర్లు, ఎన్నికల సామగ్రి సరఫరా వ్యవస్థ, రిసెప్షన్ రూమ్ కార్యకలాపాలను కలెక్టర్ పరిశీలించారు. అలాగే, సిబ్బందికి తాగునీటి వసతి, వైద్య శిబిరం, అల్పాహారం, భోజన వసతి, షామియానాలు తదితర అన్ని మౌలిక సదుపాయాలు పకడ్బందీగా ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఎలాంటి లోటుపాట్లు లేదా గందరగోళానికి తావులు లేకుండా, చెక్‌లిస్టు ఆధారంగా ఎన్నికల నిర్వహణకు అవసరమైన అన్ని సామగ్రి అందిందా లేదా జాగ్రత్తగా పరిశీలించాలని కలెక్టర్ హెచ్చరించారు. సిబ్బంది నిర్దేశిత పోలింగ్



కేంద్రాలకు సకాలంలో చేరేలా పర్యవేక్షి ంచాల్సిన బాధ్యత అధికారులకు అప్పగించారు. అలాగే, పోలింగ్ సామగ్రి, ముఖ్యంగా బ్యాలెట్ పేపర్లను తరలించే సమయంలో సాయుధ పోలీసు బందోబస్తు తప్పనిసరిగా ఏర్పాటు చేయాలని సూచించారు. ఏవైనా సమస్యలు తలెత్తిన సందర్భంలో వెంటనే కలెక్టర్ దృష్టికి తీసుకురావాలని సూచించారు. ఎన్నికల ప్రక్రియ పూర్తిగా పారదర్శకంగా, ప్రశాంతంగా నిర్వహించడానికి అన్ని సంబంధిత శాఖలు సమన్వయంతో పనిచేయాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ జితేష్ వి. పాటిల్ స్పష్టం చేశారు. ఈ పరిశీలనలో సంబంధిత ఎన్నికల అధికారులు, రెవెన్యూ, పోలీస్ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మీ బ్యాంకు ఖాతా భద్రత కోసమే కెవైసీ...

- ఎవరు అపోహలు... ఆందోళన చెందొద్దు...
- ప్రతి ఖాతాదారుడు కెవైసిని ఎప్పటికప్పుడు అప్‌డేట్ చేసుకోవాలి...
- జిల్లా లీడ్ బ్యాంక్ మేనేజర్ వి.రామిరెడ్డి

**చంద్రుగొండ, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త:**

కెవైసీ – మీ బ్యాంక్ ఖాతాను సురక్షి తంగా ఉంచడంలో తొలి అడుగు" అనే ఇతివృత్తంతో భారతీయ రిజర్వ్ బ్యాంక్ ఫిబ్రవరి 9 నుంచి 13 వరకు ఆర్థిక అక్షరాస్యత వారోత్సవాలు నిర్వహిస్తోంది. జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ఆదేశాల మేరకు చంద్రుగొండ మండలం తిప్పనపల్లి గ్రామ పంచాయతీలో గ్రామ సర్పంచ్ ఆధ్వర్యంలో గ్రామ సభ జరిగింది. ఈ సందర్భంగా జిల్లా లీడ్ బ్యాంక్ మేనేజర్ వి. రామిరెడ్డి మాట్లాడుతూ... ప్రతి ఖాతాదారుడు తన కెవైసీ వివరాలను ఎప్పటికప్పుడు అప్‌డేట్ చేసుకోవాలని సూచించారు. కెవైసీకి అవసరమైన పత్రాలు, వాటిని ఖాతాకు అనుసంధానం చేయడం వల్ల కలిగే ప్రయోజనాలను వివరించారు. ఆధార్, పాన్, బ్యాంక్ ఖాతాల్లో పేరు, చిరునామా, పుట్టిన తేదీ ఒకే విధంగా ఉండేలా చూసుకోవాలని, ఆధార్‌కు మొబైల్ నంబర్ తప్పనిసరిగా లింక్ చేయాలని తెలిపారు. ఒక బ్యాంకులో కెవైసీ అప్‌డేట్ చేస్తే మిగతా బ్యాంకుల ఖాతాలకు కూడా వర్తించే విధంగా సీకేవైసీ విధానం అందుబాటులోకి వచ్చిందన్నారు. ఈ ప్రక్రియలో 14 అంకెల సీకేవైసీ నంబర్ జారీ అవుతుందని, ఆ నంబర్‌ను ఇతర బ్యాంక్ ఖాతాలకు



అనుసంధానం చేస్తే మళ్లీ పత్రాలు సమర్పించే అవసరం ఉండదన్నారు. కస్టమర్ తన రిజిస్టర్డ్ మొబైల్ నుంచి 7799022129 నంబర్‌కు మిస్డ్ కాల్ ఇచ్చి సీకేవైసీ నంబర్ తెలుసుకోవచ్చని చెప్పారు. కెవైసీ పేరుతో ఫోన్ కాల్స్, ఆన్‌లైన్ లింకుల ద్వారా జరుగుతున్న మోసాలపై అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు. ఇతరులకు తమ ఖాతాలను వినియోగించేందుకు ఇవ్వవద్దని, అలా చేస్తే మనీ మ్యూల్‌గా పరిగణించి చట్టపరమైన చర్యలు ఎదుర్కోవాల్సి వస్తుందని తెలిపారు. బ్యాంక్ ఖాతా వివరాలు, ఓటీపీ, ఏటీఎం పిన్, నెట్ బ్యాంకింగ్ పాస్‌వర్డ్ ఎవరితోనూ పంచుకోవద్దన్నారు. తెలియని లింకులను నొక్కకుండా జాగ్రత్తగా ఉండాలని సూచించారు. సైబర్ మోసానికి గురైతే వెంటనే 1930 కు ఫోన్ చేసి ఫిర్యాదు చేయాలన్నారు. కేంద్ర ప్రభుత్వ బీమా పథకాలైన ప్రధాన మంత్రి జీవన్ జ్యోతి బీమా యోజన, ప్రధాన మంత్రి సురక్ష బీమా యోజన తక్కువ ప్రీమియంతో అందుబాటులో ఉన్నాయని, ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ధరావత్ రామారావు, గ్రామ పంచాయతీ కార్యదర్శి శివ నారాయణ, సిఎఫ్ఎల్ సుజాతనగర్ కౌన్సిలర్ పవన్ కుమార్, వివిధ శాఖల సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# వేసవిలో నిరంతర విద్యుత్ అందించడానికి చర్యలు...

- విద్యుత్ అంతరాల కారణాలు, లైన్ల నిర్వహణపై సమీక్ష
- టిజిఎన్పిడిసిఎల్ ఆపరేషన్స్ డైరెక్టర్ టి.మధుసూధన్

**కొత్తగూడెం, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త:**

టిజిఎన్పిడిసిఎల్ ఆపరేషన్స్ డైరెక్టర్ టి.మధుసూధన్, సిఈ రాజు చౌహాన్ లు కలిసి భద్రాద్రి కొత్తగూడెం సర్కిల్ విద్యుత్ శాఖకు సంబంధించిన ఆపరేషన్ ఇంజనీరింగ్, ఎంఆర్టీ, కన్స్ట్రక్షన్, డీపీఈ, అకౌంట్స్ విభాగాలకు అధికారులతో పాల్వంచ లోని కేటీపీఎస్ జెన్కో సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఫర్ ట్రైనింగ్, డెవలప్ మెంట్ ఇనిస్టిట్యూట్ లో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పలు సూచనలు చేసారు. విద్యుత్ అంతరాల కారణాలు, లైన్ల నిర్వహణ, అంతరాయాలను అరికట్టడానికి తీసుకున్న చర్యల పై సమీక్ష చేపట్టారు. విద్యుత్ ప్రమాదాలు వాటి అరికట్టడానికి తీసుకున్న చర్యల పై సమీక్ష చేపట్టారని, విద్యుత్ నియంత్రికల ఫెయిల్యూర్స్, వాటి నెలవారి నిర్వహణ, కాలిపోకుండా తీసుకునే చర్యలు, విద్యుత్ వినియోగదారులకు నాణ్యమైన విద్యుత్ ఇవ్వడానికి ఇంకా పెట్టబోయే నియంత్రికలు, అట్టి చర్యల పై సమీక్ష చేపట్టారు. విద్యుత్ ప్రమాద భరితంగాఉన్నటువంటి విద్యుత్ లైన్లు, ట్రాన్స్ఫార్మర్లు, పోల్స్ ను ముందే గుర్తించి ప్రమాద నివారణలకు తీసుకుంటున్న చర్యల పై సమీక్ష చేపట్టారు. సమ్మర్ ఆక్షన్ ప్లాన్లో భాగంగా, రాబోయే వేసవి కాలంలో విద్యుత్ వినియోగదారులకు మరింత నాణ్యమైన, నిరంతర విద్యుత్ అందించడానికి తీసుకుంటున్న చర్యలు, నూతన 33/11 కేవీ విద్యుత్ సబ్‌స్టేషన్లు, నూతనంగా పెడుతున్న పవర్ ట్రాన్స్ఫార్మర్లు, 33 కేవీ 11 కేవీ లైన్లు, ఇంటర్ లింకింగ్ లైన్లు, నూతనంగా పెడుతున్న డిస్ట్రిబ్యూషన్ ట్రాన్స్ఫార్మర్లు, వాటి ప్రోగ్రెస్ పై సమీక్ష చేపట్టారు. మరియు గ్రామాలలో



ఓవర్ లోడ్ ఉన్న సింగిల్ ఫేజ్ ట్రాన్స్ఫార్మర్లకు అదనపు 25 కేవీఏ ట్రాన్స్ఫార్మర్లను ఏర్పాటు చేయాలని సూచించారు. 6. విద్యుత్ నియంత్రికలకు పిడుగుల వలన జరిగే ఫెయిల్/నష్ట నివారణ లో భాగంగా ఏర్పాటు చేస్తున్న లైటెనింగ్ అరెస్టర్స్, వాటి ప్రోగ్రెస్ పై సమీక్ష చేపట్టారు. విద్యుత్ వినియోగదారులకు నాణ్యత గల సేవల్లో భాగంగా పొలం బాట ప్రజా బాట లాంటి కార్యక్రమాల ద్వారా, విద్యుత్ వినియోగదారులకు అందుబాటులో ఉంటూ వారికి గల ఇబ్బందులు తెలుసుకుంటూ, విద్యుత్ ప్రమాదాలు జరుగకుండా అవగాహన కార్యక్రమాల పై సమీక్ష నిర్వహించి అట్టి కార్యక్రమాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని తెలిపారు. అన్ని కేటగిరీలకు సంబంధించిన విద్యుత్ వినియోగదారులకు ముఖ్యంగా పరిశ్రమలకు నిర్ణీత కాల వ్యవధి లో విద్యుత్ కనెక్షన్లు మంజూరు, వారికి ఇస్తున్న నాణ్యమైన విద్యుత్ సరఫరా పై సమీక్ష నిర్వహించి ప్రత్యేక చర్యలు తీసుకోవాలని కోరారు. రైతులకు సంబంధించి నాణ్యత గల విద్యుత్ అందించడానికి, మరియు అడిగిన వ్నేటనే వాటికి నూతన విద్యుత్ కనెక్షన్లు ఇస్తున్న ప్రక్రియ, తీసుకుంటున్న చర్యలు, చేపడుతున్న కార్యక్రమాలపై సమీక్ష నిర్వహించి రైతులకు పూర్తి స్థాయిలో సేవలు అందించాలని తెలిపారు. అధికారులు కృష్ణ, వెంకటేశ్వర్లు, జీవన్ కుమార్, రంగస్వామి, నందయ్య, వెంకటేశ్వర్లు, శ్రీధర్, పాల్గొన్నారు.




**చుంచుపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్**

# సమ్మె వద్దు... విధులు ముద్దు...

- విధులకు హాజరుకండి లక్ష్య సాధనలో సహకరించండి

**రుద్రంపూర్, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త:**



దేశ వ్యాప్త సమ్మెకు సంబందించి ఈనెల 12వ తేదీన తలపెట్టిన ఒక రోజు జరిగే సమ్మెలో కొత్తగూడెం ఏరియాలో పనిచేస్తున్న సింగరేణి, కాంట్రాక్ట్ ఉద్యోగులు పాల్గొనవద్దని కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఎం. షాలేం రాజు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా జిఎం మాట్లాడుతూ... కొన్ని జాతీయ కార్మిక సంఘాలు వివిధ డిమాండ్లతో ఫిబ్రవరి 12వ తేదీన దేశవ్యాప్త సమ్మె కు పిలుపునిస్తూ, అందులో భాగంగా మన సింగరేణిలో కూడా ఒకరోజు సమ్మెకు పిలుపినిచ్చిన నేపథ్యములో గమనించవలసిన విషయం ఏమిటంటే ఈ సమ్మె డిమాండ్లలో అత్యధికం సింగరేణి కార్మికులకు మాత్రమే సంబంధించినవి కావు, సింగరేణి యాజమాన్యం తీర్చగలనవి కూడా కావు. సింగరేణి సంస్థ పరిధిలోని సమస్యలు ఏమైనా ఉంటే చర్చల ద్వారా పరిష్కరించుకునే అవకాశం కలదు. అటువంటప్పుడు మన కార్మికులు ఈ సమ్మెలో పాల్గొనవలసిన అవసరం లేదు. కాబట్టి ఆలోచించండి. వివిధ కారణాల వలన ఈ ఆర్థిక సంవత్సరంలో నిర్దేశించిన బొగ్గు ఉత్పత్తి మరియు ఓవర్ బర్డెన్ తొలగింపులో కొంత వెనకబడి ఉన్నాము. ఈ ఫిబ్రవరి, మార్చి నెలలు ఈ ఆర్థిక సంవత్సరం చివరి దశ నెలలు, ఈ ఆర్థిక సంవత్సరంలో నిర్దేశించిన ఉత్పత్తి లక్ష్యాలను చేరుకొనుటకు ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేయాలని అప్పుడే నిర్దేశించిన లక్ష్యాలను చేరుకుంటామని అన్నారు. వర్షకాలంలో వర్షాల ప్రభావం వల్ల ఓపెన్ కాస్ట్ మైన్ లలో బొగ్గు ఉత్పత్తికి అంతరాయం కలిగిన విషయం మీకు తెలిసిందే. ఈ సమయంలో లక్ష్యసాధనకు ప్రతిరోజు సాధించే ఉత్పత్తి ఎంతో తోడ్పడుతుంది. నిరంతరాయంగా విద్యుత్ సరఫరా జరగడానికి బొగ్గు అవసరం కాబట్టి మన ఏరియాకు నిర్దేశించిన ఉత్పత్తి లక్ష్యాన్ని సాధించుటలో కృషి చేస్తూ ఒకరోజు సమ్మెలో పాల్గొనకుండా విధులకు హాజరు కావాలని తెలియజేసారు.

# టాలెంట్ టెస్ట్ లో పాల్వంచ శ్రీ చైతన్య విద్యార్థుల ప్రతిభ

**పాల్వంచ టౌన్, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త:** పట్టణ పరిధి కాంట్రాక్టర్స్ కాలనీలోని శ్రీ చైతన్య పాఠశాల విద్యార్థులు మాథ్స్, ఫిజిక్స్, కెమిస్ట్రీ సబ్జెక్టులతో జాతీయస్థాయిలో నిర్వహించిన టాలెంట్ టెస్ట్ (నాలెడ్జ్ అసెస్మెంట్ టెస్ట్ లెవెల్ 2) నందు పాల్గొని అద్భుతమైన ప్రతిభ కనబరిచి జాతీయ విజయం దుందుభి మ్రోగించారు. 7 వేల వరకు నగదు బహుమతులు సాధించిన 7 మంది విద్యార్థులు, గోల్డ్ మెడల్, సర్టిఫికెట్ సాధించిన విద్యార్థులు 19 మంది, సర్టిఫికెట్ సాధించిన విద్యార్థులు 8మంది ఉన్నారని ఇది చాలా గర్వించదగిన విషయమని పాఠశాల ప్రిన్సిపల్ రమ్య తెలిపారు. ఈ సందర్భంగా మంగళవారం పాఠశాలలో నిర్వహించిన అభినందన కార్యక్రమంలో ఏజీఎం జయప్రకాష్, హై స్కూల్ కోఆర్డినేటర్ బాబు, సి బ్యాచ్ కోఆర్డినేటర్ శేషు బాబు, ప్రిన్సిపాల్ రమ్య, డీన్ మధు, సి బ్యాచ్ ఇన్చార్జి నాగబాబు, ఉపాధ్యాయునీ, ఉపాధ్యాయులు, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.



# జిల్లా కలెక్టర్, మున్సిపల్ కమిషనర్‌కి ముస్లిం మైనార్టీల వినతి పత్రం





**ఖమ్మం టౌన్, ఫిబ్రవరి 10(ప్రభాతవార్త):**

ఈ నెల 19 నుండి రంజాన్ మాసం ప్రారంభమవుతుండటంతో ఖమ్మం నగర నియోజకవర్గంలోని రఘునాధపాలెం మండలంలో సుమారు 70 మసీదుల్లో 40 వేల మంది పై చిలుకు నెల మొత్తం ఉపవాసదీక్షలు చేసుకుంటారని అందుకు అన్ని మసీదులు చుట్టూ శుభ్ర పరచాలని కోరుతూ ఖమ్మం మున్సిపల్ కమీషనర్ కి ముస్లిం మైనార్టీల తరపున వినతి పత్రం మంగళవారం అందించారు. ఈ సందర్భంగా వీధిలైట్లు ఏర్పాటు చేయుట, ఖబరస్తాన్లు శుభ్రపర్చుట వంటి వాటిని చేయించాలని అందులో కోరారు. ఈ నెల 20 వరకు జరిగే ఉపవాస దీక్షలో పిల్లలు, పెద్దలు పాల్గొనే మసీదుల్లో వచ్చే, పోయే సయమల్లో కోతులు, కుక్కలు బెడద అధికంగా ఉంటుందని వివరించారు. దీనిపై ప్రత్యేక చొరవ తీసుకోవాలని విన్నవించారు. ఈ విషయమై నగర కాంగ్రెస్ మైనార్టీ సెల్ ఆధ్వర్యంలో గతంలో రాష్ట్ర వ్యవసాయ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వర్ రావు, కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లగా వారు స్పందించి నగరానికి నాలుగు దిక్కుల ఖబ్రస్తాన్లు ఏర్పాటు చేసి, చుట్టూ ప్రహరీలు లైట్లు మొదలగు వాటిని వెంటనే పనులు ప్రారంభించాలని అందుకు తగు చర్యలు తీసుకోవాలని వారు ఆదేశాలిచినప్పటికీ ఇంత వరకు అదీగతీ లేదన్నారు. మైనార్టీలను దృష్టిలో పెట్టుకోని ఈ సంవత్సరం మసీదుల మరమ్మతులను రంజాన్ నెలలో జాగరము రోజన, రంజాన్ పండుగ రోజు ఈద్గాలను ఎటువంటి ఇబ్బందుల లేకుండాచేయాలని ఆవినతిపత్రంలోకోరారు. ఈ కార్యక్రమంలో సయ్యద్. అబ్బాస్, సయ్యద్. మహిముద్, సయ్యద్. మెహారాజ్, సయ్యద్ ఫరీద్ ఖదిరి ఎస్ కే రియాజ్ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో స్వేచ్ఛాయుత ఎన్నికల నిర్వహణ లక్ష్యంగా పోలీసు సిబ్బంది పనిచేయాలి

- ఎన్నికల నియమావళి ఉల్లంఘన జరగకుండా పకడ్బంది ప్రణాళికతో పోలీసు విధులు
- మున్సిపల్ ఎన్నికలకు 11 వందల మంది పోలీసులతో పటిష్టమైన బందోబస్త్..
- ఎన్నికల విధులు, విధివిధానాలపై పోలీస్ సిబ్బందికి అవగాహన కార్యక్రమంలో పోలీస్ కమిషనర్



**ఖమ్మం క్రైం, ప్రభాతవార్త :**

జిల్లాలో స్వేచ్ఛాయుత వాతావరణంతో కూడిన నిష్పక్షపాత ఎన్నికలు జరిగేలా సమన్వయంతో పనిచేయాలని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ అన్నారు. మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల బందోబస్తు విధులు నిర్వహించేందుకు సిద్ధమవుతున్న పోలీస్ సిబ్బంది యొక్క ఎన్నికల విధులు, విధివిధానాలు, ఎన్నికల ప్రవర్తన నియమావళి, శాంతిభద్రతల పరిరక్షణ అంశాలపై ఎదులాపురం మున్సిపాలిటీ సంబందించి ఖమ్మం రూరల్ పోలీసుల ఆధ్వర్యంలో రూరల్ పోలీస్ స్టేషన్ లో ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో పోలీస్ కమిషనర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ.. ఎన్నికల సంఘం నియంత్రణలో క్రమశిక్షణకు లోబడి పనిచేయాలన్నారు. ఎన్నికల నియమావళిపై సమగ్ర అవగాహన ఏర్పర్చుకుని, ఎటువంటి పొరపాట్లు జరుగకుండా చూసుకోవాలని స్పష్టం చేశారు. ఎన్నికల ప్రక్రియ ముగిసేంత వరకు ప్రవర్తన నియమావళి అమల్లో ఉంటుందని చెప్పారు. అత్యవసర సమయాల్లో వెంటనే స్పందించాలన్నారు. శాంతి భద్రతల విషయంలో కఠినంగా ఉండాలని, అప్పగించిన భాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించాలని, పోలింగ్ కేంద్రాలను వదిలి వెళ్లవద్దని సూచించారు. ఎన్నికల్లో డబ్బు, మద్యం ప్రభావాన్ని నిలువరించేందుకు ఎన్నికల సంఘం కఠిన చర్యలు తీసుకుంటోందని గ్రహించాలన్నారు. స్టాటిక్ సర్వేలెన్స్ టీమ్స్, ఫ్లైయింగ్ స్క్వార్డ్ టీమ్స్, చెక్ పోస్టులు, రూట్ మొబైల్ పార్టీలు, ఎన్నికల ముందు, పోలింగ్ రోజు, ఓట్ల లెక్కింపు సందర్భంగా నిర్వహించే విధులలో పూర్తి అవగాహన వుండాలన్నారు. అదేవిధంగా పోలింగ్ అనంతరం ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అన్ని ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఐదు మున్సిపాలిటీలలో 11 వందల మంది పోలీస్ సిబ్బంది పాల్గొంటున్నారని అన్నారు. ఎక్కడ కూడ ఘర్షణ వాతావరణం లేకుండా పోలీస్ పెట్రోలింగ్ ముమ్మరంగా చేయాలని ఆదేశించారు. అడిషనల్ డీసీపీలు 04ఏసీపీలు 08సిఐలు 25ఎస్సైలు 80పోలీస్ సిబ్బంది 975కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ (ఏఆర్) కుమారస్వామి, ఏసీపీ తిరుపతి రెడ్డి, నర్సయ్య, రూరల్ డివిజన్, సిఐలు ఎస్సైలు పాల్గొన్నారు.



# కల్లూరు మున్సిపల్ ఎన్నికలు సాఫీగా ప్రశాంతంగా జరిగేందుకు పోలీసు శాఖ భారీ బందోబస్తు

## - అడిషనల్ డీసీపీ అడ్మిన్ రామానుజం

**కల్లూరు, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త:**





ఈ నెల 11వ తేదీన జరగనున్న కల్లూరు మున్సిపల్ ఎన్నికలు సాఫీగా, ప్రశాంతంగా జరిగేందుకు పోలీసు శాఖ భారీ బందోబస్తు చేబట్టిందని అడిషనల్ డీసీపీ అడ్మిన్ రామానుజం అన్నారు. ఈ ఎన్నికల బందోబస్త్ విధులకు హాజరువుతున్న పోలీస్ సిబ్బంది ఎన్నికల బందోబస్త్ నిర్వహణపై దిశా నిర్దేశం చేశారన్నారు. ఎన్నికల్లో అప్పగించిన బాధ్యతలు సక్రమంగా నిర్వహించాలని ఆదేశించారు. ఎక్కడా అక్రమాలు జరగకుండా చూడాలని, ఓటర్ల నుంచి, ప్రజల నుంచి ఎలాంటి ఫిర్యాదులు రాకుండా జాగ్రత్తగా వ్యవహరించాలని ఆదేశించారు. నిబంధనల ప్రకారం పోలీసులు ఎన్నికల విధులను కఠినంగా నిర్వహించాలని, ఎక్కడా ఇబ్బందులు తలెత్తకుండా జాగ్రత్తగా వుండాలని సూచించారు. ఎన్నికల సందర్భంగా ఎవరూ కూడ ఓటర్లను ప్రభావితం చేయకుండా చూడాలని, ఎక్కడా మద్యం పంపిణీ జరగకుండా చూడాలని అన్నారు. పోలింగ్ తరువాత బ్యాలెట్ పత్రాలను కౌంటింగ్ కేంద్రాలకు తరలించే క్రమంలో కట్టుదిట్టమైన భద్రత కల్పించాలని, ఈ నెల 13వ తేదీన కౌంటింగ్ వుండడంతో అప్పటి వరకు బందోబస్తు వుండాలని ఉన్నతాధికారులు ఆదేశించారు. అనంతరం కల్లూరు లోని పలు పోలింగ్ కేంద్రాలను అడిషనల్ డీసీపీ సందర్శించారు. కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ విజయబాబు, ఏసీపీ సాంబరాజు పాల్గొన్నారు.




# మానవత్వం చాటుకున్న కార్పొరేటర్ దండా

**ఖమ్మం అర్బన్, ఫిబ్రవరి 10(ప్రభాతవార్త):**



ఖమ్మం కార్పొరేషన్ నాలుగవ డివిజన్ కార్పొరేటర్ దండా జ్యోతి రెడ్డి మూగ జీవలపై తన మానవత్వం చాటుకున్నారు. పాండురంగాపురం కాలనీలో గత మూడు రోజులుగా పిల్లలు గల శునకం యొక్క తల ప్లాస్టిక్ డబ్బాలో ఇరుక్కుని తిండి లేక ఇబ్బంది పడుతుంది. కాలనీవాసులు ఇచ్చిన సమాచారంతో కార్పొరేషన్ సిబ్బంది, కాలనివాసుల సహాయంతో గ్రామ సింహన్ని పట్టుకొని తలను ఫ్లాస్టిక్ డబ్బా నుండి తొలగించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ దండా జ్యోతి రెడ్డి



మాట్లాడుతూ.. ప్రజలు తిను బండరాలు గల డబ్బాలను బయట పడేయకుండా కార్పొరేషన్ ట్రాక్టర్ లోన్ వేయాలని కోరారు.

# సర్వజ్ఞ విద్యార్థుల సత్తా

## - జాతీయ స్థాయి ఫిస్ట్ బాల్ పోటీలకు ఎంపిక

**ఖమ్మం విద్యా విభాగం ఫిబ్రవరి 10, ప్రభాత వార్త:**




ఖమ్మం పట్టణం వి.డి.ఓ.స్ కాలనీ లోని సర్వజ్ఞ పాఠశాల విద్యార్థులు క్రీడారంగంలో అద్భుత ప్రతిభ కనబరిచి జాతీయ స్థాయికి ఎంపికయ్యారు. ఈ నెల 7, 8 9 తేదీల్లో హైదరాబాద్‌లో నిర్వహించిన ఫిస్ట్ బాల్ పోటీల్లో పాఠశాల విద్యార్థులు తమ అసాధారణ నైపుణ్యంతో అందరినీ ఆకట్టుకున్నారు. ఈ పోటీల్లో ప్రదర్శించిన ప్రతిభ ఆధారంగా, పాఠశాలకు చెందిన శ్యామ్ , అనంత శేఖర్ రెడ్డి పంజాబ్‌లో జరగబోయే జాతీయ స్థాయి పోటీలకు ఎంపికవ్వగా, మనీష్, జశ్వంత్ సాయి, రీథిక్ చంద్ర తమిళనాడులో జరిగే పోటీలకు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్ ఆర్.వి. నాగేంద్ర కుమార్, డైరెక్టర్ నీలిమ విద్యార్థులకు మెరిట్ సర్టిఫికెట్లు అందజేసి ఘనంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్స్, ఉపాధ్యాయులు , కోచ్‌లు పాల్గొని విద్యార్థులను అభినందించారు.

# యువత క్రీడలకు అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాలి

**- మణుగూరు సీఐ పాటి నాగబాబు**




మణుగూరు, ప్రభాతవార్త, ఫిబ్రవరి 10: యువత క్రీడలకు అత్యధిక ప్రాధాన్యత నివ్వాలని, క్రీడాకారులకు పోలీసుల సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని మణుగూరు సీఐ పాటి నాగరాజు అన్నారు. అయన మంగళవారం మణుగూరు తాసిల్దార్ అద్దంకి నరేష్ తో కలిసి మణుగూరు నేతాజీ సుభాష్ చంద్రబోస్ మైదానంలో ఎల్పీఎల్ టెన్నిస్ బాల్ టోర్నమెంట్ విజేతలకు ట్రోఫీలను అందజేశారు. ఈ పోటీల్లో పాల్వంచ జట్టు విన్నర్స్ గా, రన్నర్స్ గా మణుగూరు జట్టు నిలవగా విజేతలకు విన్నర్స్ కి రూ.30 వేల నగదు,రన్నర్స్ కి రూ. 20 వేల నగదు తో పాటు ట్రోఫీలను అందజేశారు. అలాగే ఉత్తమ బ్యాట్స్ మెన్ గా ఉదయ్,ఉత్తమ బౌలర్ గా నిఖిల్ లు అవార్డులు అందుకున్నారు.అలాగే విన్నర్స్,రన్నర్స్ ప్రైజ్ మనీని నవీన్ బాబు అందించినట్లు నిర్వాహకులు డాన్స్ మాస్టర్ ఉమ,శశి కిరణ్, నాగరాజులు తెలిపారు. అలాగే విన్నర్స్ ట్రోఫీని మణుగూరు నేతాజీ వాకర్స్ క్లబ్ సభ్యులు స్పాన్సర్ చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో డి టి రామారావు,ప్రెస్ క్లబ్ అధ్యక్షులు పిండిగ వెంకట్,కార్యదర్శి మార్తి శ్రీనివాసరావు, సీనియర్ పాత్రికేయులు పొనగంటి కృష్ణ,నేతాజీ వాకర్స్ క్లబ్ సభ్యులు ఆర్.రామ్మూర్తి, యాదగిరి గౌడ్,గోల్డ్ షాప్ శంకర్ తదితరులు పాల్గొన్నారు.




# కుష్ఠు వ్యాధిపై విద్యార్థులకు అవగాహన

పినపాక,ప్రభాత వార్త,ఫిబ్రవరి 10:



మండల పరిధిలోని భూపాలపట్నం ప్రాథమిక పాఠశాలలో హెల్ హెచ్ ఐ ఓ హనుమంతు ఆధ్వర్యంలో మంగళవారం కుష్ఠు వ్యాధిపై అవగాహన కల్పించారు.సర్పంచ్ తోలేం స్వప్న ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ శరీరంపై రాగి రంగు మచ్చలు ఉండి స్పర్శ లేకపోతే వెంటనే వైద్యులను సంప్రదించాలని సూచించారు.కుష్ఠు వ్యాధి పట్ల ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని,సకాలంలో చికిత్స పొందిన్నట్లయితే వ్యాధిని పూర్తిగా నయం చేయవచ్చని విద్యార్థులకు వివరించారు. దీర్ఘకాలికంగా ఎవరికైనా మచ్చలు ఉంటే నిరక్ష ్యం చేయకుండా వైద్యులకు సంప్రదించాలన్నారు.

# శ్రీ కొమురవెల్లి మల్లన్నను దర్శించుకున్న ఎమ్మెల్యే పాయం

మణుగూరు, ప్రభాతవార్త, ఫిబ్రవరి 10 :



పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు మంగళవారం సిద్దిపేట జిల్లా కొమురవెల్లి మండలంలోని ప్రసిద్ధ శైవక్షేత్రం శ్రీ కొమురవెల్లి మల్లన్న స్వామి ఆలయాన్ని సందర్శించి స్వామివారిని దర్శించుకున్నారు. అనంతరం అత్యంత భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజ నిర్వహించారు. స్వామివారికి అభిషేకాలు, ప్రత్యేక ఆర్చనలు నిర్వహించి రాష్ట్ర ప్రజల సుఖసంతోషాలు, శాంతి భద్రతలు పినపాక నియోజకవర్గ అభివృద్ధి మరింత వేగంగా జరగాలని ప్రార్థించి నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు గాదె కేశవరెడ్డి, బండారి సాంబశివరావు, కుర్రం రవి, స్థానిక ఆలయ అర్చకులు, నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మనుబోతులపాడులో పర్యటించిన ఎంపీడీవో ముత్యాలరావు

అశ్వాపురం, ప్రభాతవార్త ఫిబ్రవరి 10:



రానున్న ఎండాకాలం నేపథ్యంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వాపురం మండలంలోని మారుమూల గిరిజన గ్రామమైన మనుబోతులపాడు గ్రామ గ్రామపంచాయతీలో మంగళవారం అశ్వాపురం ఎంపీడీవో ముత్యాలరావు పర్యటించి మంచినీటి సమస్య తలెత్తకుండా చూడాలని అధికారులకు తగు సూచనలు మరియు ఉపాధి హామీ పనులకు కూలీలు రావాలని పంచాయతీ నర్సరీ పనులను ప్రారంభించి త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మనుబోతులపాడు సర్పంచ్ పోడియం పవన్ కుమార్, ఎలకలగూడెం సెక్రటరీ శ్రీకాంత్, ఉపాధి హామీ టెక్నికల్ అసిస్టెంట్ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఎఫ్ఏ మార్కుల పరిశీలన ప్రారంభం

**- ఎంఈఓ కొమరం నాగయ్య**

పినపాక,ప్రభాతవార్త,ఫిబ్రవరి 10:

ఎఫ్ఏ (ఫార్మేటివ్ అసెస్మెంట్) మార్కుల పరిశీలన బృందం మండలంలోని పాఠశాలల్లో తనిఖీలు నిర్వహించనున్నట్లు మండల విద్యాధికారి కొమరం నాగయ్య తెలిపారు.ఈ సందర్భంగా అయన మంగళవారం మాట్లాడుతూమండల పరిధిలోని గల పది పాఠశాలల్లో ఎఫ్ఏ పరిశీలనలు చేపడతామని తెలిపారు.పదో తరగతి విద్యార్థులకు సంబంధించిన ఎఫ్ఏ మార్కుల పరిశీలన 20 మార్కులకు నిర్వహించబడుతుందని తెలిపారు.విద్యార్థుల మూల్యాంకనంలో పారదర్శకతకు ఈ తనిఖీలు దోహదపడతాయని ఆయన అన్నారు.

# ఏజెన్సీ ప్రాంత ఎస్సీలు పోరాటాలకు సిద్ధం కావాలి

**- షెడ్యూల్డ్ కులాల హక్కుల పోరాట సమితి (జేఏసీ)**

**వ్యవస్థాపక అధ్యక్షులు బొమ్మెర శ్రీనివాస్**



మణుగూరు, ప్రభాతవార్త, ఫిబ్రవరి10:

స్వతంత్ర హక్కులు కోల్పోయిన ఏజెన్సీ ప్రాంత ఎస్సీలు పోరాటాలకు సిద్ధం కావాలని షెడ్యూల్డ్ కులాల హక్కుల పోరాట సమితి (జేఏసీ) వ్యవస్థాపక అధ్యక్షులు బొమ్మెర శ్రీనివాస్ అన్నారు. అయన మంగళవారం మణుగూరులో కులాల హక్కుల పోరాట సమితి (జేఏసీ) ఆధ్వర్యంలో పినపాక నియోజకవర్గం ముఖ్య కార్యకర్తల సమావేశంలో పాల్గొని భారతదేశానికి స్వతంత్రం వచ్చి ఎస్సి కులాలకు రాజ్యాంగం ద్వారా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పోరాడి హక్కుల సాధించి పెడితే ఇప్పుడిప్పుడే అభివృద్ధిలోకి వస్తున్న ఏజెన్సీ ప్రాంత ఎస్సీలకు తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక రాజ్యాంగపరమైన స్థానిక రిజర్వేషన్లు ఉద్యోగ,ఉపాధి, రాజకీయపరమైన అవకాశాలు లేకుండా పోయాయి అన్నారు. ఏజెన్సీ ప్రాంత ఎస్సి కులాలను గిరిజనేతరులుగా అభియోగంమోపి అభివృద్ధికి దూరం చేయవద్దని అన్నారు. కులాఏజెన్సీ ప్రాంతంలో స్వతంత్ర హక్కులు కోల్పోయిన ఎస్సీలంతా ప్రభుత్వంపై తిరుగుబాటు పోరాటాలకు సిద్ధపడాలని కోరారు.ఏజెన్సీ మండలంలో విస్తృతంగా చైతన్య యాత్రలు గ్రామ,గ్రామాన జరుపుతూ,జిల్లాల వారీగా భారీ బహిరంగ సభలనువిజయవంతం చేయడానికి ఎస్సీలంతా కంకణ బద్ధులై కదిలి రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గోద రమేష్ పరాష్ట్ర కోఆర్డినేటర్ ఎనగంటి కృపాకర్, షెడ్యూల్డ్ కులాల హక్కుల పోరాట సమితి రాష్ట్ర నాయకులు ఇనుముల వెంకటేశ్వర్లు,సోంపల్లి తిరుపతి, బోడ ముత్తయ్య,బూర్గుల కృష్ణకర్,ఎస్సీ ఎంప్లాయిస్ అసోసియేషన్ కాసిపేట కృష్ణ,ఎస్.కుమారస్వామి,జిల్లా నాయకులు వల్లెపాక నాగేశ్వరరావు,నైనారపు నాగేశ్వరరావు,ఉమ్మడి జిల్లా మహిళా కన్వీనర్ నీలం పార్వతి, బొమ్మెర రాములు,జాడి కృష్ణ, కీసరి దుర్గారావు తదితరులు పాల్గొన్నారు.

# విజేతలకు బహుమతులు

మణుగూరు, ప్రభాతవార్త, ఫిబ్రవరి 10 :



మణుగూరు మండలం లోని పగిడేరు మాజీ సర్పంచ్, ఎంపీటీసీ అమరజీవి కుంజా కృష్ణకుమారి ద్వితీయ వర్ధంతి సందర్భంగా స్మారక క్రికెట్ టోర్నమెంట్ ను సర్పంచ్ కుంజా శ్రవణ్ కుమార్ రాజా ఆధ్వర్యంలో మూడు రోజులపాటు ఆర్గనైజర్ బేతమల్ల సుందర్ నిర్వహించారు. ఈ పోటీల్లో గెలిచిన విజేతలకు సోమవారం రాత్రి బహుమతులు అందజేశారు ఈ స్మారక క్రికెట్ టోర్నమెంట్ విన్నర్ గా గొల్ల కొత్తూరు కైవసం చేసుకోగా గొల్ల కొత్తూరు క్రికెట్ కెప్టెన్ కారం నాగేంద్రబాబు, వైస్ కెప్టెన్ ఎస్ కే రహీం పాషా మాట్లాడు తూ తమ గ్రామానికి కుంజా కృష్ణకుమారి ట్రోఫీ, ప్రైజ్ మనీ గెలవడం ఆనందంగా ఉన్నదని తెలిపారు. రన్నర్ గా శాంతినగర్ టీం కైవసం చేసుకోగా కెప్టెన్ గార విష్ణు, వైస్ కెప్టెన్ బేతమల్ల సుందర్ మాట్లాడుతూ పంచాయతీ పరిధిలో నిర్వహించిన క్రీడలు యువతకు ఎంతో సంతోషాన్ని నింపినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కారం పుల్లయ్య, సిఐటియు సీనియర్ నాయకులు నెల్లూరి నాగేశ్వరరావు, కుంజా రాజు, నరసింహారావు, ప్రసాద్, దామల్ల దయాకర్, పులిగిల్ల ప్రవీణ్ ముల్క వేణు, కుంజ వరదయ్య,రెంటాల నరసయ్య, యువకులు పాల్గొన్నారు.

# ఈ నెల 12న సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలి

**– మణుగూరు ఏరియా కార్మిక సంఘాల జేఏసీ నాయకులు**



**మణుగూరు, ప్రభాతవార్త, ఫిబ్రవరి 10:** ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ ప్రభుత్వం ప్రవేశపెట్టిన నాలుగు లేబర్ కోడ్ లను వెంటనే ఉపసంహరించుకోవాలని సింగరేణి కార్మిక సంఘాల ఐక్య వేదిక (జేఏసీ ) ఆధ్వర్యంలో మంగళవారం సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా బొగ్గు గనుల్లో విస్తృత ప్రచారం నిర్వహించారు. అనంతరం వ జేఏసీ నాయకులు మాట్లాడుతూ కార్పొరేట్ సంస్థలకు అనుకూలంగా ప్రైవేటీకరణ ద్వారాలు తెరుస్తూ కార్మికులకు ఉద్యోగ భద్రత వేతన భద్రత లేకుండా ఈ నాలుగు లేబర్ కోడ్ లను అమలు చేయడానికి కేంద్రంలోని నరేంద్ర మోడీ కంకణం కట్టుకున్నారని అన్నారు. బొగ్గు పరిశ్రమను ప్రైవేటీకరించడంతోపాటు ముఖ్యంగా సింగరేణి సంస్థను కూడా నిర్వీర్యం చేయడాని కుట్ర జరుగుతుందని అన్నారు. ఈ 12 న జరుగు దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో బొగ్గు గని కార్మికులు కాంట్రాక్ట్ కార్మికులు సమ్మెలో పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నాయకులు వై రాంగోపాల్, ఆవుల నాగరాజు,ఐ ఎన్ టి యు సి నాయకులు వి కృష్ణంరాజు, షేక్ అబ్దుల్ రవూఫ్,సిఐటియ నాయకులు వి వెంకటరత్నం, నరేష్, టీబీజీకేఎస్ నాయకులు నాగెల్లి వెంకట్, మస్తాన్,ఐ ఎఫ్ టి యు నాయకులు ఏ చంద్రం, మంగీలాల్, సింగరేణి కార్మికులు, కాంట్రాక్ట్ కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రులపై ప్రజల్లో భరోసా పెంచాలి: జిల్లా కలెక్టర్

- ఇల్లందు కమ్యూనిటీ హెల్త్ సెంటర్ అకస్మిక తనిఖీ..
- రోగులతో సేవల గురించి అడిగి తెలుసుకున్న కలెక్టర్
- వైద్య సేవల్లో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు
- మందుల నిల్వలు సిద్ధంగా ఉంచుకోవాలని ఆదేశం





**ఇల్లందు, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త:**

ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే సామాన్య ప్రజలకు మెరుగైన, నాణ్యమైన వైద్య సేవలు అందించడం ద్వారానే వ్యవస్థపై విశ్వాసం పెరుగుతుందని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అన్నారు. మంగళవారం ఆయన ఇల్లందు పట్టణంలోని కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ను అకస్మికంగా తనిఖీ చేశారు. ఆసుపత్రిలోని ప్రతి విభాగాన్ని క్షుణ్ణంగా పరిశీలించిన కలెక్టర్, వైద్య సేవల తీరుపై అసంతృప్తి వ్యక్తం కాకుండా చూడాలని అధికారులను ఆదేశించారు.

## - వార్డుల్లో పర్యటన రోగుల పరామర్శ

కలెక్టర్ తన పర్యటనలో భాగంగా ఔషధాల పంపిణీ కేంద్రం, ల్యాబ్, ఎక్స్ రే గది, స్టోర్ రూమ్‌లతో పాటు గర్భిణీలు, గైనిక్ వార్డులను పరిశీలించారు. ఇన్‌పేషెంట్ వార్డుల్లో చికిత్స పొందుతున్న రోగుల వద్దకు వెళ్లి.. "వైద్యులు సకాలంలో వస్తున్నారా? మందులు బయట నుంచి తెచ్చుకోవాలని చెబుతున్నారా?" అని ఆరా తీశారు. రోగులకు అందుతున్న సేవలపై నేరుగా ఫీడ్‌బ్యాక్ సేకరించారు.

## - అప్రమత్తంగా ఉండాలి కలెక్టర్ ఆదేశాలు

మేడారం జాతర ముగిసిన నేపథ్యంలో ఇన్ఫెక్షన్లు, జ్వరాలు పెరిగే అవకాశం ఉందని, సిబ్బంది 24 గంటలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. నూతనంగా నిర్మించిన బర్త్ వెయిటింగ్ రూమ్ పనులను తక్షణమే పూర్తి చేసి అందుబాటులోకి తీసుకురావాలని ఆదేశించారు. ఆసుపత్రికి అవసరమైన కొత్త పరికరాలు, మరమ్మతులు, వైద్య సామాగ్రి కోసం వెంటనే నివేదికలు సమర్పించాలని అధికారులను ఆదేశించారు. ఆసుపత్రి ప్రాంగణం, పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలని, డ్యూటీ రోస్టర్ ప్రకారం సిబ్బంది విధులకు హాజరుకావాలని స్పష్టం చేశారు.

## - నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదు:

"గర్భిణీలు, చిన్న పిల్లలు, వృద్ధుల పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపాలి. అత్యవసర పరిస్థితుల్లో స్పందించడంలో ఏమాత్రం ఆలస్యం జరగకూడదు. సేవలలో లోపాలు కనిపిస్తే కఠిన చర్యలు తప్పవు" అని కలెక్టర్ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ హర్షవర్ధన్, ఆర్.ఎం.ఓ రామ్ నివాస్, నర్సింగ్ సూపరింటెండెంట్ జయ, హెడ్ నర్స్ ఫర్జానా , ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# టీటీడీ హిందూ ధర్మ ప్రచార పరిషత్ ధర్మాచార్యకు సన్మానం

- దుమ్ముగూడెం మండలం లక్ష్మీ నగరానికి చెందిన కళాకారుడు నాగేందర్ రెడ్డిని సన్మానించిన దత్తాత్రేయ రమణాచారి

**దుమ్ముగూడెం . ప్రభాతవార్త:**





హైదరాబాద్లోని శ్రీ శ్రీ శృంగేరి శంకర మఠం సౌజన్యంతో కల్చరల్ ఎడ్యుకేషనల్ ట్రస్టు నిర్వహణలో తిరుమల తిరుపతి దేవస్థానం మాజీ కార్యనిర్వహణాధికారి తెలంగాణ పూర్వపు ప్రభుత్వ సలహాదారు బ్రాహ్మణ సంక్షేమ పరిషత్ చైర్మన్ కె.వి రమణాచారి 75 వ జన్మదినోత్సవ సన్మాన కార్యక్రమంలో గత 18 సంవత్సరాలుగా టీటీడీ ఆధ్యాత్మిక కార్యక్రమంలో విశేష సేవలు అందించిన దుమ్ముగూడెం మండలం లక్ష్మీ గ్రామానికి చెందిన టీటీడీ హిందూ ధర్మ ప్రచార పరిషత్ ధర్మాచార్య కళాకారుడు పిలక నాగేందర్ రెడ్డిని హర్యానా పూర్వపు గవర్నర్ బండారు దత్తాత్రేయ కేవీ రమణాచారి శాలువాతో ఘనంగా సత్కరించారు ఈ సందర్భంగా కళాకారులు వారికి కృతజ్ఞతలు తెలుపుతూ భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామి వారి ప్రసాదం మెమొంటో టిటిడి దైనందిని టిటిడి ప్రసాదాలను బండారు దత్తాత్రేయకు కేవీ రమణాచారికి అందజేశారు ఈ కార్యక్రమంలో అశ్విని గ్రూప్ చైర్మన్ అశ్విని సుబ్బారావు మహతి ఇన్ఫ్రా సర్వీసెస్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ రవిశంకర్ కిన్నెర ఆర్ట్ థియేటర్స్ రఘురాం పలువురు కళాకారులు తదితరులు పాల్గొన్నారు.

# వివాహిత అదృశ్యం

**భద్రాచలం క్రైమ్,ప్రభాతవార్త:**



భద్రాచలం పట్టణంలోని కొత్తపేట కాలినికి చెందిన వివాహిత అదృశ్యమైన కేసును మంగళవారం పట్టణ ఎస్ఐ స్వప్న నమోదు చేశారు. ఈ సందర్భంగా ఎస్ఐ తెలిపిన వివరాలు ఈ విధంగా ఉన్నాయి... కటారి శ్యామల , భర్త పేరు. చెన్నారవు , 38 సంవత్సరాలు, , గృహిణి , ఈ నెల 02 వ తారీఖున తాను నివాసం ఉండే ఇంటి నుండి తన అక్క వాళ్ళ ఇంటికి వెలుతానని తన కొడుకుకు మరియు కూతురికి చెప్పి వెళ్ళినదని, మరుసటి రోజు తన కూతురు తన తల్లి కి ఫోన్ చేయగా ఫోన్ కలవకపోవడంతో, తన తల్లి ఆచూకీ గురించి కనుక్కోగా తన తల్లి వాళ్ళ అక్క వాళ్ళ ఇంటికి వెళ్లలేదని తెలిసిందని, ఆమె ఆచూకీ గురించి ఆమె కుటుంబ సభ్యులు ఎంత వెతికిన కానీ అతని యొక్క ఆచూకీ దొరకలేదు. ఎవరికైనా ఆమె యొక్క ఆచూకీ తెలిసిన యెడల భద్రాచలం పోలీస్ వారి ఫోన్ నెంబర్ 8712682107 కు తెలియజేయగలరని కోరారు.

# క్షయ వ్యాధి నిర్మూలనకు అవగాహన

**పెనుబల్లి, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త:**



పెనుబల్లి మండలం పరిధి లోని లింగగూడెం గ్రామపంచాయతీలో టీబి ముక్త భారత్ కార్యక్రమంలో భాగంగా పోర్టబుల్ స్పాట్ ఎక్స్ రే క్యాంప్ లంకాసాగర్ వైద్యాధికారి డా. చింత కిరణ్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించారు. మంగళవారం జిల్లా టీబి ప్రోగ్రామ్ ఆఫీసర్ డా. వి. సుబ్బారావు హాజరై మాట్లాడుతూ టీబి వ్యాధి పట్ల ఆందోళన అవసరం లేదని మందులు వాడితే తగ్గిపోతుందని తెలిపారు. టీబి కు ఆరు నెలలు నియమితంగా మందులు వాడితే కచ్చితంగా పూర్తిగా నయం అవుతుందని వివరించారు. ఇంతకుముందు గుర్తింపు ప్రధానంగా స్పుటమ్ పరీక్షలపైనే ఆధారపడగాప్రస్తుతం కొత్త సాంకేతికతతో పోర్టబుల్ ఎక్స్ రే యంత్రం ద్వారా గ్రామ స్థాయిలోనే (సబ్ సెంటర్) ఆయుష్మాన్ ఆరోగ్య మందిరం లో అప్పటికప్పుడే ఎక్స్ రే చేసి వెంటనే లక్షణాలను గుర్తించి, అవసరమైన సత్వర చికిత్స అందిస్తున్నామని తెలిపారు. క్యాంపులో ఓపి లో మొత్తం 110 లో 89 మందికి స్పాట్ ఎక్స్ రే నిర్వహించగా 89 మంది నుండి స్పుటమ్ నమూనాలు సేకరించి జిల్లాకు పంపించారు.ఈ క్యాంప్ ను మండల తహశీల్దార్ శ్రీ వీరబాద్ర నాయక్ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పి.పద్మ, సుగుణ దేవి, ఆరోగ్య పర్యవేక్షకులు బి. నాగేశ్వర రావు, అంగన్వాడి సూపర్వైజర్ రాజ్యలక్ష్మి, కోఆర్డినేటర్ ప్రభాకర్, సురేష్ పాల్గొన్నారు.




**ఇల్లెందు, గుండాల, టేకులపల్లి**

# ఎన్నికల బరిలో "సీల్"

- గురి కలెక్టర్ సంచలన ఆదేశాలు!
- బ్యాలెట్ బాక్సులపై సంతకం తప్పనిసరి
- కలెక్టర్ జితేష్ వి.పాటిల్

**ఇల్లందు, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త:**



మున్సిపల్ ఎన్నికల వేళ జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ఒక్కసారిగా క్షేత్రస్థాయిలోకి సూచనలు చేశారు. ఇల్లందు బ్లాక్ డైమండ్ స్టేడియంలోని డిస్ట్రిబ్యూషన్ కేంద్రాన్ని మంగళవారం కలెక్టర్ తనిఖీ చేశారు. ఎన్నికల విధుల్లో నిర్లక్ష్యం వహించే అధికారులకు పలు ఆదేశాలు చేయడం జరిగింది. "ప్రతి బ్యాలెట్ బండిల్‌పై సీల్ ఉండాల్సిందే.. అధికారి సంతకం కనిపించాల్సిందే" అంటూ క్లియర్ కట్ ఆదేశాలు జారీ చేశారు.సంతకం లేని బండిల్స్‌కు నో ఎంట్రీబ్యాలెట్ పేపర్ల పంపిణీలో ఏమాత్రం తేడా వచ్చినా సహించేది లేదని, ప్రతి అడుగులోనూ పారదర్శకత ఉండాలని కలెక్టర్ స్పష్టం చేశారు.

## - ఖాకీల నీడలో బ్యాలెట్ పేపర్లు

అత్యంత సున్నితమైన బ్యాలెట్ పేపర్లను తరలించేటప్పుడు సాయుధ పోలీసుల బందోబస్తు లేకపోతే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అల్పాహారం నుంచి మెడికల్ క్యాంపుల వరకు అన్ని సౌకర్యాలు యుద్ధ ప్రాతిపదికన ఉండాలని, ఏ ఒక్క సిబ్బందికి ఇబ్బంది కలగకూడదని ఆదేశించారు.

## - చెక్ లిస్ట్ పక్కా.. గందరగోళానికి చెక్!

సామగ్రి పంపిణీలో గందరగోళం నెలకొంటే సహించేది లేదని, ప్రతి వస్తువును చెక్ లిస్ట్ ప్రకారం సరిచూసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. "ఎన్నికల ప్రక్రియ ఒక యజ్ఞంలా సాగాలి.. ఏవైనా సమస్యలు ఎదురైతే నేరుగా నాకే రిపోర్ట్ చేయండి" అని ఆయన అధికారులకు దిశానిర్దేశం చేశారు.

# వాసవి క్లబ్ నూతన కార్యవర్గం ఎన్నిక

**గుండాల, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త :**

వాసవి క్లబ్ గ్రీన్ ఫీల్డ్స్ మండల నూతన కార్యవర్గాన్ని మంగళవారం ఎన్నుకున్నారు. వాసవి క్లబ్ గ్రీన్ ఫీల్డ్ మండల అధ్యక్షులుగా మానాల శ్రావణ్ కుమార్, ప్రధాన కార్యదర్శిగా మానాల ఉపేందర్, కోశాధికారిగా తవిడిశెట్టి రాంబాబును ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా వాసవి క్లబ్ గ్రీన్ ఫీల్డ్స్ గుండాల మాజీ అధ్యక్షులు ఆర్యవైశ్య సంఘం మండల అధ్యక్షులు మానాల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. వాసవి క్లబ్ గ్రీన్ఫీల్డ్ ఆధ్వర్యంలో అనేక సేవా కార్యక్రమాలతో ముందుండాలని కోరారు. ఈ కార్యక్రమంలో మానాల నారాయణమూర్తి, మానాల వీరన్న, మానాల ప్రభాకర్, తవిడిశెట్టి నాగరాజు, గౌరిశెట్టి సత్యనారాయణ, గౌరిశెట్టి ప్రభాకర్,గౌరిశెట్టి శరత్, తాటి పల్లి సత్యం, శ్రీరంగం శ్రీనివాస్, ఐత శ్రీశైలం, అయితే నాగమల్లయ్య, అయితే పూజిత్, తాటికొండ వీరన్న, పాలడుగు భరత్. గోలి కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# ఆయిల్‌ఫెడ్ క్యాలెండర్ ఆవిష్కరించిన మంత్రి తుమ్మల

### తెలంగాణను పామాయిల్ హబ్‌గా తీర్చిదిద్దడమే లక్ష్యం

*దమ్మపేట, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త:*

తెలంగాణలో పామాయిల్ సాగును ఉధృతం చేసి, దేశానికే ఆయిల్ హబ్‌గా రాష్ట్రాన్ని తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పేర్కొన్నారు. మంగళవారం మండలంలోని గండుగులపల్లి లోని మంత్రి నివాసంలో ఆయిల్‌ఫెడ్ అధికారులతో కలిసి 2026 నూతన సంవత్సర క్యాలెండర్‌ను మంత్రి



ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు మేలు చేసే పలు కీలక అంశాలను వెల్లడించారు. ఇతర సాంప్రదాయ పంటల కంటే ఆయిల్ పామ్ సాగు అత్యంత లాభదాయకమని, రైతులు ఎకరాకు రూ. 1లక్ష వరకు నికర ఆదాయం పొందే వీలుందని మంత్రి వివరించారు. సిద్దిపేట జిల్లాలో నిర్మిస్తున్న పామాయిల్ ఫ్యాక్టరీ పనులు తుది దశకు చేరుకున్నాయని, త్వరలో దీనిని ప్రారంభించనున్నట్లు ప్రకటించారు. అలాగే నిజామాబాద్ జిల్లాలోని కేశపూర్ కొత్త యూనిట్ల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. కేంద్ర బడ్జెట్‌లో ఆయిల్ పామ్ దిగుమతి సుంకాన్ని ఆశించిన రీతిలో పెంచకపోవడం దురదృష్టకరమని, దీనివల్ల స్వదేశీ రైతులకు నష్టం వాటిల్లుతుందని మంత్రి ఆందోళన వ్యక్తం చేశారు. సాగు ఖర్చును తగ్గించేందుకు వ్యవసాయ యాంత్రీకరణ పథకాన్ని 2026 నుంచి మరింత బలోపేతం చేస్తామని, డ్రిప్ ఇరిగేషన్ కోసం సబ్సిడీలను సక్రమంగా అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆయిల్ ఫెడ్ అధికారులు నాగబాబు, కార్తీక్, రాష్ట్ర ఆయిల్ ఫామ్ రైతు సంఘం అధ్యక్షుడు ఆలపాటి రామచంద్ర ప్రసాద్, మాజీ ఏఎంసీ చైర్మన్ కొయ్యల అచ్యుతరావు, పైడి వెంకటేశ్వరరావు, కాసాని నాగప్రసాద్, కెవి తదితరులు పాల్గొన్నారు.

# తుమ్మలను కలిసిన సత్తుపల్లి లారీ యజమానులు

*దమ్మపేట, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త:*

తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావును



సత్తుపల్లి లారీ, టిప్పర్లు యజమానులు కలిశారు. మంగళవారం మండల పరిధిలోని గండుగులపల్లి గ్రామంలో లారీ, టిప్పర్ల సమస్యలపై మంత్రి తుమ్మలకు వినతి పత్రం అందజేశారు. సత్తుపల్లిలో లారీ టిప్పర్లు రెనివేషన్ విషయంలో ఎదురౌతున్న పలు సమస్యలను మంత్రి తుమ్మల దృష్టికి వారు తీసుకువచ్చారు. ఎన్నికల కోడ్ ముగిసిన అనంతరం సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యను పరిష్కరిస్తానని లారీ యజమానులకు తుమ్మల హామీ ఇచ్చారు. మంత్రిని కలిసిన వారిలో రావి నాగేశ్వరరావు, కొండపల్లి రమేష్ రెడ్డి తదితరులు ఉన్నారు.

# శివాలయంలో నూతనంగా కొలువుదీరిన శివపార్వతుల విగ్రహాలు

*నేరేడుచర్ల ఫిబ్రవరి 10 ప్రభాతవార్త*

నేరేడుచర్ల లోని శ్రీ అన్నపూర్ణ విశ్వేశ్వర ఆలయంలో నూతనంగా శివపార్వతుల విగ్రహాలను నిర్మించగా కొలువుదీరారు, ఆలయ కమిటీ చైర్మన్ రాచకొండ రామకోటేశ్వరరావు, నాగలక్ష్మి దంపతులు మొక్కిన మొక్కు నెరవేరినందున సుమారు 3 లక్షల వ్యయంతో తిరువూరు కళాకారులచే నిర్మించారు, ఆలయంలో నూతనంగా శివపార్వతుల విగ్రహాలు కొలువుదీరగా ఆలయానికి నూతన శోభ సంతరించుకుంది, ఈనెల 15న జరిగే మహాశివరాత్రి ఉత్సవాలలో పాల్గొనే భక్తులు ఈ విగ్రహాలను దర్శించుకుని పరమశివుడి కృపకు పాత్రులు అయ్యే అవకాశం

# సీఎం కప్ పోటీల్లో తల్లాడ బాల భారతి ప్రభంజనం

*తల్లాడ, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త*

రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా సీఎం కప్‌పోటీల్లో తల్లాడ బాల



భారతి విద్యాలయం విద్యార్థులు ప్రభంజనం సృష్టించారు. టేబుల్ టెన్నిస్ క్రీడా బాలికల విభాగంలో మూడవ స్థానాన్ని కైవసం చేసుకున్నారు. అలాగే బాలుర విభాగంలో రెండో స్థానాన్ని, వాలీబాల్లో భిక్షారావు రాష్ట్ర స్థాయికి ఎంపిక కావడంతో బాలభారతి విద్యాలయం కరస్పాండెంట్ కోటగిరి ప్రవీణ్, ప్రిన్సిపాల్ తాళ్ళూరి రామారావు విజేతలను అభినందించారు. ఎంపికైన విద్యార్థులకు జిల్లా క్రీడల అధికారి సునీల్‌రెడ్డి బహుమతులందజేశారు.

# ప్రజా సమస్యలు హక్కులపై దాడిని వ్యతిరేకించండి

### ఫిబ్రవరి 12సార్వత్రిక సమ్మెను మద్దతు ఇవ్వాలి

### వామపక్ష ప్రజాసంఘాల నాయకుల పిలుపు..

*కారేపల్లి; ఫిబ్రవరి10 ప్రభాతవార్త*

కార్మిక కర్షక మైత్రితో కేంద్ర ప్రభుత్వ కార్మిక, రైతు, వ్యవసాయ కార్మిక సమస్త ప్రజల సమస్యలపై, హక్కులపై దాడిని ఖండిస్తూ ఫిబ్రవరి 12న దేశవ్యాప్తంగా జరిగే సార్వత్రిక సమ్మెకు ప్రజలు మద్దతు ఇవ్వాలని వామపక్ష ప్రజాసంఘాల నాయకులు పిలుపునిచ్చారు. కారేపల్లి లో గల స్థానిక భాగం రామ నరసయ్య భవనంలో మంగళవారం సార్వత్రిక సమ్మె జయప్రదం చేయడానికి వామపక్ష ప్రజాసంఘాల నాయకుల ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు సింగరేణి మండల కన్వీనర్ కే నరేంద్ర,వై ప్రకాష్ అఖిల భారత రైతు కూలి సంఘం ఖమ్మం జిల్లా కార్యదర్శి ,టి యు సి ఐ ధరావత్ సక్రు డివిజన్ నాయకులు,అఖిల భారత ఐక్య రైతు సంఘం తేజ నాయక్, ప్రగతిశీల యువజన సంఘం పి వై ఎల్ తెలంగాణ రాష్ట్ర నాయకులు భుఖ్య శివ నాయక్ లు మాట్లాడుతూ 29 కార్మిక చట్టాలను రద్దుచేసి నాలుగు కోడ్ బిల్లులుగా తీసుకురావడం కార్మిక హక్కులను కాలరాయటమే అన్నారు., గ్రామీణ ప్రాంతంలో ఉపాధి కల్పించే మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకం పేరును మార్చి తీసుకువచ్చిన జి రామ్ జీ బిల్లు, ఎంతో నష్టం చేకూరుస్తుందన్నారు. నల్ల చట్టాలకు వ్యతిరేకంగా రైతులు సంవత్సరం నరపాటు పోరాట ఫలితంగా క్షమాపణలు చెప్పి కనీసం మద్దతు ధర చట్టం తీసుకొస్తానని హామీ ఇచ్చి ఇంతవరకు అమలు జరపలేదని విమర్శించారు. కార్మికులు కర్షకులు దేశవ్యాప్తంగా ఫిబ్రవరి 12వ తారీకున కోట్లాదిమంది పాల్గొంటున్న క్రమంలో సింగరేణి మండలంలో ఉన్న అన్ని రంగాల కార్మికులు,రైతులు,వ్యవసాయ కూలిలు ఫిబ్రవరి ఒక్కరోజు సమ్మె లో పాల్గొనాలని పిలుపునిచ్చారు. సార్వత్రిక సమ్మెను అత్యంత ఐక్యతతో జయప్రదం చేయాలని కార్మిక కర్షకులకు పిలుపునిచ్చారు




# డిస్ట్రిబ్యూషన్ కేంద్రాన్ని పరిశీలించిన కలెక్టర్

### పోలింగ్ ప్రక్రియ ప్రశాంతంగా నిర్వహించాలి

*అశ్వారావుపేట రూరల్, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త:*

మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో నేడు జరిగే పోలింగ్ ప్రక్రియని సజావుగా, ప్రశాంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ జితేష్‌వి పాటిల్ పేర్కొన్నారు. మంగళవారం స్థానిక వ్యవసాయ కళాశాలలో ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ కేంద్రాన్ని ఆయన సందర్శించారు. మున్సిపల్ ఎన్నికల పోలింగ్ నిర్వహణ కోసం సిబ్బంది కి ఎన్నికల సామాగ్రి పంపిణి నిమిత్తం మెటీరియల్ పంపిణి ప్రక్రియను, భోజనం,ఏర్పాట్లను పరిశీలించి తగు సూచనలు చేశారు. డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలలో సిబ్బందికి మోలిక సదుపాయాలు కల్పించాలని, లైటింగ్, త్రాగునీరు, లంచ్, డిన్నర్ ఏర్పాట్లు బాగుండాలని, సిబ్బందిని, బ్యాలెట్ బాక్సులు, బ్యాలెట్ పేపర్లు పోలింగ్ కేంద్రాలకు చేర్చుట గాను ఎస్కార్ట్ వాహనంతో వెళ్లాలని, బ్యాలెట్ బాక్స్ లు సరిగ్గా ఉన్నాయా లేవో సరిచూసుకోని సిబ్బందికి ఇవ్వాలని కలెక్టర్ తెలిపారు. పకడ్బందీగా పోలింగ్ జరగాలి, దానికి అనుగుణంగా అన్ని రకాల ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగిందని అన్నారు. పోలింగ్ సిబ్బంది కూడా పోలింగ్ కేంద్రానికి సంబందించి అన్ని సామగ్రిని ఇక్కడే పరిశీలించి జాగ్రతగా పోలింగ్ కేంద్రాలకు తీసుకెళ్లాలి అన్నారు. మంగళవారం ఉదయం 7 గంటలకు పోలింగ్ ప్రక్రియని ప్రారంభించాలని ఇందుకు గాను నేడే పోలింగ్ సెంటర్ లో అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలన్నారు. ఓటర్ లు కూడా ఉదయమే పోలింగ్ కేంద్రాలకు వచ్చి తమ ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు. ప్రతీ పోలింగ్ స్టేషన్ లో జరుగుతున్న పోలింగ్ తీరు ను నిశితంగా పరిశీలించాలని, ఏమైనా సమస్య లు గమనిస్తే వెంటనే తమ దృష్టి కి తీసుకు రావాలన్నారు. ఈ కార్యక్రమం లో మున్సిపల్ కమిషనర్, తహసీల్దార్, ఇతర ఎన్నికల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.






# స్మశాన వాటికకు స్థలం కేటాయించండి

*దమ్మపేట రూరల్ ఫిబ్రవరి 10 ప్రభాతవార్త :*

మండలపల్లి ప్రకాష్ నగర్ కాలనీలో హిందువులకు, క్రైస్తవులకు స్మశాన



వాటికకు స్థలాన్ని కేటాయించాలని మందలపల్లి సర్పంచ్ గుజ్జుల శ్రీనివాసరావు, ఉప సర్పంచ్ చింతలపాటి మురళిలకు ప్రకాష్ నగర్ కాలనీ వాసులు మంగళవారం వినతి పత్రాన్ని అందించారు. కార్యక్రమంలో కార్యదర్శి గోపి, మానికల సుబ్బారావు, కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా ఇంచార్జ్ కందుల సుబ్బారావు మడిపల్లి వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

# పేటలో పర్యటించిన మణుగూరు డిఎస్పీ

### సరిహద్దు చెక్‌పోస్టును పరిశీలన

*అశ్వారావుపేట అర్బన్, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త:*

అశ్వారావుపేట పట్టణ సమీప ఆం!!ధ్రతెలంగాణ సరిహద్దుల్లో ఏర్పాటు చేసిన ఎసఎస్‌టి (స్పెషల్ సర్వైలెన్స్ టీం) చెక్‌పోస్ట్‌ను మణుగూరు డిఎస్పి




రవీంద్రనాథ్ రెడ్డి మంగళవారం పరిశీలించారు. మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో అక్రమ రవాణాను పూర్తిగా అడ్డుకునేందుకు చేపడుతున్న చర్యల్లో భాగంగా చెక్‌పోస్ట్ వద్ద జరుగుతున్న వాహన తనిఖీలు, నిఘా వ్యవస్థ, రికార్డుల నిర్వహణను డిఎస్పి సమీక్షి ంచారు. ముఖ్యంగా సరిహ ద్దుల గుండా ప్రవేశిస్తున్న ద్విచక్ర వాహనాలు, కార్లు, లారీలు, ఆటోలు వంటి అన్ని వాహనాలను క్షుణ్ణంగా తనిఖీ చేయాలని అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ఎన్నికల సమయంలో అక్రమంగా నగదు, మద్యం, బహుమతులు, ఇతర నిషేధిత వస్తువులు తరలించే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని, వాటిని పూర్తిగా అడ్డుకోవడమే లక్ష్యంగా పనిచేయాలని సూచించారు. ఈ తనిఖీల్లో అశ్వారావుపేట సీఐ నాగరాజు, ఎస్సై యాయంతి రాజుతో పాటు ఎసఎస్‌టి బృందం, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలను పరిరక్షించుకుందాం

### జిల్లా కమ్యూనిటి మొబిలైజింగ్ ఆఫీసర్

*కారేపల్లి ఫిబ్రవరి 10 ప్రభాతవార్త*

విద్యార్థులు తప్పనిసరిగా ప్రభుత్వ పాఠశాలల్లో విద్య నేర్చుకునే విధంగా అందరి సహకారంతో ప్రభుత్వ పాఠశాలలను పరిరక్షి ంచుకోవాలని జిల్లా కమ్యూనిటి మొబిలైజింగ్ ఆఫీసర్ బాజోజు. ప్రవీణ్ కుమార్ మండల విద్యాశాఖ అధికారి దుగ్గిరాల జయరాజు అన్నారు. సింగరేణి మండల పరిధిలోని ప్రాథమిక పాఠశాల కొత్త తండా ప్రాథమిక పాఠశాల పేరుపల్లి



అదేవిధంగా ప్రాథమిక ఉన్నత పాఠశాల గుంపెళ్ళగూడెం భవిత సింగరేణి పాఠశాలను సందర్శించి విద్యార్థుల యొక్క నాణ్యతను పరిశీలించారు .అదేవిధంగా మధ్యాహ్న భోజన పథకాన్ని పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి విద్యార్థి తప్పనిసరిగా తెలుగు ఇంగ్లీషులో చదవడం రాయడం స్పష్టంగా రావాలని గణితంలో చతుర్విధ్య ప్రక్రియలు పూర్తిగా వచ్చి ఉండాలని ప్రధానోపాధ్యాయులకు ఉపాధ్యాయులకు సూచించారు.. ప్రతి విద్యార్థికి పాఠశాలకు శుభ్రంగా తయారై రావాలని విద్యార్థులకు తెలిపారు. ఉపాధ్యాయులు తల్లితండ్రులతో కలిసి పాఠశాలని అభివృద్ధి పథంలో నడపాలని ప్రభుత్వ పాఠశాలను సంరక్షి ంచుకోవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు అజ్మీర శంకర్ బానోత్ శ్యామ్ లాల్ చాగంటి నాగేశ్వరావు హరిశ్ సమ్మయ్య దేవ్ సింగ్ లక్ పతి రమేష్ ఎంఐఎస్ మోతిలాల్ సి సి ఓ విజయ్ కుమార్ సి ఆర్ పి లు రాములు పరమేష్ ,వెంకటలక్షి ్మ తదితరులు పాల్గొన్నారు

## కామేపల్లి శివాలయం నిర్మాణంలో భక్తులు, గ్రామస్తుల శ్రమదానం చేయి చేయి కలిపారు...

### శ్రమదానం చేశారు....

### కోలాహాలంగా ఆలయ పునర్నిర్మాణ పనులు

*కామేపల్లి, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త:*

మండల కేంద్రమైన కామేపల్లి లో శివాలయ నిర్మాణ పనులలో భక్తులు, గ్రామస్తులు మంగళవారం శ్రమదానం చేశారు. భక్తమండలి కన్వీనర్ గొట్టుపర్తి శివాజీ, ఆలయ నిర్మాణ కమిటీ ఆధ్వర్యం లో కోలాహాలంగా నిర్వహించిన కార్యక్ర మంలో పాల్గొని శ్రమదానం చేశారు. శివా లయ పునర్నిర్మాణ పనులలో భక్తి భావం తో పాల్గొని శ్రమదానం చేయడం జరిగిం ది. పురాతనమైన శివాలయాన్ని తొలగించి దాని స్థానంలో నూతనంగా దేవాలయ పునర్నిర్మాణ పనులు చేపట్టారు. పునా దుల వరకు వచ్చిన దేవాలయ మండ పంలో ఇసుకను నింపేందుకు భక్తులు, గ్రామస్తులు చేయి చేయి కలిపి శ్రమదా నం ద్వారా పనులు నిర్వహించారు. గ్రా మాల్లోని పురుషులు, మహిళలు, యువతీ యువకులు, విద్యార్థినీ విద్యార్థులు ఉత్సా హంగా శ్రమదానం చేశారు. ఈ శ్రమదాన కార్యక్రమంలో కమిటీ అధ్యక్షులు గొట్టుపర్తి శివాజీ, మాజీ సర్పంచ్ లు అజ్మీర హరి నాయక్, అజ్మీర రామదాసు నాయక్, కమిటీ సభ్యులు మహంకాళి రామ నర్స య్య, చెరుకుపల్లి కృష్ణారాణి అమ్మవారు, దమ్మాలపాటి శివాజీ, కేసగాని నాగయ్య, ఎర్ర తిరుపతిరావు, భూక్య శ్రీను నాయక్, కోటగిరి రాము, బండి శ్రీను, మోసం కృష్ణ మూర్తి, అమిరినేని నరసింహారావు, డాక్టర్ పూజల శివకృష్ణ, దీవెల నరసింహారావు, కొర్ర రాములు, జి. రవి, ఎన్. హనుమంత రావు, కేశ గాని శ్రీనివాస్ గౌడ్, నాగేష్, మనోజ్ కుమార్, ఆరుద్ర బ్రహ్మం, వేద పండితులు బుజ్జయ్య, సాయి శివరామ కృష్ణ, గంట సంపత్, గంట



## విజయవంతంగా ముగిసిన ఎన్ఎస్ఎస్ శిబిరం.

*కొణిజర్ల ఫిబ్రవరి 10 ప్రభాత వార్త :*

మండల పరిధిలో చిన్నగోపతి గ్రామంలో గత ఏడు రోజులుగా కవిత డిగ్రీ, పీజీ కళాశాల విద్యార్థిని విద్యార్థులు ఎన్ఎస్ఎస్ శీతాకాల ప్రత్యేక శిబిరాన్ని మంగళవారం విజయోత్సవ, ముగింపు సభను ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న జిల్లా




ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ డాక్టర్ శ్రీనివాసరావు గత వారం రోజుల నుంచి వివిధ సేవా కార్యక్రమాలు, పారిశుధ్య పనులు చేసిన వాలంటీర్లను అభినందించారు. సభకు అధ్యక్షత వహించిన ప్రిన్సిపల్ డాక్టర్ సిహెచ్ రాధాకృష్ణమూర్తి మాట్లాడుతూ విద్యార్థులు చాలా క్రమశిక్షణతో వారం రోజులు పాటు అనేక సామాజిక విషయాలను అవగాహన చేసుకున్నారని కొనియాడారు. ఈ కార్యక్రమానికి అతిథిగా విచ్చేసిన గ్రామ సర్పంచ్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఏ నాగేశ్వరరావు మాట్లాడుతూ ఎన్ ఎస్ ఎస్ విద్యార్థులు చిన్నగోపతి గ్రామానికి చేసిన సేవాకార్యక్రమాలు కొనియాడారు. ఈ కార్యక్రమాన్ని ఆద్యంతం ముందుండి నడిపించిన కళాశాల ఎన్ ఎస్ ఎస్ అధికారులు ఎస్ కే జానీమియా, సిహెచ్ రాజేష్ ని ప్రత్యేకంగా సత్కరించి, అభినందించారు. అలాగే కవిత డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ మరియు సిబ్బందికి తన యొక్క ప్రత్యేకమైన కృతజ్ఞతలు తెలియజేశి కళాశాల ఎన్ ఎస్ ఎస్ వాలంటీర్లును అభినందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు ,ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ముచ్చర్ల డ్రైనేజీలలో పూడికతీత

*కామేపల్లి, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త:*



కామేపల్లి మండలం ముచ్చర్ల గ్రామంలోసర్పంచ్ జాటోత్ జాయ్ లూసి ఆధ్వర్యం లో మంగళవారం డ్రైనేజీలలో పూడికతీత పనులను నిర్వహించారు. ప్రజారోగ్యం, పరిశుభ్రత లక్ష ్యంతో అట్టి ఎ ́ న ́ ం ల న ́ ం నిర్వహించారు. ఆయా అంశాలపై గ్రామస్తులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మూడు మహేందర్, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పనులను పరిశీలించిన ఎంపిడిఓ శ్రీధర్ రాజు

*తల్లాడ, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త*

తల్లాడ మేజర్ పంచాయితీలో జరుగుతున్న ఉపాధి హామీ పనులను ఎంపిడిఓ శ్రీధర్ రాజు పరిశీలించారు. మంగళవారం పంచాయితీ ఈఓ ఎన్యుఎంవి. కృష్ణారావుతో కలిసి ఉదయాన్నే కాలువ పూడిక పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలోనే తల్లాడ మండలం ఉపాధి హామీ పనుల్లో అగ్రస్థానంలో ఉండటం కోసం కార్యదర్శులు, ఉపాధి సిబ్బంది చొరవ చూపాలని కోరారు. గతంలో మంజూరైన పనులను గడువు ముగిసే లోగా పూర్తి చేయాలని, ఉపాధి పనులను కూలీలకు కల్పించాల్సిన బాధ్యత సిబ్బందిపై ఉందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో టెక్నికల్, ఉపాధి హామీ సిబ్బంది పాల్గొన్నారు.






## ఎన్నికలు స్వేచ్ఛాయుత వాతావరణంలో జరిగేలా చర్యలు : ప్రసాద్ రావు

*వైర టౌన్ ఫిబ్రవరి 10 (ప్రభాతవార్త)*

మున్సిపల్ ఎన్నికలు స్వేచ్ఛాయుత వాతావరణంతో జరిగేలా సమన్వయంతో పనిచేయాలని అడిషనల్ డీసీపీ (లా అండ్ ఆర్డర్) ప్రసాద్ రావు అన్నారు. వైరా మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో బందోబస్తు విధులు నిర్వహించేందుకు సిద్ధమవుతున్న పోలీస్ సిబ్బంది యొక్క ఎన్నికల విధులు, విధివిధానాలు, ఎన్నికల ప్రవర్తన నియమావళి, శాంతిభద్రతల పరిరక్షణ అంశాలపై వైరా డివిజన్ పోలీసుల ఆధ్వర్యంలో వైరాలోని వెటర్నరీ



హాస్పిటల్ భవనంలో ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల సంఘం నియంత్రణలోక్రమశిక్షణకు లోబడి పనిచేయాలన్నారు. ఎన్నికల నియమావళిపై సమగ్ర అవగాహనఏర్పర్చుకుని, ఎటువంటి పొరపాట్లు జరుగకుండా చూసుకోవాలని స్పష్టంచేశారు. ఎన్నికల ప్రక్రియ ముగిసేంత వరకు ప్రవర్తన నియమావళి అమల్లో ఉంటుందని చెప్పారు. అప్పగించిన భాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించాలని, శాంతి భద్రతల విషయంలో కఠినంగా ఉండాలని సూచించారు. ఎన్నికల ముందు, పోలింగ్ రోజు, ఓట్ల లెక్కింపు సందర్భంగా నిర్వహించే విధులలో పూర్తి అవగాహన వుండాలన్నారు. అదేవిధంగా ఎన్నికల ముగిసిన తరువాత ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అన్ని ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు. సెక్షన్ 163 బిఎన్ ఎన్ ఎస్ అమలులో ఉన్నందున పోలింగ్ కేంద్రల పరిసరాల్లో గుంపులు గుంపులుగా లేకుండా చూడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిసిఎస్ ఏసిపి సర్వర్, సిఐలు, ఎస్సై లు పాల్గొన్నారు.

## వైరా డిస్ట్రిబ్యూషన్ సెంటర్ ను సందర్శించిన పోలీస్ కమిషనర్

*వైరా టౌన్ ఫిబ్రవరి 10 (ప్రభాతవార్త)*

వైరా మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో వైరా డిస్ట్రిబ్యూషన్ సెంటర్ ను పోలీస్ కమిషనర్ సునీల్ దత్ సందర్శించారు. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలపై ప్రత్యేక దృష్టి పెట్టి, ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కట్టుదిట్టమైన భద్రత చర్యలు తీసుకోవాలని పోలీస్ అధికారులకు ఆదేశించారు. క్రిటికల్ పోలింగ్ స్టేషన్ లొకేషన్స్ గుర్తించి ఆయా కేంద్రాలలో సీసీ కెమెరా ద్వారా నిరంతర పర్యవేక్షి స్తామని తెలిపారు. ప్రలోభాలకు గురి చేసే వారిపై నిఘా పెట్టాలని అన్నారు. ఓటర్లు నిర్భయంగా తమ ఓటు హక్కును స్వాధీనం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం వైరా పోలీస్ స్టేషన్ కు చేరుకున్న పోలీస్ కమిషనర్ మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో రౌడీషీటర్లు, హిస్టరీ దృష్టి పెట్టాలని అన్నారు. గ్రామాలలో క్షేత్రస్థాయిలో అవగాహన ఉండాలని సెక్టర్ పోలీస్ ఆఫీసర్లకు సూచించారు. నిఘా వ్యవస్థను బలోపేతం చేసేందుకు సీసీటీవీ కెమెరాల ఏర్పాటుపై ప్రజలలో అవగాహన పెంపొందించాలన్నారు.






## మున్సిపల్ఎన్నికలకు 200 మంది పోలీస్ సిబ్బంది...

**- జిల్లాలో బిఎన్ఎస్ఎస్ 163 సెక్షన్ అమలు..**

**- పోలీసులు సమావేశంలో ఏసీపీ వసుంధర యాదవ్...**

**సత్తుపల్లి ఫిబ్రవరి 10 ప్రభాతవార్త :**



సత్తుపల్లి మున్సిపాలిటీకి బుధవారం జరగనున్న ఎన్నికల్లో ప్రశాంత వాతావరణంలో నిర్వహించటానికి 200 మంది పోలీస్ సిబ్బందిని ఏర్పాటు చేసినట్లు కల్లూరు ఏసిపి వసుంధర యాదవ్ ఐపిఎస్ పేర్కొన్నారు. మున్సిపాలిటీలో 23 వార్డులకు జరుగుతున్న ఎన్నికల్లో 48 పోలింగ్ బూతులు ఏర్పాటు చేయగా ఒక్కొక్క బూత్ కు నలుగురు చొప్పున పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేసినట్లు కల్లూరు ఏసిపి వసుంధర యాదవ్ పేర్కొన్నారు. ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో నిర్వహించడానికి జిల్లాలోని పలు ప్రాంతాల నుంచి వచ్చిన ముగ్గురు ఏసీపీలు ముగ్గురు సీఐలు 12 మంది ఎస్ఐలు 200 మంది సిబ్బందితో గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు. సిబ్బందికి బుధవారం పోలీస్ స్టేషన్లో ఎన్నికలు నిర్వహణ తీరుపై ఏసీపీ వసుంధర యాదవ్ ఐపిఎస్ సిబ్బందికి సూచనలు ఇచ్చారు. ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున జిల్లాలో 163 సెక్షన్, బిఎన్ఎస్ఎస్ అమల్లో ఉన్నందున ప్రజల గుంపులు గుంపులుగా గాని చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడిన, చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని, పోలీసులకు ప్రతి ఒక్కరు సహకరించాలని ఏసిపి వసుంధర యాదవ్ కోరారు. ఈ కార్యక్రమంలో సిఐ తుమ్మలపల్లి శ్రీహరి, ఎన్నికల విధులకు పలు ప్రాంతాల నుంచి వచ్చిన సిబ్బంది హాజరయ్యారు.



## స్ట్రాంగ్ రూము, కౌంటింగ్ హాల్ను పరిశీలించిన జిల్లా కలెక్టర్...

**సత్తుపల్లి ఫిబ్రవరి 10 ప్రభాతవార్త :**

సత్తుపల్లి మున్సిపాలిటీకి బుధవారం జరుగుతున్న ఎన్నికల్లో సంబంధిత బ్యాలెట్ బాక్స్ ల భద్రపరిచే స్ట్రాంగ్ రూములను, ఓట్ల లెక్కింపు గదులను ఖమ్మం జిల్లా కలెక్టర్ దురిశెట్టి అనుదీప్ మంగళవారం పరిశీలించారు. పట్టణంలోని సెంట్ మేరీస్ హైస్కూల్లో ఏర్పాటుచేసిన బ్యాలెట్ బాక్స్ ల స్ట్రాంగ్ రూమ్ , ఓట్లు లెక్కింపు రూమ్ లను పరిశీలించిన కలెక్టర్ సంబంధిత అధికారులకు తగు సూచనలు ఇచ్చారు. రాజకీయపార్టీల పరంగా జరుగుతున్న ఈ ఎన్నికల్లో బ్యాలెట్ పేపర్ ద్వారా ఎన్నికలు నిర్వహించటానికి రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసింది. పోలింగ్ అనంతరం బ్యాలెట్ బాక్స్ లను బుధవారం రాత్రి సెంటి మేరీస్ స్కూల్లకే తరలించిఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూమ్లో భద్రపరసానున్న రూమ్ వద్ద గట్టి పోలీసు భద్రతను ఏర్పాటు చేయాలని అధికారులను కలెక్టర్ కోరారు. 13వ తారీకు ఇదే ప్రాంతంలో నిర్వహించే ఓట్లలెక్కింపు విధానాన్ని కూడా



కట్టుదిట్టమైన ఏర్పాట్లు మధ్యప్రశాంతవాతావరణంలోనిర్వహించాలని కలెక్టర్ దురిశెట్టి అనుదీప్ అధికారులను కోరారు. కౌంటింగ్ నిర్వహించే గదులలో విద్యుత్తు సౌకర్యం ఏర్పాటు చేయాలని, కౌంటింగ్ ప్రదేశం వద్ద ప్రత్యేకమైన టెంట్లు, అధికారులకి అభ్యర్థులకి కౌంటింగ్ ఏజెంట్లకుమోలికసదుపాయాలు కల్పించాలని కలెక్టర్ అధికారులకుసూచించారు.ఆయన వెంట కల్లూరు సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్, మున్సిపల్ కమిషనర్ కే నరసింహం, ఎంపీడీవో సిహెచ్ నాగేశ్వరరావు, మున్సిపల్ ఏ. ఈ సురేష్, అధికారులు పాల్గొన్నారు.

## 12న దేశవ్యాప్తంగా జరిగే సమ్మెకు కార్మికులుదూరంగా ఉండండి..

**- సింగరేణి జిఎం శ్రీనివాస్ కార్మిక సంఘాలకు పిలుపు...**

**సత్తుపల్లి ఫిబ్రవరి 10 ప్రభాతవార్త:**

ఈనెల 12వ తారీఖున నిర్వహించ తలపెట్టిన దేశవ్యాప్తంగా జేఏసీ కార్మిక సంఘాలు ఇచ్చిన సమ్మెకు సింగరేణి కార్మికులు ,కార్మిక సంఘ నాయకులు దూరంగా ఉండాలని సత్తుపల్లి సింగరేణి ఏరియా జనరల్ మేనేజర్ చింతల శ్రీనివాస్ కార్మికులకు కార్మిక సంఘాల నాయకులకు విజ్ఞప్తి చేశారు. జనరల్ మేనేజర్ కార్యాలయంలో మంగళవారం జాతీయ కార్మిక సంఘాలైన ఐఎన్టీయూసీ, ఏఐటీయూసీ, సిఐటియు, బి ఎం ఎస్, రాష్ట్ర సంఘాలైన టీబీజీకేఎస్, అన్ని యూనియన్ల ప్రతినిధులతో, ఏరియా ఇతర అధికారులతో జిఎం చింతల శ్రీనివాస్ సమీక్ష సమావేశం నిర్వహించారు. విధులకు హాజరయ్యి లక్ష ్యసాధనలోసహకరించాలని, జాతీయ కార్మిక సంఘాలు సింగరేణి కార్మికులు కూడా దీనిలో పాల్గొనాలని జియం పిలుపునిచ్చారు. ఈ సమ్మె డిమాండ్లలో అత్యధికంగా సింగరేణి కార్మికులకు మాత్రమే సంబంధించినవి కావని , సింగరేణి యాజమాన్యం తీర్చగలిగినవి కూడా కావని, సింగరేణి సంస్థ పరిధిలోని సమస్యలు చర్చల ద్వారా పరిష్కరించుకునే అవకాశం ఉందని అటువంటి అప్పుడు మన కార్మికులు ఈ సమ్మెలో పాల్గొనవలసిన అవసరం ఉందా అని ఆలోచించుకోవాలని కార్మికులను ,నాయకులను డిఎం శ్రీనివాస్ కోరారు. ఈ ఆర్థిక సంవత్సరం వివిధ కారణాలవల్ల నిర్దేశించిన బొగ్గు ఉత్పత్తి ఓవర్ బర్డెన్ తొలగింపులో కొంత వెనకబడి ఉన్నామని, ఈ సమయంలో లక్ష ్యసాధనకు ప్రతిరోజు సాధించే ఉత్పత్తి కూడా ఎంతో తోడ్పాటు ఇస్తుందని, నిరంతరాయంగా విద్యుత్ సరఫరా జరగడానికి నిర్దేశించిన బొగ్గు ఉత్పత్తి సాధించి రవాణా చేస్తూ సహకరించాల్సిన అవసరం ఎంతైనా ఉందని కార్మికులకు జిఎం



శ్రీనివాస్ గుర్తు చేశారు.

**- ఒక్క రోజుకి ఎంత నష్టమో తెలుసా....**

జాతీయస్థాయిలో 12వ తేదీన తలపెట్టిన ఒక్క రోజు సమ్మె వళ్ళ సంస్థకు ఎంత నష్టమో తెలుసా, కంపెనీకి కలిగే ఉత్పత్తి నష్టం విలువ సుమారు 77 కోట్లు, కార్మికులు కోల్పోయే వేతనాలు దాదాపు 12 కోట్లు, ఒక్కరోజు ఉత్పత్తి నష్టం 2.20 లక్షల టన్నులు ఉంటుంది. ఈ ఆర్థిక సంవత్సరంలో ఇప్పటివరకు సుమారు 49 మిలియన్ల టన్నుల బొగ్గు ఉత్పత్తిని సాధించాం, ఇంకా మిగిలిన 23 మిలియన్ల టన్నుల బొగ్గు ఉత్పత్తిని లక్ష ్యసాధనకై ఈ ఆర్థిక సంవత్సరంలో మిగిలినరెండు నెలలుప్రతిరోజూశ్రమించాల్సిన ఉంది, కావున 12న తలపెట్టిన సమ్మెకు దూరంగా ఉండి విధులకు హాజరుకావాలని జిఎం శ్రీనివాస్ కార్మికుల కు నాయకుల కు విజ్ఞప్తి చేస్తున్నారు. ఈ కార్యక్రమంలోఎస్ ఓ టు జి ఎం బొల్లం శ్రీనివాసు,ప్రాజెక్టు ఆఫీసర్ల జేవియర్ ఓసి,ఎన్ వీ ఆర్ ప్రహ్లాద్, కిష్టారం ఓసీ ఏ ఎల్ ఎస్ వి సునీల్ వర్మ, ఏరియా ఇంజినీర్ కే సోమశేఖర్, కాలరీ మేనేజర్లు జే వి ఆర్ ఓ సి, బి రాజేశ్వరరావు, కిష్టారం ఓసి బుడగం రామకృష్ణ, సంక్షేమ అధికారులు శ్రీమతి కావ్య, శ్రీనివాస్, సత్తుపల్లి ఏరియా జేవిఆర్ఓసి, జేవిఆర్ సిహెచ్పి, కిష్టారంఓసీ యొక్క గుర్తింపు సంఘం, ప్రాతినిధ్య సంఘం, ఇతర యూనియన్ల ప్రతినిధులు పాల్గొన్నారు.

## ఎన్నికలకు ఏర్పాట్లు పూర్తి...

**- సామాగ్రితో పిఎస్లకు తరలి వెళ్లిన సిబ్బంది....**

**సత్తుపల్లి ఫిబ్రవరి 10 ప్రభాతవార్త:**



సత్తుపల్లి మున్సిపాలిటీకి బుధవారం జరుగుతున్న ఎన్నికలకు సర్వం సిద్ధం చేసినట్లు మున్సిపల్ కమిషనర్ కె నరసింహ మంగళవారం ప్రబాత వార్తకు తెలిపారు. మున్సిపాలిటీలోని 23 వార్డులకు జరుగుతున్న ఎన్నికల గాను 48 పోలింగ్ బూతులు ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. మున్సిపాలిటీలోని ఓటర్లు తమ ఓటు హక్కు స్వేచ్ఛగా వినియోగించుకునేందుకు వీలుగా పోలింగ్ బూతుల్లోని అన్ని వర్గాల ఓటర్లకు మోలిక సదుపాయాలు ఏర్పాటు చేశామని, ఆయన తెలిపారు. 23 వార్డులలో 48 పోలింగ్ బూతులు ఏర్పాటు చేయగా ఒక్కొక్క పోలింగ్ బూత్ కు, పిఓ, ఏపీఓ, తో పాటు నలుగురు సిబ్బంది పాల్గొంటున్నారని, దాదాపు 200 మంది పోలింగ్ సిబ్బంది విధుల్లో హాజరవుతున్నారు. ఉదయం 7 గంటల నుండి ప్రారంభమయ్యే పోలింగ్ సాయంత్రం ఐదు గంటలకు ముగుస్తుండటంతో పోలింగ్ కేంద్రాల వద్ద ఎలాంటి ఇబ్బంది కలక్కుండా అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. పోలింగ్ కేంద్రాలను ప్రభుత్వ డిగ్రీ కళాశాల, జూనియర్ కళాశాల, ఉన్నత పాఠశాలల, ప్రాథమికోన్నత పాఠశాలల తో పాటు ప్రైవేటు పాఠశాలల్లో కూడా పోలింగ్ కేంద్రాలను అధికారులు ఏర్పాటు చేయడం జరిగింది.



ఓటర్లు తమ ఓటు హక్కు ప్రశాంతంగావినియోగించుకునేందుకుగాను పోలింగ్ కేంద్రాల్లో సదుపాయాలు కల్పించినట్లు కమిషనర్ కే నరసింహం తెలిపారు. పట్టణంలో ఏర్పాటు చేసిన 48 పోలింగ్ కేంద్రాలకు మంగళవారం సాయంత్రం సెంట్ మేరీస్ స్కూల్ నుండి విధులకు నియమించిన ఎన్నికల సిబ్బంది బ్యాలెట్ లను, బ్యాలెట్ బాక్స్ లను , ఎన్నికల సామర్థంతో వారి వారికి కేటాయించిన పోలింగ్ బూతులకు పోలీసు ఎస్కార్టు సహాయంతోబస్సులలలో తరలి వెళ్లారు.

## డిస్ట్రిబ్యూషన్ సెంటర్ను పరిశీలించిన సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్

**కల్లూరు, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త:**

కల్లూరు మున్సిపాలిటీ ఎన్నికల ప్రక్రియలో భాగంగా డిస్ట్రిబ్యూషన్ సెంటర్ను మంగళవారం సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్ ఐఏఎస్ పరిశీలించారు.ఎన్నికల సమయంలో ఓటర్లకు అవసరమైన మెటీరియల్ను సరళంగా పంపిణీ చేయడానికి ఏర్పాట్లు చేసిన డిస్ట్రిబ్యూషన్ సెంటర్లోని వ్యవస్థలను వివరంగా పరిశీలించారు. సెంటర్లో ఉన్న పోలింగ్ మెటీరియల్, బ్యాలెట్ పేపర్లు, ఇతర సామగ్రి సరిగ్గా అమర్చబడి ఉన్నాయో



,లెక్కలు సరైనవిగా ఉన్నాయో తనిఖీ చేశారు. ఎన్నికల సిబ్బందితో మాట్లాడి పంపిణీ ప్రక్రియలో ఎట్టి మార్గదర్శకాలు అవసరమో సూచనలు చేశారు.ఈ పరిశీలన సందర్భంగా సబ్ కలెక్టర్ ఎన్నికల ప్రక్రియ సజ్జంగా జరగాలని, ఎట్టి అక్రమాలు జరగకుండా చూడాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. కల్లూరు మున్సిపాలిటీ ఎన్నికలు సమర్థవంతంగా జరిగి, డెమోక్రటిక్ విలువలకు అనుగుణంగా ఫలితాలు వచ్చేలా అందరూ పనిచేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమం లో మున్సిపల్ కమిషనర్ ఏం.రామ దుర్గారెడ్డి, ఎన్నికల ప్రత్యేక అధికారి చలపతిరావు, ఎంపీఓ కృష్ణ, మేనేజర్ నందిశెట్టి నాగేశ్వరరావు ఎన్నికల సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజాస్వామ్య వ్యవస్థలో సమాచార హక్కు చట్టం ఒక వజ్రాయుధం

**రాష్ట్ర సమాచార కమిషనర్ పి.వి. శ్రీనివాసరావు వెల్లడి**

*నేలకొండపల్లి, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త:*

ప్రజాస్వామ్య వ్యవస్థలో సమాచార హక్కు చట్టం ఒక వజ్రాయుధం లాంటిదని రాష్ట్ర సమాచార కమిషనర్ పి.వి. శ్రీనివాసరావు వెల్లడించారు. ప్రతి ఒక్కరూ సమాచార హక్కు చట్టం 2005 పై అవగాహన కలిగి ఉండాలని ఆయన చెప్పారు. మంగళవారం నేలకొండపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల నందు జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో సమాచార హక్కు చట్టం 2005 అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సుకు ముఖ్య అతిథిగా హాజరైన పీ.వీ శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రజల హక్కుల పరిరక్షణకు, ప్రజాస్వామ్య బలానికి ఆధారమైన సమాచార హక్కు చట్టం 2005 అమలును గురించి విద్యార్థులలో అవగాహన కల్పించారు. ప్రతి పౌరుడు తన హక్కుల గురించి అవగాహన పెంచుకోవడం, ప్రజా వ్యవస్థలో పారదర్శకతను, జవాబుదారితనాన్ని పెంపొందించడం సమాజ అభివృద్ధికి అవసరమన్నారు. ప్రతి ఒక్కరూ ఒక్కో అంశంపై దృష్టి పెట్టి, తమ పరిధిలోని ప్రజా సమస్యలపై సమాచారాన్ని అడగడం ద్వారా బాధ్యతాయుత పౌరుడిగా వ్యవహరించాలని చెప్పారు. ఈ సందర్భంగా వివిధ సమస్యల పై పలువురు వినతి పత్రాలను అందజేశారు. ఆర్టీఐ ద్వారా అడిగిన సమాచారంను పూర్తిగా అధికారులు ఇవ్వటం లేదని జీ.సత్యనారాయణ, పసుమర్తి ఆర్టిఐ కమిషనర్ పీవీ శ్రీనివాసరావు కు ఫిర్యాదు చేశారు. అదే విధంగా పెండింగ్ లో ఉన్న దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని కోరారు. అనంతరం, ఆర్టిఐ కమిషనర్ పీ.వీ శ్రీనివాసరావును ఆర్యవైశ్య సంఘం జిల్లా నాయకులు కొత్త రమేష్, పట్టణ కిరాణా వర్తక సంఘం అధ్యక్షులు రేగూరి హనుమంతరావు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఆలేటి పరంజ్యోతి, మండల తహసిల్దార్ ఓరుగంటి వెంకటేశ్వర్లు, మండల విద్యాధికారి బి.చలపతిరావు, ఎంపీఓ పి.శివ, మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ అల్లం రవికుమార్, ప్రభుత్వ డిగ్రీ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ బి. వెంకటేశ్వరరెడ్డి ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ శ్రీనివాసరావు, పాత్రికేయులు చిర్ర రవి, మాజీ టీఎన్జీవో అధ్యక్షులు రంగరాజు, ఉస్మానియా విశ్వవిద్యాలయం పరిశోధకులు డాక్టర్ వీరబాబు, స్థానిక ప్రముఖులు మామిడి వెంకన్న, బచ్చలకూరి నాగరాజు, కడియాల నరేష్, కళాశాల అధ్యాపక, అధ్యాపకేతర బృందం విద్యార్థులు పాల్గొన్నారు.



# ఇంటర్ పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి చేశాం

**జిల్లాలో 66 కేంద్రాలు 35,188 మంది విద్యార్థులు పరీక్షలకు సిద్ధం**

**జిల్లా ఇంటర్ విద్యాశాఖాధికారి కె.రవిబాబు వెల్లడి**

*నేలకొండపల్లి, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త:*

ఈ నెల 25వ తేదీ నుంచి జరగనున్న ఇంటర్మీడియట్ పరీక్షలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు జిల్లా ఇంటర్ విద్యాశాఖాధికారి(డీఐఈవో) కె.రవిబాబు వెల్లడించారు. మంగళవారం నేలకొండపల్లి ప్రభుత్వ జూనియర్ కాలేజీ నందు జరుగుతున్న ప్రాక్టికల్స్ పరీక్షలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థుల ప్రయోగ పరీక్షలను పర్యవేక్షి ంచారు. ఈ సందర్భంగా స్థానిక పత్రిక విలేకరులతో డీఐఈవో రవిబాబు మాట్లాడుతూ జిల్లాలో ఇంటర్ పరీక్షలను విజయవంతంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు చెప్పారు. ఈ నెల 25వ తేదీ నుంచి మార్చి 18వ తేదీ వరకు జిల్లాలో ఇంటర్ పరీక్షలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. జిల్లాలో మొత్తం 66 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు చెప్పారు. 35,188 మంది విద్యార్థులు పరీక్షలు వ్రాయనున్నట్లు చెప్పారు. అందులో మొదటి సంవత్సరం 17,467, ద్వితీయ సంవత్సరం విద్యార్థులు 17, 721 మంది ఉన్నట్లు చెప్పారు. పరీక్ష ప్రశ్నాపత్రాలను 17న పోలీస్ స్టేషన్లలో భద్రపరచనున్నట్లు చెప్పారు. ఎస్కార్ట్ మధ్య పరీక్ష కేంద్రాలకు ప్రశ్నాపత్రాలు తరలించే ఏర్పాట్లు చేశామని చెప్పారు. ప్రతీ కేంద్రంలో సీసీ కెమేరాల నడుమ పరీక్షలు జరుగుతాయని అన్నారు. 550 మంది ఇన్విజిలేటర్ల ని నియమించినట్లు చెప్పారు. పరీక్ష సమయంలో 144 సెక్షన్ అమలు చేస్తున్నట్లు తెలిపారు. పరీక్ష ముగిసే వరకు జిరాక్స్ కేంద్రాలు తీస్తే చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. హాల్ టికెట్స్ ను విద్యార్థులు ఆన్లైన్ లో డౌన్లోడ్ చేసుకోవచ్చునన్నారు. మాస్ కాపీయింగ్ కు పాల్పడకుండా తగిన చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. జంబ్లింగ్ విధానం లో పరీక్షలు నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. ప్రాక్టికల్స్ బుధవారం తో పూర్తి కానున్నట్లు ఆయన తెలిపారు. ఈ విలేకరుల సమావేశంలో నేలకొండపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ఎల్.వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.



# గైగొళ్లపల్లిలో ఆర్థిక అక్షరాస్యత సదస్సు

**ఖాతాదారులు రీ ఈ కేవైసీ బ్యాంకులో సమర్పించాలి**

**టీజీబ్యాంక్ ఫీల్డ్ ఆఫీసర్ యస్. అనుదీప్**

**ఖాతాదారులు సేవలను సద్వినియోగపరుచుకోవాలి**

**సదస్సులో ఆకట్టుకున్న కళాజాత ఆట పాట**

*కూసుమంచి, ఫిబ్రవరి 10 (ప్రభాతవార్త) :*

కూసుమంచి మండల పరిధిలోని, గైగొళ్లపల్లి గ్రామంలో తెలంగాణ గ్రామీణ బ్యాంక్ పాలేరు బ్రాంచ్ ఆధ్వర్యంలో, స్థానిక బస్టాండ్ సెంటర్ నందు ఆర్థిక, సాంకేతిక, అక్షరాస్యత సదస్సును మంగళవారం నిర్వహించారు. తొలుత బ్యాంక్ అందిస్తున్న సేవలను కళాజాత బృందం కళాకారులు పాటల రూపంలో ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన పాలేరు బ్రాంచ్ ఫీల్డ్ ఆఫీసర్ యస్. అనుదీప్ మాట్లాడుతూ... బ్రాంచ్ లో ఖాతా ఉన్న ప్రతి ఒక ఖాతాదారుడు.. రీ ఈ కేవైసీ చేపించి బ్రాంచ్ లో అందజేయాలని అన్నారు. సామాజిక భద్రత పథకాలు, ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన, జీవనజ్యోతి పథకాలకు అర్హులైన ఖాతాదారులు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. అపరిచిత వ్యక్తులకు ఓటీపీ, ఆధార్ నెంబర్ చెప్పి మోసపోవద్దని అన్నారు. డిజిటల్ మోసాలకు పాల్పడుతున్న వారి పట్ల జాగూరుకతతో ఉండాలని సూచించారు. ఖాతాదారులకు పాలేరు తెలంగాణ గ్రామీణ బ్యాంకు అండగా ఉంటుందని తెలిపారు. మహిళా సంఘాలకు పావలా వడ్డీ రుణాలు, రైతులకు వ్యవసాయ రుణాలు, రైతుల రుణమాఫీ వంటి విషయాలపై ఆయన అవగాహన కల్పించారు. బ్యాంకు సేవలపై ప్రతి ఒక్కరికి అవగాహన ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు మిత్ర బోనగిరి స్వప్న, సిబ్బంది రాములు, కళాజాత బృందం కళాకారులు శీను, శాంతారామ్, డ్వాక్రా సంఘాల సభ్యులు, స్థానిక ప్రజా ప్రతినిధులు, ఖాతాదారులు, తదితరులు పాల్గొన్నారు.






# 12న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి!!

**సిఐటియు, టియుసి జిల్లా నాయకులు పగిడికత్తుల నాగేశ్వరరావు, పగిడికత్తుల రామదాసు పిలుపు**

*నేలకొండపల్లి, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త:*

కేంద్రం బిజెపి!!ప్రభుత్వ అనుసరిస్తున్న కార్మిక, కర్షక ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ జాతీయ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో ఈ నెల 12న చేపట్టిన దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో కార్మికులు!! కర్షకులు, అన్ని వర్గాల ప్రజానీకం అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలనిసిఐటియు, టియుసి జిల్లా నాయకులు పగిడికత్తుల నాగేశ్వరరావు, పకిడికత్తుల రామదాసు పిలుపు నిచ్చారు.మంగళవారం నేలకొండపల్లి లోని రావెళ్ల సత్యనారాయణ భవనం నందు కార్మిక సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో పెద్దపాక వెంకన్న అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో వారు మాట్లాడుతూ అనేక ఏళ్లుగా పోరాడి సాధించుకున్న 29 కార్మిక



చట్టాలను కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం నాలుగు లేబర్ కోడ్లుగా మార్చి కార్మికుల పొట్టలు కొడుతుందని విమర్శించారు. నాలుగు లేబర్ కోడ్ లు ప్రభావంతో కార్మికుల ఉద్యోగ భద్రతకు తీవ్ర ముప్పు వాటిల్లే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. పోరాడి సాధించుకున్న ఎనిమిది గంటల పని దినం స్థానంలో 12 గంటల పని దినాలను అమలు చేస్తూ కార్మికులను శ్రమను దోస్తు పెట్టుబడిదారులు, కార్పొరేట్ శక్తులకు కొమ్ము కాస్తుందని వారు తీవ్రంగా ధ్వజమెత్తారు.12న జరిగే సార్వత్రిక సమ్మెలో ప్రజలు, కార్మికులు సహకరించి సమ్మెలో పాల్గొనాలని వారు కోరారు. ఈ సమావేశంలో కార్మిక సంఘాల నాయకులు!!పిచ్చయ్య, నాగరాజు, చిర్రా బిక్షం, పి.నాగేశ్వరరావు, హీరాలాల్, మల్లికార్జున్, గండారపు రామారావు, శ్రీను, చారి తదితరులు పాల్గొన్నారు.

# హామీల సాధన కోసం ఉద్యమం తప్పదు

**టీజేఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గోపగాని శంకరరావు వెల్లడి**

*నేలకొండపల్లి, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త:*

తెలంగాణ ఉద్యమకారులకు ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీల సాధన కోసం ఉద్యమం తప్పదని తెలంగాణ జన సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, జిల్లా ఇంచార్జ్ గోపగాని శంకరరావు వెల్లడించారు. ఈనెల 12వ తేదీన నేలకొండపల్లిలో పర్యటించనున్న టీజీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు కోదండరామ్ పర్యటనను విజయవంతం చేయాలని కోరుతూ ఆయన మంగళవారం మండలం లోనీ వివిధ గ్రామాలలో విస్తుతంగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా గోపగాని శంకరరావు మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమకారులకు ఇచ్చిన హామీల అమలు కోసం కార్యచరణ ను రూపొందించినట్లు తెలిపారు. అందులో భాగంగానే ఈ నెల 12 న నేలకొండపల్లి లో పార్టీ పాలేరు నియోజకవర్గ సమావేశంను నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ సమావేశంకు పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు కోదండరామ్ హజరు కానున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో భవిష్యత్ పోరాటాల పై రూపకల్పన చేయనున్నట్లు చెప్పారు.ఈ సమావేశంను విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో టీజేఎస్ జిల్లా నాయకులు మాదాసు శ్రీనివాసరావు, మందడి వెంకటేశ్వరరావు, తీగ రాములు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా దయాకర్ రెడ్డి జన్మదిన వేడుకలు

*నేలకొండపల్లి, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త:*

రాష్ట్ర రెవిన్యూ, గృహ నిర్మాణ సమాచార శాఖ మంత్రి క్యాంపు కార్యాలయం ఇంచార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి జన్మదిన వేడుకలు మంగళవారం నేలకొండపల్లి లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బర్త్ డే కేక్ ను కాంగ్రెస్ పార్టీ జిల్లా మహిళా నాయకురాలు పసుపులేటి శ్రీలత కట్ చేసి వేడుకలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు దోసపాటి చంద్రశేఖర్, మామిడి వెంకన్న, సామాల కోటేశ్వరరావు, పసుపులేటి



ఉపేందర్, వాక శ్రీనాథ్, కూరాకుల నాగేశ్వరరావు, కనమర్లపూడి రమేష్, అయితనబోయిన శ్రీనివాసరావు, చెరుకూరి వీరభద్రం, జెర్రిపోతుల సత్యనారాయణ, షేక్. సుభాన్, కాసాని సతీష్, , కడియాల నరేష్, పాకనాటి కన్నారెడ్డి, మందడి నాగశ్రీను, ఉల్లోజి ప్రభుదాసు, మేకల ఆర్జున్ తదితరులు పాల్గొన్నారు. అలాగే, వివిధ గ్రామాలలో మంత్రి క్యాంపు కార్యాలయం ఇంచార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి పుట్టినరోజు వేడుకలను కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. పలు దేవాలయాలు పూజలు చేశారు.

# ఇప్పటికీ ఫోన్ ట్యాపింగ్ జరుగుతోంది..

**బాధ్యులపై ఉక్కుపాదం తప్పదు!**

**ఎక్కడెక్కడ పరికరాలు పెట్టారో ఆరా తీస్తున్నాం: మంత్రి పొంగులేటి సంచలన వ్యాఖ్యలు**

**పుర పోరులో కాంగ్రెస్ ప్రభంజనం.. 80 శాతం పైగా స్థానాలు కైవసం చేసుకోవడం ఖాయం**



ప్రభాతవార్త ప్రతినిధి, ఖమ్మం :

రాష్ట్రంలో ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంపై తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. గతంలోనే కాకుండా ప్రస్తుతం కూడా రాష్ట్రంలో ఫోన్ ట్యాపింగ్ కొనసాగుతోందని, దీనిపై ప్రభుత్వం అత్యంత సీరియస్‌గా ఉందని వెల్లడించారు. మంగళవారం ఖమ్మంలోని ఎస్ఆర్ కన్వెన్షన్ హాల్‌లో జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ట్యాపింగ్ కోసం ఎక్కడెక్కడ ఎక్విప్‌మెంట్ (పరికరాలు) అమర్చారో ప్రభుత్వం ఇప్పటికే ఆరా తీస్తోందని, విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఫోన్ ట్యాపింగ్ జరిగిందని, జరుగుతోందని అనేక మంది గగ్గోలు పెడుతున్నారు.. ఇది అక్షరాలా నిజం. ఇప్పుడు కూడా కొందరు ఈ అక్రమాలకు పాల్పడుతున్నారు. దీనిపై ప్రభుత్వం ఎంక్వయిరీ చేస్తోంది. ఎవరు సూత్రధారులు? ఎక్కడెక్కడ పరికరాలు పెట్టారు? అనేది బయటకు తీస్తాం. చట్టం తన పని తాను చేసుకుపోతుంది" అని మంత్రి స్పష్టం చేశారు. ఉద్యోగులను ఓట్లు అడగడంలో తప్పేముందని, తన పార్టీ తరపున తాను అడిగానని ఒక ప్రశ్నకు రేపు (బుధవారం) జరగనున్న 116 మున్సిపాలిటీలు, 7 కార్పొరేషన్ల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ భారీ విజయం సాధించబోతోందని మంత్రి ధీమా వ్యక్తం చేశారు. "గడిచిన రెండేళ్లలో మేం చెప్పిన ప్రతి మాటను నిలబెట్టుకుని ప్రజలకు చేరువయ్యాం. అందుకే ఈ పుర ఎన్నికల్లో 80 శాతానికి పైగా స్థానాలను కాంగ్రెస్ కైవసం చేసుకోబోతోంది. ఇది జీర్ణించుకోలేకే ప్రతిపక్ష నాయకులు ఆక్రోశం వెళ్లగక్కుతున్నారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో బీఆర్ఎస్ విసిరిన సవాళ్లను ప్రజలు తిప్పికొట్టారు.. అదే ఫలితం రేపు పునరావృతం కాబోతుంది" అని అన్నారు. గత ప్రభుత్వ తీరుపై పొంగులేటి తీవ్ర స్థాయిలో నిప్పులు చెరిగారు. "కాంగ్రెస్ అధికారంలోకి వచ్చే నాటికి ధనిక తెలంగాణను రూ. 8.19 లక్షల కోట్ల అప్పుల్లో ముంచారు. నెలకు రూ. 6,300 కోట్లు కేవలం అప్పులకే కడుతూ కూడా సంక్షేమాన్ని ఆపలేదు. గత దొరల పాలనలో పేదలను విస్మరించారు. 62 వేల డబుల్ బెడ్ రూంలను మొండిగోడలుగా మిగిల్చారు. కానీ మేం 4.5 లక్షల ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేశాం. ఖివరి వేస్తే ఉరిఖి అన్న కాలం పోయి, ఇప్పుడు వడ్లకు బోనస్ ఇస్తున్నాం. దేశంలో ఎక్కడా లేని విధంగా సన్నబియ్యం పంపిణీ చేస్తున్నాం" అని వివరించారు. మాజీ మంత్రుల అసభ్య పదజాలానికి ప్రజలు ఓటు ద్వారానే తగిన గుణపాఠం చెబుతారని ఆయన పేర్కొన్నారు.

# అభివృద్ధి చేసిన బి.ఆర్.ఎస్ ఒకవైపు.. వంచన చేస్తున్న కాంగ్రెస్ మరోవైపు......

**ఖమ్మం గడ్డపై కాంగ్రెస్ 'రాక్షస' రాజకీయం..**

**కేసీఆర్ పదేళ్ల అభివృద్ధికి, కాంగ్రెస్ ఇరువై ఐదు నెలల వంచనకు మధ్య తేడాను ప్రజలు గమనించాలి.**

**ఓటు వేయకపోతే బొక్కలో వేస్తాం" అని మంత్రి స్థాయి వ్యక్తి ఓటర్లను బెదిరించడం అత్యంత దారుణం...**

**సి.పి.ఎం మద్దతుతో బి.ఆర్.ఎస్ ఘనవిజయం ఖాయం**




ప్రభాతవార్త ప్రతినిధి, ఖమ్మం

గత పది నెలల కాంగ్రెస్ పాలనలో ప్రజలు ఎదుర్కొంటున్న వంచనను, అధికార పార్టీ నేతల అక్రమాలను ప్రజలు గమనిస్తున్నారని ఎన్నికలు జరగనున్న మున్సిపాలిటీలలో ఓటర్లు బి ఆర్ ఎస్ కే పట్టం కడతారని బిఆర్ఎస్ ఖమ్మం జిల్లా అధ్యక్షుడు ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ అన్నారు మంగళవారం ఖమ్మం లోని తెలంగాణ భవన్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు రవిచంద్ర, మాజీ ఎమ్మెల్యే కందాల ఉపేందర్రెడ్డి, చంద్రావతి లతో కలిసి మాట్లాడారు. కేసీఆర్ నాయకత్వంలో జరిగిన అద్భుతమైన అభివృద్ధికి, ప్రస్తుత కాంగ్రెస్ అరాచక పాలనకు మధ్య ఉన్న తేడాను గమనించాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. ఈ జిల్లాలో ముగ్గురు మంత్రులు తాము చేసిన అభివృద్ధిని చెప్పుకోలేక నిస్సహాయ స్థితిలో ఉన్నారని అన్నారు. ఓటమి భయంతో పోలీసు, రెవెన్యూ యంత్రాంగాన్ని అడ్డం పెట్టుకొని బి.ఆర్.ఎస్ కార్యకర్తలను భయభ్రాంతులకు గురి చేస్తున్నారని మండిపడ్డారు. రాత్రికి రాత్రే ప్రలోభాలకు గురిచేస్తూ నాయకులను పార్టీలో చేర్చుకోవడం కాంగ్రెస్ దిగజారుడు రాజకీయాలకు నిదర్శనమని ధ్వజమెత్తారు. రాజ్యాంగం మీద ప్రమాణం చేసిన ఒక మంత్రి, "ఓటు వేయకపోతే బొక్కలో వేస్తాం" అంటూ ఓటర్లను, ప్రతిపక్ష నేతలను బహిరంగంగా బెదిరించడం ప్రజాస్వామ్యానికే గొడ్డలిపెట్టు అని విమర్శించారు. "ఇదేనా మీరు నేర్చుకున్న సంస్కృతి?" అని మంత్రులను నిలదీశారు. గతంలో కేసీఆర్ కేబినెట్‌లో పనిచేసిన మంత్రులు నేడు వ్యవస్థలు ధ్వంసమయ్యాయని మాట్లాడటం హాస్యాస్పదమని పేర్కొన్నారు. అనాడు భక్త రామదాసు ప్రాజెక్టు కట్టింది మీరు కాదా? అప్పుడు వ్యవస్థలు పని చేయలేదా?" అని ప్రశ్నించారు. పాలేరులో మాజీ ఎమ్మెల్యే ఉపేందర్ రెడ్డి తెచ్చిన జేఎన్‌టీయూ ఇంజనీరింగ్ కాలేజ్, నర్సింగ్ కాలేజీలకు ఇప్పుడు రిబ్బన్లు కట్ చేయడం తప్ప, ఈ మంత్రులు జిల్లాకు కొత్తగా తెచ్చింది ఏమీ లేదని ఎద్దేవా చేశారు. అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పేరుతో ప్రజలను మభ్యపెడుతూ మధిర పట్టణాన్ని ఖిమినీ సింగపూర్‌ఖి చేస్తామన్న మాటలు కోటలు దాటుతున్నాయి కానీ, క్షేత్రస్థాయిలో అడుగు తీసి అడుగు వేయలేని పరిస్థితి. అసమర్థ పాలనను కప్పిపుచ్చుకోవడానికి అబద్ధపు హామీలతో కాలం వెళ్లదీస్తున్నారని అన్నారు. రెవెన్యూ మంత్రి స్వయంగా ఉద్యోగ సంఘాల నేతలతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించి, వార్డుల వారీగా ఓట్ల సమీక్ష చేయడంపై బి.ఆర్.ఎస్ అభ్యంతరం వ్యక్తం చేసింది. ప్రభుత్వ జీతాలు తీసుకుంటూ కాంగ్రెస్ ఏజెంట్లుగా మారుతున్న అధికారులపై జిల్లా కలెక్టర్ కు, ఎన్నికల కమిషన్ కు ఫిర్యాదు చేస్తున్నట్లు ప్రకటించారు. అటువంటి అధికారులను వెంటనే ఎన్నికల విధుల నుంచి తప్పించాలని డిమాండ్ చేశారు. ప్రజాబలం ముందు పోలీసు బలగం పనిచేయదని, డబ్బుతో కొనుగోలు చేసి గెలవాలని చూస్తున్న కాంగ్రెస్ కు ఈ మున్సిపల్ ఎన్నికల్లో ఓటర్లు తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. ఈ సమావేశంలో ఖమ్మం మున్సిపాలిటీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ షేక్ మక్బుల్, మైనారిటీ జిల్లా అధ్యక్షులు తాజుద్దీన్, ఖమ్మం రూరల్ మండల పార్టీ అధ్యక్షులు బెల్లం వేణుగోపాల్, నాయకులు ముత్యాల వెంకటప్పారావు, బలుసు మురళీకృష్ణ, బంక మల్లయ్య, పగడాల నరేందర్, మహమ్మద్ రఫీ మరియు తదితరులు పాల్గొన్నారు.

# నిత్య స్మరణీయుడు జాషువా

**ప్రముఖ సాహితీవేత్త గన్నమరాజు గిరిజా మనోహరరాజు**

**ఆచార్య బన్న ఐలయ్యకు 'మనకాలపు జాషువా' సాహిత్య పురస్కారం ప్రదానం**

ప్రభాతవార్త ప్రతినిధి, ఖమ్మం



తెలుగు సాహిత్యంలో నిత్య స్మరణీయుడు మహాకవి గుర్రం జాషువానిలుస్తాడని ప్రముఖ సాహితీవేత్త గన్నమరాజు గిరిజా మనోహరరాజు అన్నారు. ఆదివారం మహాకవి గుర్రం జాషువా 130వ జయంతి సందర్భంగా జాషువా సాహిత్య వేదిక ఖమ్మం అధ్యక్షులు ప్రముఖ కవి విద్యావేత్త మువ్వా శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ప్రముఖ కవి విమర్శకులు పరిశోధకులు కాకతీయ విశ్వవిద్యాలయం తెలుగు శాఖ విశ్రాంత ఆచార్యులు బన్న అయిలయ్య కు మన కాలపు జాషువా అవార్డు ను అందజేశారు. ఖమ్మంలోని జెడ్పీ కార్యాలయంలో ఆదివారం రాత్రి జరిగిన ఈ సభలో గిరిజా మనోహరరాజు మాట్లాడుతూ జాషువా జీవితానికి అయిలయ్య జీవితానికి దగ్గర పోలికలు ఉన్నాయన్నారు. ఆధునిక తెలుగు సాహిత్యంలో నలభై ఏళ్లుగా కవిగా పరిశోధకుడిగా, పరిశోధనా మార్గదర్శిగా అనేక లోతైన పరిశోధనలు చేయించారని తెలిపారు. అనంతరం అవార్డుని అందజేశారు ఈ సందర్భంగా అయిలయ్య ప్రతిస్పందన గా మాట్లాడుతూ ఖమ్మం లో జాషువా అవార్డు తీసుకోవడం గర్వకారణంగా ఉందన్నారు. సాహిత్యానికి నిత్య కేంద్రంగా ఉంటూ రెండు రాష్ట్రాల్లో స్ఫూర్తిదాయకంగా నిలుస్తుందని అన్నారు .కార్యక్రమంలో విశిష్ట అతిథులుగా ఇల్లందు, తొర్రూరు డిగ్రీ కళాశాలల ప్రిన్సిపాల్స్ డా.వై.చిన అప్పయ్య, డా.బి.రాములు, గౌరవ అతిథులుగా కొత్తపల్లి గురుప్రసాద్, పంజాల అయిలయ్య, కిన్నెర వెంకటేశ్వర్లు, వురిమళ్ల సునంద డా.బాలు నిర్మల, జాషువా సాహిత్య వేదిక కార్యదర్శి పగిడిపల్లి వెంకటేశ్వర్లు, ఖమ్మం కవులు కళాకారులు సాహిత్య అభిమానులు పాల్గొన్నారు.

# ఈనెల 20 వరకు సీసీఐ పత్తి కొనుగోళ్లు...

**జిల్లా అదనపు కలెక్టర్ వేణుగోపాల్**

కొత్తగూడెం, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త:



భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని పత్తి రైతులందరూ కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన కనీస మద్దతు ధర (ఎంఎస్పీ)ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ వేణుగోపాల్ ఒక ప్రకటనలో తెలిపారు. 2025-26 సీజన్‌కు సంబంధించి కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (సీసీఐ) ద్వారా జిల్లాలో పత్తి కొనుగోళ్లు కొనసాగుతున్నట్లు తెలిపారు. జిల్లాలో సీసీఐ ఆధ్వర్యంలో పత్తి కొనుగోళ్లు ఈ నెల 20 వరకు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. అర్హత గల రైతులు తమ పత్తిని సమీపంలోని సీసీఐ కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చి ప్రభుత్వ మద్దతు ధరకు విక్రయించుకోవాలని కోరారు. సీసీఐ ద్వారా ఇప్పటికే కొనుగోలు చేసిన పత్తికి సంబంధించి రైతుల ఖాతాల్లో చెల్లింపులు జమ కావడంలో కొంత ఆలస్యం జరిగిన విషయం తమ దృష్టికి వచ్చినట్లు తెలిపారు. ఈ చెల్లింపులు త్వరితగతిన రైతుల ఖాతాల్లో జమ అయ్యేలా సంబంధిత అధికారులతో సమన్వయం చేసుకుంటూ అవసరమైన చర్యలు చేపడుతున్నట్లు స్పష్టం చేశారు. 21 నుండి జిల్లాలో సీసీఐ పత్తి కొనుగోళ్లు నిలిపివేయబడతాయని తెలిపారు. మిగిలిన కాలవ్యవధిని రైతులు సద్వినియోగం చేసుకొని తమ పత్తిని ప్రభుత్వ మద్దతు ధరకు విక్రయించుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ వేణుగోపాల్ విజ్ఞప్తి చేశారు.